Vol IX
No 5

19th July, 1974.
(Friday)
28 Ashadh, 1896 S.E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT

CONTENTS

PAGES

Oral Answers to Questions 611

Matters under Rule 341:

re. Lock-out in Nellimerla Jute Mill. 633

re Electrification of certain Railway lines. 635

Statement (by Minister for Labour):

re: Prevalence of Silicosis among Mica Workers, Gudur. 637

Calling attention to matters of Urgent Public Importance:

re Serious Financial crisis in the Regional Engineering College, Warangal. .. 639

re: Removal of Chairman and Members of Muslim Wakf Board .. 644

re: Delay in issuing SSC Certificates to Students. .. 651

Government Motion:

re: Constitution of the Committee on Public Undertakings .. 653

[Contd. on 3rd Cover

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1976

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker : Sri P. Ranga Reddy

Deputy Speaker : Sri Syed Rahmat Ali

Panel of Chairmen:
1. Sri Kaza Ramanadham
2. Sri Baddam Yella Reddy
3. Smt. D. Indira
4. Sri M. Yellappa

Secretary : Sri A. Shanker Reddy, B.A., LL.B.

Assistant Secretaries:
1. Sri M. Ramanadha Sastry
2. Sri P. Ranga Rao
3. Sri E. Sadasiva Reddy
4. Sri V. K. Viswanath
5. Sri S. Poornananda Sastry
6. Sri K. Satyanarayana Rao
7. Sri R. N. Sarma

CONTENTS Contd.

PAGES

Announcements :

1. Programme of election to the Committee on Public Accounts and the Committee on Estimates (1974-75). .. 653
2. Programme for election to -

(i) Board of Industries :
(ii) Regional P and I. Advisory Committee ;
(iii) Various Zonal/Divisional Railway Users' Consultative Committees ; and
(iv) State Library Committee. } 654

Voting of Demands for 1974-75 :

Demand No. XLIII Mines and Minerals
Demand No. XLI-Industries and
Demand No. XLII Village and Small Industries. } 654

(—discussion Continued.)

Non-Official Business :

(1) Non-Official Bill.

Criminal Procedure Code (Andhra Pradesh Amendment) Bill, 1974 (Introduced). .. 666

(2) Non-Official Resolution :

re : Fixation of rates for crops, construction of godowns, supply of fertilisers, credit facilities to ryots, etc. (moved by Sri M Nagi Reddy). —discussion Concluded. .. 667

Appendix. .. 694

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker : Sri P. Ranga Reddy

Deputy Speaker : Sri Syed Rahmat Ali

Panel of Chairmen:
1. Sri Kaza Ramanadham
2. Sri Baddam Yella Reddy
3. Smt. D. Indira
4. Sri M. Yellappa

Secretary : Sri A. Shanker Reddy,
B.A., LL.B.

Assistant Secretaries:
1. Sri M. Ramanadha Sastry
2. Sri P. Ranga Rao
3. Sri E. Sadasiva Reddy
4. Sri V. K. Viswanath
5. Sri S. Poornananda Sastry
6. Sri K. Satyanarayana Rao
7. Sri R. N. Sarma

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Forty Seventh day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 19th July, 1974.

The House met at Half-past Eight of the Clock

(Mr. Speaker, Sri P. Ranga Reddy, in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

REHABILITATION OF THE PERSONS AFFECTED BY THE ROCKET LAUNCHING STATION SET UP IN SRIHARIKOTA

810—

*3932 Q.– Sri M. Nagi Reddy (Gurajala) :-Will the hon. Minister 8-30 a. m.
for Industries be pleased to state :

(a) The steps taken by the Government so far for the rehabilitation of the persons affected by the Rocket Launching Station set up in Sriharikota; and

(b) the number of families which are to be rehabilitated ?

The Minister for P. W. D. (Sri Ch. Venkata Rao) deputised for the Minister for Industries .—

(a) A statement giving details of the steps taken is placed on the Table of the House.

(b) 2063 families.

STATEMENT PLACED VIDE ANSWER TO CLAUSE (A)

The Government of Andhra Pradesh have issued orders regarding the benefits to be given to the displaced families. Accordingly the displaced families who desire to settle themselves at the place of their choice should be paid an out right cash grant of Rs. 500 per family which will be borne by the Atomic Energy Department, Government of India and the families seeking rehabilitation at the centres selected by Government shall be assigned lands, house site plots, other amenities like provision of drinking water wells, construction

---

An asterisk before the name indicates correction by the member.

of schools etc, the expenditure on which shall be met from the rehabilitation funds at Rs. 500 per family allotted by the Government of India.

The State Govenment have opened the following rehabilitation centres to settle the above families.

1. Vavveru
2 Talsmanchi — Kovur Taluk, Nellore district.

3. Nelaballi
4. Nemilimitta agrahaiam. — Sullurpet taluk, Nellore dist

The Department of Space, Government of India, have so far provided an amount of Rs 9.50 lakhs for the purpose, based on the tentative number of families reported at the begining of the scheme. But at the time of actual eviction it was found that there were 2063 families and the project officials were addressed to provide the additional funds required for the families

Out of 2063 families, 985 families have taken outright grant of Rs 500 each as they desired to settle themselves and 678 families have settled so far at various centres set up by Government. These families were given a cash grant of Rs 100 each to construct the houses at the new Centres, besides grant of land for house sites and grant of cultivable Government lands at the rate of 2½ acres minimum and Ac 5.00 of maximum per family free of cost. But at Vavveru centre, this extent is limited to Ac. 2—00 and Ac. 4— 0 respectively as there is possibility of providing irrigation facilities. Based on the above yard stick an extent of Ac. 2141—61 of Government land was given for cultivation purposes and an extent of Ac. 67—80 for house site purposes at various centres to the above 678 families. Besides the above benefits, amenities such as clearing of shrub growth in the lands allotted for construction of houses, schools and chavadis, sinking of drinking water wells are also being provided from the funds allotted for the purpose.

శ్రీ యం. నాగిరెడ్డి :—అధ్యక్ష, టేబుల్ పైన పెట్టిన స్టేటుమెంటులో ఒక్కొక్కరికి కాష్ గ్రాంటు రూ. 500 లు మాత్రమే యివ్వడానికి ప్రభుత్వము నిర్ణయించి యిచ్చినట్లు చెబుతున్నారు ఈ రూ. 500 లతో ఇల్లు ఎట్లా వేసుకోనగలుగుతారు ? గుడిసె కూడ రాదు. దీన్ని గురించి పునరాలోచిస్తారా ? అక్కడ 2053 కుటుంబాలు వుంటే అందులో 678 కుటుంబాలకు పునరావాస సౌకర్యము కల్పించడానికి, ఇల్లు కట్టుకోడానికి రూ 100 లు యిచ్చినట్లు ఇందులో వుంది మిగతా కుటుంబాలవారికి పునరావాస సౌకర్యము ఎందుకు కల్పించలేక పోయారు ? దానికి ఏమైనా ఏర్పాటు చేస్తారా ?

శ్రీ పి హెచ్. వెంకటరావు :— అంతకంటె ఎక్కువ యివ్వడానికి వీలులేదని గవర్నమెంటు ఆఫ్ ఇండియా రూ. 500 లు అని ఫిక్స్ చేసినది. పునరావాసానికి రూ. 500 లు ప్రొపర్టీస్ లాండ్, బిల్డింగ్స్ వుంటే వాటన్నింటికి they will get compensation. 2063 కుటుంబాలలో 985 కుటుంబాలు రూ. 500 లు ఔట్ రైట్ గ్రాంటు తీసుకొని వారిష్టము వచ్చిన చోటకు వెడతామన్నారు వేరే

బాలను గవర్నమెంటు లాండ్ ఎక్విజిషన్ చేసి కాలనీవారి ఏర్పాటు చేసిన మాట వాస్తవమేనా? ఆ కాలనీలో ఇళ్లు కేటాయించడానికి 100 రూపాయలు తీసుకొన్నారా? ఇళ్లు కేటాయించడము జరిగిందా? ఆ కాలనీలో డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీస్, మిగిలిన సౌకర్యాలు కల్పించడము జరిగిందా? ఇంకా 369 కుటుంబాలను షిఫ్టు చేయవలసివుంది. వారు కూడా త్వరలోనే షిఫ్టు చేయబడతారా?

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):—కేంద్ర ప్రభుత్వము ఇంటికి ఎంత వాల్యూ ఇచ్చారు? లాండ్‌కి ఎంత వాల్యూ కట్టారు? వారిచ్చే డబ్బు ఇళ్లు కట్టుకోవడానికి రిహాబిలిటేషన్ వేరే చెప్పనక్కరలేదు. ఆటుపోటుప్పుడు రాష్ట్ర ప్రభుత్వము రిహాబిలిటేషనులో ఇంటికి ఎంత ఖర్చు పెట్టారు?

శ్రీ సిహెచ్. వెంకటరావు: రాష్ట్ర ప్రభుత్వము ఏమీ ఖర్చు పెట్టలేదు. సెంట్రల్ గవర్నమెంటు రాకెట్ లాంచింగ్ యూనిట్ వారే ఖర్చు పెట్టారు. అదనపు సౌకర్యాలు రోడ్స్‌గాని, స్కూల్స్‌గాని, ఎలక్ట్రిసిటీ కాని కావాలంటే స్టేట్ గవర్నమెంటు చేస్తుంది. వేరే వారిష్టము పెచ్చినచోటకు పెకిదానిని కొంతమంది బిట్ రైట్‌కాష్ గ్రాంటు రూ.500 లు తీసుకోవడం జరిగింది. మేము 2,3 చోట్ల కాంప్స్ పెట్టాము. వవ్వేరు, ఆలంచి, నేలబల్లి, నెమలిమిట్ట అగ్రహారం అను 4 చోట్ల వారిని సెటిల్ చేయడానికి ప్రభుత్వము ఏర్పాటు చేసినది. అక్కడ మిగతా కుటుంబాలను పెట్టాము.

శ్రీ వంకా సత్యనారాయణ:—ఎకరానికి ఎంత కాంపెన్సేషన్ యివ్వాలి అన్నారు.

శ్రీ సిహెచ్. వెంకటరావు:—ప్రత్యేక ప్రశ్న వేయాలి. దీనిలో రిహేబిలిటేషను గురించి అడిగారు.

శ్రీ నల్ల పరెడ్డి శ్రీనివాసులరెడ్డి (గూడూరు): —అధ్యక్ష. శ్రీహరికోటలో పట్టా కాకుండా పున్న బోరింబోకు భూములో ఇళ్లు మొదట్లైన స్థిక్చర్స్ వున్నాయి. ఆక్కడున్న వారందరికీ లేదంటారు. వారికి కాంపెన్సేషను ఏమీ యివ్వలేదు ఎందుకు ఇవ్వలేదు? అది ఏ స్టేజిలో వుంది? తక్కువ ఎస్టిమేట్ వేస్తేనే ఈ స్కీము ఆమోదింపబడుతుందని అప్పుడున్న కలెక్టరు కాంపెన్సేషను తక్కువ వేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించిన మాట వాస్తవమా? ఇదివరకు యిచ్చిన కాంపెన్సేషను కాకుండా ఇంకా ఎక్కువ ఇవ్వగలరా?

శ్రీ సిహెచ్. వెంకటరావు:—ఆ సమాచారము లేదు. 2063 కుటుంబాలను ఖాళి చేయించారు. లీగల్‌గా కాంపెన్సేషను ఎంత మంటికి యివ్వడానికి వీలుందో అంతమందికి యిచ్చాము. మిగతా విషయము వేరే ఆలోచించాలి. కాంపెన్సేషను తక్కువ అయినది అంటే గవర్నమెంటు చేయగలిగినది ఏమీ వుండదు. లాండ్ అక్విజిషను ఆఫీసరు అవార్డును యాక్సెప్ట చేసిన రేటువారే ఇప్పుడు ఏమీ చేయడానికి వీలు వుండదు.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం):—2063 కుటుంబాలలో 985 కుటుంబాల వారు బిట్ రైట్ గ్రాంటు రూ. 500 లు తీసుకొని వెళ్ళిపోయారు అన్నారు. అసలు

వీరి అసెట్స్ అండ్ లయబిలిటీస్ గురించి ఆలోచించారా ? వారు అక్కడ ఎట్లా బ్రతుకుతూ వచ్చారు ? ఔట్ రైట్‌గా 500 గ్రాంటు యివ్వడమువల్ల వారు ఏమైనా నష్టపడినారా ?

శ్రీ సిహెచ్ వెంకటరావు :—వారికి 2 ఎకరాలనుంచి 5 ఎకరాల వరకు యివ్వడం జరిగింది గవర్నమెంటు చేయగలిగినదంతా చేసినదని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్టణం—2) :—నాగార్జునసాగర్ నిర్మాణము పైములో కూడ రూ. 500 లే ఇచ్చారు. ఇది ఎప్పుడో ఇచ్చినకాలము నాటి రేటు. మేము కేంద్రానికి రికమెండ్ చేశాము అనేది కాకుండా రూపాయి విలువ 30 పైసలుగా వున్న ఈ పైములో రూ. 1500 లయినా యిచ్చేటట్లు కేంద్రానికి సిఫార్సు చేస్తారా ?

శ్రీ సిహెచ్. వెంకటరావు :—ఇది 1971లో జరిగింది. స్టేటు గవర్నమెంటు ప్రపోజ్ చేసినది. గవర్నమెంటు ఆఫ్ ఇండియా యాక్సెప్టు చేయలేదు. ఫైనల్‌గా రూ 500 లు ఒప్పుకొన్నారు.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—ఎక్కువ యివ్వాలని రాష్ట్ర ప్రభుత్వము రికమెండ్ చేసినదని అంటున్నారు. అంచే కొంతపరకు వారు గుర్తించారని ఒప్పుకోవాలి. ఎంత యివ్వాలని రాష్ట్ర ప్రభుత్వము రికమెండ్ చేసినది. వారు ఎందుకు అంగీకరించలేదు. పెరుగుతున్న ధరల దృష్ట్యా వారికి మరల వ్రాస్తారా ? వారు రిజెక్టు చేయడానికి కారణాలు ఏమి చెప్పారు ?

Sri Ch. Venkata Rao :—That information is not available with me. అదనపు సమాచారమును తెలుసుకొని చెబుతున్నాను 500 కంటె ఎక్కువ అడిగారు. కాని గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఒప్పుకొనలేదు దీనికే కాదు స్టీల్ ప్లాంటుకూడ రాబోతున్నది కదా. రూ. 500 లు యిస్తారు అంచే...

The State Government is pressing for more compensation in regard to Steel Factory also.

శ్రీ వంకా సత్యనారాయణ :—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. స్టేటు గవర్నమెంటు తరపున అదనముగా యివ్వాలని కేంద్రానికి వ్రాసినట్లు మంత్రిగారు చెబుతున్నారు. ఎంత యివ్వాలని వ్రాశారు ? దానికి కారణాలు ఏమి చెప్పారు. వారు రిజెక్టు చేయడానికి కారణాలు ఏమి చెప్పారు అని ఉప ప్రశ్న వేస్తే వారి దగ్గర సమాచారము లేదు అనడము—మినిష్టరుగారు కమిట్ అయినదానికి ఇన్ఫర్మేషను లేకపోతే ఎట్లా ? మంత్రులు ఇన్ఫర్మేషను దగ్గర పెట్టుకొని చెప్పాలని గతములో మీరు రూలింగ్ యిచ్చి వున్నారు. ఈ రూపేణా ఆ రూలింగ్‌ని వయొలేట్ చేస్తున్నారు. దీనిపైన తమరు రూలింగ్ యివ్వాలి అని కోరుతున్నాను.

8-40 a.m. శ్రీ సిహెచ్. వెంకట్రావ్ :—వున్న ఇన్ఫర్మేషన్ చెప్పాను. స్టేటు గవర్నమెంటు ప్రెస్ చేయడం జరిగింది.

శ్రీ వంకా సత్యనారాయణ :—ఎంత అడిగారు ?

మిస్టర్ స్పీకర్ :—ఆ ఇన్ఫర్మేషన్ వుండవలసిందే కాని లేదని అంటున్నారు

శ్రీ పి సన్యాసిరావు :—నాకు తెలుసు, చెప్పమంటారా ?

మిస్టర్ స్పీకర్ —ముఖ్యమంత్రిగారిని రానివ్వండి. మిమ్మల్ను ఈ సైడ్‌కు పిలిపించి, మంత్రిని చేసి చెప్పిస్తాము.

శ్రీ నల పరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—నెల్లిమిట్ట అగ్రహారం, ఓవేడు, లింగమించి ఈ మూడిచోట్ల రిహాబిలిటేషన్ సెంటర్స్ ఏర్పాటు చేశారు. ఆ ప్రాంతాలలో లిప్టు ఇరిగేషన్‌కు సంబంధించి, ఎలక్ట్రిసిటికి సంబంధించి ఎస్టిమేట్స్ తయారు చేసి పంపడం జరిగింది కాని అక్కడ నీరు సరఫరా జరగలేదు. మంచినీటి సౌకర్యాలు తక్కువగా వున్నాయి ఎస్టిమేషన్స్ ఎంపినా ఇంతవరకూ శాంక్షన్ చేయలు. అక్కడ వారు పంటలు పండించలేకపోతున్నారు 4, 5 సంవత్సరాలు క్రితం ఇచ్చిన భూములు అమ్ముకొని తింటున్నారు. వారికి ఇచ్చిన నష్టపరిహారం అయిపోయింది ఒక్క పంట చేతికి రాలేదు ప్రభుత్వం వారికి ఏమి కావాలో అవన్నీ ప్లాను తయారు చేసి పంపండి అని 70-71 లో కలెక్టరును ఆడిగితే ఇంతవరకూ ఆ రిపోర్టు రాలేదు. కలెక్టరును ప్రెస్ చేసి డిటైల్డు రిపోర్టును ఇంతవరకు ఎందుకు తీసుకోలేదు ? స్ట్రక్చర్స్‌కు సంబంధించి పోరంబోకులలో వుండేవాటికి కేంద్ర ప్రభుత్వానికి వ్రాసి అయినా వారికి కాంపెన్సేషన్ ఇప్పిస్తారా ? విద్యుచ్ఛక్తి, లిప్టు ఇరిగేషన్‌కు సంబంధించిన స్కీములను మంజూరు చేస్తారా ?

శ్రీ సిహెచ్. వెంకట్రావ్ : లిప్టు ఇరిగేషన్, ఎలక్ట్రిసిటి గవర్నమెంటు కన్సిడరేషన్‌లో వున్నాయి. గౌరవ సభ్యులు ఇచ్చిన మిగిలిన సూచనలను దృష్టిలో పెట్టుకుంటాము.

శ్రీ యం. నాగిరెడ్డి :—మేము వ్రాశాము కాని నాకు తెలియదు అని మంత్రిగారు చెప్పారు. మీరు తెలిసినంతవరకూ 1,000 రూపాయలు ఇప్పడం న్యాయం. అది ఇవ్వాలి అని వీరు కేంద్ర ప్రభుత్వానికి వ్రాసినట్లు, దానికి కేంద్ర ప్రభుత్వం 1 000 రూపాయలు ఇవ్వాలంటే మీరు 500 ఇవ్వండి, మేము 500 రూపాయలు ఇస్తామని చెప్పినట్లు తెలుస్తున్నది. ప్రభుత్వం ఎన పలుకుబడిని ఉపయోగించి 1 000 రూపాయలు వారిద్వారా ఇప్పించడం కాని లేదా నగం ఎనే భరించడం కాని చేసి వారికి 1,000 రూపాయలు ఇప్పించే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ సిహెచ్. వెంకట్రావ్ :—అది తెలుసుకుని చెప్పాలి పాలసి మేటర్ ఎవైలిబిలిటి ఆఫ్ ఫండ్స్ బట్టి చూడాలి.

శ్రీ యం నాగిరెడ్డి :—మన ప్రభుత్వం యొక్క అసమర్థత వల్లనేమోకాని నడికూడి, బీబీనగర్ రైల్వే లైన్ విషయంలో ఇట్లాగే జరిగింది. విశాఖపట్టణంలోని స్టీల్ ప్లాంట్ విషయంలో క్రాష్ గ్రాంట్ కావాలంటే 400 ఇస్తాం, మిగిలింది మీరు పెట్టుకోవాలని అన్నారు. మీరు ఇవ్వలేక, కేంద్ర ప్రభుత్వం నుండి తేలేక మధ్య ప్రజలను ప్రభుత్వం ఇబ్బంది పెడుతున్నది. కేంద్రం నుండి తీసుకురావడమో లేక రాష్ట్ర ప్రభుత్వమే వీరికి 1,000 ఇచ్చే ఏర్పాట్లు చేస్తారా ?

శ్రీ సిహెచ్. వెంకట్రావ్ :—గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనలను దృష్టిలో పెటుకొని యాక్షన్ తీసుకుంటాము

PAYMENT OF DEMURRAGE BY THE REPUBLIC FORGE COMPANY

811—

*4010 Q —Sri N. Venkatiah (Kodangal): Will the Hon. Minister for Industries be pleased to state:

(a) whether it is a fact that the Republic Forge Company has paid an amount of three and half lakhs of rupees towards demurrage on account of their failure to take delivery of the machinery plant imported in the port; and

(b) when the said machinery reached the Bombay Port and when it was taken delivery; the action taken against the persons responsible for the failure to take delivery?

Sri Ch. Venkata Rao:—(a) Yes, Sir.

(b) The first shipment of machinery reached Bombay Port in April, 1965 and the last shipment in December, 1965. For want of funds the Republic Forge Company could not take delivery of these consignments till March, 1967. As no person is responsible in this deal, the question of taking action against any body does not arise.

*శ్రీ ఎన్ వెంకటయ్య : — కొన్ని కోట్ల రూపాయల యిుపగల యిుషినరీ తెప్పించి యీడు న్నర లక్షల రూపాయలు డెమరేజ్ క్రింద పెట్టినందు మంత్రిగారు ఒప్పుకున్నారు మూడున్నర లక్షలు డెమరేజ్ క్రింద ఖర్చు అయితే దానికి బాధ్యులైన వారిపై యాక్షన్ తీసుకోటానికి ఆస్కారం లేదని అంటే ఎలా ఇలా పబ్లిక్ అండర్ టేకింగ్స్‌లో నష్టం ఎస్తూవుంటే మిగిలినవాటిని ఎలా నడిపిస్తారో చెబుతారా?

శ్రీ సిహెచ్. వెంకట్రావ్ :— 1960 లో ఇది ప్రైవేటు కంపెనిగావుంది. యిుషినరీ ఇండెంట్ 1966 లో రావడం జరిగింది. అప్పుడు ప్రైవేటు మేనేజ్‌మెంటు వారి దగ్గర డబ్బు లేకపోవడం వల్ల కొంత ఆవసరం కల్గింది. అది ధర్మ తేజ కంపెని. 1966 లో ఎ.పి.ఐ.డి.సి. కంట్రోల్ క్రిందకు తీసుకున్నప్పుడు గవర్న్‌మెంటు పర్మిషన్‌తో ఫండ్స్ రెయిజ్ చేసి మూడున్నర లక్షలు పే చేయడం జరిగింది. మూడున్నర లక్షలు ఎంబెర్ డెమరేజ్‌కి అంటానికి వీలులేదు. అన్నీ కలసివున్నాయి. కొంత పే చేయవలసివుంది. కోర్టులో డిస్‌ప్యూట్‌లో వుంది. అది యిుషినరీ మూవ్ చేయడానికి పే చేసింది ఫైనల్లీ ఇట్ హాజ్ టు బి సెటిల్డ్.

శ్రీ ఎన్. వెంకటయ్య :— మూడున్నర లక్షలు కేవలం డెమరేజ్‌కి కాదు, ఇతర ఖర్చులు కూడా వున్నాయని మంత్రిగారు చెబుతున్నారు. అది ఒప్పుడు సమాచారం. మూడున్నర లక్షలు డ్యెమరేజ్‌కే ఇచ్చారు, దానిని నేను ప్రూవ్ చేయడానికి సిద్ధంగా వున్నాను. మంత్రిగారు విచారణ చేయిస్తారా?

శ్రీ సిహెచ్. వెంకట్రావ్ :— అన్నీ కలసి వున్నాయి. కస్టమ్స్ డ్యూటి వుంది. ఇంకా కొన్ని వున్నాయి. ఇది ఇంకా ఫైనల్‌గా సెటిల్‌కాలేదు. డిస్‌ప్యూట్‌లో వుంది. ఎడ్వాన్స్‌గా కట్టమన్నారు. కట్టి యిుషినరీ మూవ్ చేయడం జరిగింది.

శ్రీ సి.వి.కె రావు (కాకినాడ) :— సకాలంలో మెలకువగా వుంటే మూడున్నర లక్షలు మనకు మిగిలేది కదా. డ్యెమరేజ్ కానప్పుడే ఎందుకు డెలివరీ తీసుకో

లేదు? మేనేజ్‌మెంటు డిఫెక్టివ్‌గా వున్నదా? ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోలేదు?

శ్రీ సిహెచ్ వెంకట్రావ్ :— అప్పుడు ధర్మతేజ క్రింద వుండేది. అది సరిగా పని చేయడం లేదని ఎంగేషన్స్ వచ్చాయి. ఓషసిరి వచ్చింది. డబ్బు లేదు. మూడున్నర లక్షలు కేపలం డ్యామరేజ్‌కే కాదు ఇతర చార్జీలు వున్నాయి. దాదాపు 60 లక్షలు కావాలి. వారి దగ్గర డబ్బు లేదు ఎపి ఐ.డి.సి దగ్గరకు అప్రోచ్ అయ్యారు. వారి పర్మిషన్‌తో పండ్ రెయిజ్ చేసి గవర్నమెంటు ఎంట్రోలుక్రింద మిషనరీ మూవ్ చేయడం జరిగింది.

శ్రీ డి వెంకటేశం :— రిపబ్లిక్ షోర్ కంపెనీని ఎ.పి.ఐ.డి.సి. లీసికొనే టప్పుడు వారి ఎసెట్స్ అండ్ లయబిలిటీస్ ఎంత? తీసుకున్న లయనాత వారి వాటా ఎంత? దీని వాటా ఎంత?

శ్రీ సిహెచ్ వెంకట్రావ్ :— మూడున్నర లక్షలు కావాలంది. వారి ఇంకా ఎక్కువ కావాలని వుంది వారి దగ్గర లేకపోవడంవల్ల దె అప్రోచ్డు ఎ పి ఐ.డి సి. మిషనరీకి ఎ.పి ఐ.డి సి గ్యారెంటీ ఇవ్వడం జరిగింది. కంపెని సరిగా నడిచేటట్లు లేదని గవర్నమెంటు పర్మిషన్‌తో ఎ.పి.ఐ.డి సి. కి అప్పగించి, వారి చేత ఎక్వాన్స్ చేయించి మిషనరీని తీసుకురావడం జరిగింది. Subsequently it has been taken over by the Government.

శ్రీ ఓంకార్ (సరసంపేట) :—దిగుమతి చేసుకొన్న యంత్రం విలువ ఎంత? యాక్చువల్‌గా డ్యామరేజ్‌కి అయింది ఎంత?

శ్రీ సిహెచ్. వెంకట్రావ్ :— ఒక కోటి 19 లక్షలు మీషినరి వాల్యూ. అనేక పద్దుల క్రింద మూడున్నర లక్షలు ఇచ్చారు. డ్యామరేజ్‌కి ఎంత ఇచ్చారో లెక్క లేదు.

శ్రీ సిహెచ్. వరహరాసనాయుడు (పార్వతీపురం) :— కోటి రూపాయల పై చిల్లర విలువ గల మెషినరీ ఆర్డర్ తీసుకొనేటప్పుడు వారి వద్ద డబ్బు వుండాలి కదా డబ్బు లేకుండానే ఆర్డరు ఇచ్చారా లేక మిషనరి వచ్చే లోపు డబ్బు ఖర్చు అయిందా, అయితే ఎలా ఖర్చు అయింది? ఆ విషయాలు ప్రభుత్వం పరిశీలించిందా?

కంపెని పై స్థితిలో అయినా ఫండ్స్ పబ్లిక్ ట్రస్టు ఎనరైనా ఇన్ ఎప్రో ప్రియేట్ చేశారా? వారిపై యాక్షన్ తీసుకోవలసి వుంది. ప్రభుత్వం ఏమి పరిశీలించింది?

శ్రీ సిహెచ్. వెంకటరావు :— నేను మనవిచేశాను, పైవేటు మేనేజ్‌మెంటు సరిగా చేయడము లేదనే వుద్దేశముతో మొట్టమొదట ధర్మతేజకు యింటరెస్ట్ వున్నదని పట్టడం జరిగింది, తరువాత మిషనరీ 1962 లో యిండెంటు చేయడం జరిగింది. 1965 వచ్చేసరికి ఆయనకు యింటరెస్టులేక చర్యలు తీసుకోకపోవడమువల్ల ఎ. పి. ఐ. డి. సి. ఎప్రోచ్ అయి ప్రభుత్వ పర్మిషన్‌తో, ఎంప్లైర్ వ్యాల్యూలో మిషనరీని మనకు వున్న రిపబ్లిక్ షోర్డ్ కంపెనీ—కంట్రీలో వున్న ఆరింటిలో యిది

ఒకటి—కెవన్నీ ప్రభుత్వ దృష్టికి వచ్చినప్పుడు, అప్పుడు ప్రభుత్వము తప్పనిసరి అయి మిషనరీ తీసుకొని యిండస్ట్రీని రన్ చేయడం జరిగింది.

శ్రీ వంకా సత్యనారాయణ :—ప్రభుత్వం తీసుకోవడం సరిగా వుంది. ఇప్పుడు మూడున్నర లక్షలు డెమ్మరేజ్‌కాదు యితరత్రా అందులో వుంది అంటున్నారు, ఇది స్పిల్ట్‌చేసి చెప్పడం లేదు. ఈ యిన్‌ఫ్లేషన్ మూడున్నర లక్షలు డెమ్మరేజ్ క్రింద పోయిందని, ప్రైవేటు కంపెనీల ఆఫీసర్ల పొరపాటువల్ల అదనంగా ఎంత డబ్బు చెల్లించారు ?

8 50 a.m. శ్రీ పి హెచ్. వెంకటరావు :—పూర్తి సమాచారము కావాలంటే తెప్పిస్తాను, స్పిల్ట్ లేదు, మొత్తం 3 5 లక్షలు కట్టడం జరిగింది. Still the case is pending in the Port Trust డిస్ప్యూట్ పెండింగ్ వుంది. ఏది సంవత్సరాలనుండి ఫైనల్ కాలేదు. ఎంత ఒట్టినా మన అంచనాల ప్రకారము మూడున్నర లక్షలు ఏ విధంగా అయినా కట్టవలసిన పరిస్థితి వుంది, మిషనరీ రాగానే మూవ్ చేసినాకూడా. నష్టంలేదు.....

శ్రీ వంకా సత్యనారాయణ :—మూడున్నర లక్షల డెమ్మరేజ్ అన్నప్పుడు, బ్రేక్‌ఫ్ యివ్వమంటే లేదంటున్నారు.

Mr. Speaker :—Almost it is demurrage. కొద్దిగా తక్కువ అంటున్నారు.

డాక్టరు కె. రంగారావు (ఉయ్యూరు) : —పబ్లిక్ సెక్టర్ ప్రయివేట్ యాజమాన్యం క్రింద వున్నప్పుడు ప్రభుత్వ వాటా వుందా ? దాని ఆస్తి విలువ ఎంత ?

Sri Ch. Venkata Rao :—The information is not available readily.

PURCHASE OF DRUGS BY GOVERNMENT HOSPITALS

812—

*3599 Q.—Sri M. Nagi Reddy :—Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) whether it is a fact that some private concerns are purchasing drugs from the Government owned Drugs and Pharmaceutical Limited at cheaper rates and selling them to Government Hospitals at higher prices ; and

(b) if so, whether the Government have taken steps to instruct the Medical Department to purchase their bulk requirements from Synthetic Drugs Plant and from the units of the I. D. P. L. which are Public Sector Undertakings ?

The Minister for Health & Medical (Sri K. Rajamallu) :-(a) No, Sir. No such instance has been brought to the notice of the Government.

(b) All the Heads of Medical Institutions in the State have already been instructed to obtain their requirements of all medicines manufactured by M/s. Indian Drugs & Pharmaceuticals Ltd., and M/s. Hindustan Anti-biotics Ltd.

(శ్రీ యం. నాగిరెడ్డి :—అధ్యక్ష, యీ విషయము పత్రికలలో పడింది. మంత్రిగారు అలాంటి కంప్లేంట్సు లేవంటున్నారు. ఒక విషయము మంత్రిగారు చెప్పాలి, సింథెటిక్ డ్రగ్స్, ఐ డి. పి. ఎల్. యూనిట్స్‌నుండి వచ్చే మందులలో ఏ భాగము కూడా ప్రభుత్వ యాజమాన్యములో వున్నటువంటి ఆసుపత్రులు ప్రైవేటుగా కొనడం జరుగలేదా ? అది జరుగుతుందని మాకు తెలుసు డి. ఎమ్. ఎస్. ఆఫీసు నుండి యిండెంటు పెట్టినప్పుడు అవి రాకుండా మ్యానిపులేట్ చేసి అక్కడ లేవు అనే నెపముతో ప్రయివేట్‌గా కొంటున్న విషయము ప్రభుత్వానికి తెలుసునా ?

*శ్రీ కె. రాజమల్లు :—ప్రభుత్వము అన్ని డిపార్టుమెంట్సుకు, డి.ఎమ్.ఎస్. ఆఫీసుకు ఉత్తర్వులు యిచ్చింది, వీలైనంతవరకు నూటికి నూరు పాళ్లు, ఎన్ని డ్రగ్స్ ఎవైలబుల్‌గా వుంటే అవి అన్ని మొత్తము ఐ. డి పి. ఎల్. వాటి సెక్షన్స్ నుండే కొనాలని ఉత్తర్వులు జారీ చేయబడినవి. జిల్లాలలో సమయానికి లేకపోతే అప్పటి కప్పుడు లోకల్‌గా కొనవలసిందని చెప్పాము.

Sri M. R. Deen (Vishakapatnam-I) :—It is a fact that one firm, entered into the rate contract with King George Hospital, Visakhpatnam is refusing to supply medicines on the rates fixed by the D.M.S ?

Sri K Rajamallu :—It is a fact, most of the Rate Contractors who have entered into agreement are noted bearing out because of various reasons — non-availability of basic raw-materials, Excise Duty has been increased. Some of the people, the rate-contractors have approached the Government to increase the rates, or they are asking the Government to allow them to withdraw their contracts. Some 50 persons of the contrators who have entered into agreement are supplying. Some of them are ready to withdraw their rate contracts.

(శ్రీ ఎన్. వెంకటరత్నం (గుంటూరు-II) :—అధ్యక్ష, ఒక విశాఖపట్టణము లోనే కాదు ప్రతి హాస్పిటల్‌లో యీ రకంగానే వుంది రేటు కాంట్రాక్టర్సుకు యివ్వడం, అది యాక్సెప్టు చేసేదానిలో డిలే కావడం, తరువాత సప్లయి చేయమని రెప్యూట్ చేయడం జరుగుతున్నది. రెప్యూట్ చేసినవారిపై ప్రభుత్వము ఏమి యాక్షన్ తీసుకుంటున్నది ?

(శ్రీ కె. రాజమల్లు :—ఉదాహరణకు ఐ డి. పి. యల్ , యాంటిబయటిక్స్ లిమిటెడ్ వారు కూడా ఎగ్రిమెంటు చేశారు. చేసిన తరువాత ధరలు చాలా పెరిగి పోయినవి, రా-మెటిరియల్స్ దొరకడం లేదు, రేట్సు యింక్రీజ్ చేయాలని చెప్పారు, ప్రభుత్వ కనసరన్డ్స్‌వారికి యీ ఆగ్రిమెంటుతో సంబంధము లేదు, మొత్తము మీద డ్రగ్స్ ఎవైలబుల్ వున్నంత వరకు వారి నుండే కొనాలని జి. ఓ. యివ్వబడింది, యివ్వలేదు, ప్రైవేటు రేటు కంట్రాక్టర్సు మీద ఏమి చర్యలు తీసుకోవాలి అనేది ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది.

(శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మునుగోడు) :—అధ్యక్ష, కొంత మంది ప్రైవేటు ల్యాబ్స్‌వారు సప్లయి చేసిన మెడిసిన్స్ మంచిగా లేవని ప్రభుత్వానికి ప్రూఫ్ వచ్చింది. అటువంటివారి వద్ద నుండి ప్రభుత్వము కొనడం ఆపివేసిందా ?

శ్రీ కె. రాజమల్లు :—ఆవిధేయబడింది.

శ్రీ వంకా సత్యనారాయణ :—'ఏ' కు సమాధానము చెబుతూ నో అన్నారు. రేటు కంట్రాక్టర్సు యిచ్చేటటువంటివి, విశాఖపట్టణములో గాని, గుంటూరులోగాని హైదరాబాదులో గాని రేటు కంట్రాక్టర్సు యిచ్చే వాటిలో ప్రభుత్వ యాజమాన్యములో వున్న డ్రగ్స్ అండ్ ఫార్మసిటికల్స్ నుండి కొన్నటువంటి మందులు లేవా ?

శ్రీ కె. రాజమల్లు :—మొదటి నుండి వున్నవి. అక్కడి నుండే కొనాలని పుత్తర్వులు జారీ చేయడం జరిగింది.

శ్రీ వంకా సత్యనారాయణ :—ఏ కు సమాధానము చెబుతూ లేదు అన్నారు. మొదటి నుండి రేటు కంట్రాక్టర్సు మందులు దానిలోనివి వున్నాయని యిప్పుడు ఒప్పుకున్నారు. ఆర్డర్సు యిచ్చామంటున్నారు, రేటు కంట్రాక్టర్సు వారి వద్ద కొనాలి, మంత్రిగారు రాంగ్ యిన్ఫర్మేషన్ హౌస్‌కు యిచ్చారు. రాంగ్ యిన్ఫర్మేషన్ యిస్తే ప్రివిలేజ్ వస్తుంది....

Sri K. Rajamallu:—I have not given any wrong information. You have misunderstood. Here we have entered into agreement with particular rate contractors. There is a lot of difference between private concerns and the rate contractors.

శ్రీ వంకా సత్యనారాయణ :—వారు ఎవరు ?

Mr. Speaker :—The question is whether these private dealers are also the contractors for the drugs munufactured by the Public Undertakings ?

Sri K. Rajamallu :—That is not a fact, I said. All the drugs produced by I. D. P. L. and Anti-biotics, we are purchasing. The total requirement of the drugs are supplied by these concerns. Not from the private people.

శ్రీ వంకా సత్యనారాయణ :—రేటు కంట్రాక్ట్స్ ఎవరెవరికి యిచ్చారు ప్రైవేటు వారికి, ఏ మందులో టేబుల్ మీద పెట్టిస్తే డ్రగ్స్ అండ్ ఫార్మసిటికల్స్ మందులు బానో కాదో తెలుస్తుంది. మందుల వివరాలు టేబుల్ మీద పెట్టిస్తారా ?

శ్రీ కె. రాజమల్లు :—నాకేమి ఆభ్యంతరం లేదు పెట్టడానికి.

శ్రీయం: నాగిరెడ్డి :—లిస్టును టేబుల్ మీద పెట్టడముతోబాటు హాస్పిటల్స్‌లో కావససభ్యులమ ఆడ్వయిజరీ కమిటీ మెంబర్సుగా వేశారు. గురిజాల హాస్పిటల్ కమిటీ మీటింగు జరిగితే, వారికి యిచ్చినటువంటి కోటా సప్లయి కాలేదు. ఎందుకు కాలేదు అంటే యిండెంటు పెట్టినప్పటికి డి. ఎం. ఎస్. నుండి రాలేదన్నారు. డి. ఎం. ఎస్. ఆఫీసువారికి ప్రైవేటు కంట్రాక్టర్సుకు ఎడ్జస్ట్‌మెంటు వుంది. అక్కడి నుండి రావలసినవి రావు. ఐ. డి. పి. ఎల్. కు సంబంధించినవి వుండవు, ప్రైవేటువారి నుండి తెచ్చుకోవడం జరుగుతుంది. లేవు అనేసరికి ఇక ముందు స్పెషల్ ఆర్డర్సు యివ్వాలి.

శ్రీ కె. రాజమల్లు :—ఇదివరకు లేదేమో; అలా చేయమని చెప్పడం జరిగింది. కొంత లాభాపేక్షతో కంట్రాక్టర్సుతో సంబంధాలు పెట్టుకొని, పర్సంటేజ్

సిస్టం ఏర్పాటు చేసుకున్నారనేది దృష్టికి వస్తే నేను నాలుగైదు సార్లు పెద్ద ఆఫీసర్లను పిలిపించి అటువంటివి జరగకుండా చేయడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయబడినవి.

ALLEGATIONS AGAINST THE EXECUTIVE OFFICER OF SRI DURGAMALLESHWARA SWAMY DEVASTHANAM

813—

*4103-Q.—Sri Nallapareddi Srinivasul Reddy:—Will the hon. Minister for Endowments be pleased to state:

(a) the allegations made in the complaint submitted to Sri V. K. Rao Advisor to the Governor, on 7-11-73 by Sri Mallela Sriramamurthy, the Trustee of Sri Durgamalleswaraswamy Devasthanam, Vijayawada against the Executive Officer of the said temple;

(b) whether any enquiry was conducted on the said allegation; and

(c) whether it is a fact that Trust Board has passed a resolution at its meeting held on 3-9-1973 stating that they have no confidence in the Executive Officer?

*శ్రీ ఎస్. సూర్యనారాయణరాజు :—సమాధానము సభానముఖమందు ఉంచబడినది.

(a) The following are the allegations levelled against the Executive Officer.

1. That the Executive Officer is keeping heavy cash balances on hand.
2. That the Executive Officer is not placing the monthly statements of receipts and expenditure before the Trust Board.
3. That the Executive Officer is neglecting his duties giving scope for suspicion and fraud.
4. That some surcharges were made against him when he worked previously as Executive Officer of the same Devastanam.
5. It is said that there are several complaints against him when he was working as Asst. Commissioner at Bapatla.
6. That though the Executive Officer got adequate staff, the cash book is not properly maintained and the postings are not made for several days in the month.
7. That the Executive Officer failed to produce the cash book saying that the clerk concerned was absent during the meeting of the Trust Board held on 19-7-1972.
8. That the Executive Officer had deliberately absented himself from the Trust Board Meeting held on 25-7-1972;

9. That the Executive Officer is not placing the Audit reports and objections, Government Circulars and communiques and treats the Trust Board with scant respect;

10. That the Executive Officer is not following the prescribed rules in execution of works.

11. That the expenditure covered by the statements of receipts and expenditure from 1-9-1972 is without the sanction of the Trust Board.

12. That the expenditure of about Rs. 54,000 incurred towards constructions etc. which was placed before the Trust Board on 20-3-1973 was not shown in the budget, that the estimates for the relevant works were not sanctioned either by the Trust Board or the Commissioner.

13. That the Executive Officer is not in the habit of submitting monthly returns to the Commissioner.

14. That though he visits Hyderabad so many times in a month, he did not submit even one T.A. Bill and that this is an indirect evidence to prove that the amounts he spends for his travelling are met from other illegal sources.

15. That the Executive Officer published two books namely "Sri Pramadeecha Samvathsara panchangam" and "Sri Kanaka Durga Devi Mahima " without the sanction of the Trust Board.

16. That during the Navarathri festival of 1973, the Executive Officer arranged too many programmes as never before, that most of the artists did not turn up and that hence a good lot of money was wasted.

(b) Yes Sir.

(c) Yes Sir.

9-00 a.m.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. ఇప్పుడు రిచెవ్ స్టేట్‌మెంటు ఇచ్చారు. నేను ఇంతకుముందు సభాపతి దృష్టికి తెచ్చాను. అప్పుడు తమరు చైర్‌లో లేరు. తిరిగి ఇప్పుడు మళ్ళీ రాజా అనే బిరుదు వారి ఇంటి పేరు ముందు పెట్టారు. యీ సభ రాజాలను గుర్తించడానికి స్పీకరు అనుమతించారా; కేంద్ర ప్రభుత్వముకూడా యీ రాజాలను తొలగించి చాలా కాలమయింది. ఇంటి పేరు పాగివారు, రాజా అనేది బిరుదు అదేమంటే ఓటరు లిస్టులో రాజా అని ఉంది కాబట్టి పెట్టుకుంటామంటారు. మనం ఎలాగ చెబితే అలాగే ఓటరు లిస్టులో వ్రాసుతుంటారు. తమరు అనుమతించారా అని అడుగుతున్నాను. తమరు యీ విషయంలో రూలింగు ఇవ్వాలి లేకపోతే ఇంకా మనం రాజాలను గుర్తిస్తూ పోతుంటే ఇది సోషలిస్టు సమాజము ప్రజాస్వామ్యము అనిపించుకోదు. తమరు రూలింగు ఇవ్వాలని కోరుతున్నాము.

శ్రీ యస్. సూర్యనారాయణరాజు :—పరసనాలిటీస్‌లోకి వెళ్ళరాదన్నారు తమరు నాది రాజా సాగియో లేక సాగియో వారికి ఏమి తెలుసు, నాది ఏ గోత్రమో ఏ వంశమో వారికి ఏమి తెలుసు, వారు నెలపరెడ్డి శ్రీనివాసులురెడ్డి అని రెండు రెడ్డిలను తగిలించుకోవచ్చు కాని నాకు రెండు రాజులు ఉంటె తప్పా.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—నాకు ఇంటిపేరులోనూ పేరులోనూ ఉంది రాజా అనే బిరుదు నాకులేదు వారికి రాజా అనేది బిరుదు ఇంటిపేరు సాగివారు. ఇంటిపేరులో ఉంటే ఉంచుకోవచ్చు కాని బిరుదు ఉంది.

మిస్టర్ స్పీకర్ :—వారి ఇంటిపేరు రాజా సాగివారు

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి :—కాదండి. రాజా అనేది బిరుదు, ఇంటిపేరు సాగి. వారు ఓటర్ లిస్టు నుంచి శాసనసభవరకూ రాజా అనే బిరుదును వదలడం లేదు.

మిస్టర్ స్పీకర్ : — ఇది ఆలోచించవలసిన విషయమే.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—తమరు రూలింగు ఇవ్వాలి శాసనసభలో మనం రాజాలను అలవ్ చేస్తున్నప్పుడు ప్రజలు మనగురించి ఏమనుకుంటారు?

ప్రశ్నకు సంబంధించి ఏమి చర్యలు తీసుకున్నారు? విచారణఏమయింది?

శ్రీ యస్. సూర్యనారాయణరాజు . క్లుప్తంగా చెబుతాను 1971 లో జూలైలో ఏడుగురు ట్రస్టు బోర్డు మెంబర్సును వేశారు. వారు శ్రీమతి కె. రత్న మాలగారు, శ్రీ బి. వీరిరాఘవరావు, శ్రీమతి మరిపిల్ల భ్రమరాంబ, శ్రీ వరాల వెంకటేశ్వరరావు, శ్రీ జంజాల నారాయణమూర్తి, శ్రీ బి రామకృష్ణ, శ్రీ మాల్యాల శ్రీరామమూర్తి. అప్పుడు శ్రీమతి భ్రమరాంబగారిని అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. భ్రమరాంబగారు మార్చి 1973 లో కాలం చేశారు. మిగిలిన ఆరుగురు మెంబరులు నేను చైర్మను కావాలని నేను చైర్మను కావాలని వివాదంలో పడ్డారు. వీరిలో శ్రీ మల్యాల శ్రీరామమూర్తిగారు ముఖ్యులు. వారిని ఎగ్జిక్యుటివ్ ఆఫీసరు సపోర్టు చేయలేదని ఒక ప్రారబ్దం వచ్చింది. అందువలన ఇప్పటివరకూ చైర్మను ఎలక్షను కాలేదు మరునటి రోజున మిగిలిన అయిదుగురు సభ్యులు మేము తెలియక సంతకాలు చేశాము అని ఒక వేపరు వ్రాసి కమీషనరుకు పంపించారు. ఇందులో కొంత స్వార్థము పరసనాలిటీస్ ఉన్నాయి. వారము క్రితమే సమాధానం వచ్చింది వారిని అక్కడనుంచి ట్రాన్సఫరు చేశాము చిన్న చిన్నవి కొన్ని ఋజువు అయినాయి.

శ్రీ వంకా సత్యనారాయణ :—ట్రస్టు బోర్డు మెంబరులకు స్వార్థం ఉందన్నారు పరమార్థం కూడ ఉండవచ్చు. చిన్న చిన్నవి ఋజువు అయినాయన్నారు అవి ఏమి?

శ్రీ యస్ సూర్యనారాయణరాజు .—అయిదువేల రూపాయలు అనుమతి లేకుండా వాడుకున్నారు అనేది ఋజువయింది కమిషనరు మాకు వ్రాశారు చర్య తీసుకున్నామన్నారు. వారిని అక్కడనుంచి ట్రాన్సఫరు చేశారు.

శ్రీ డి. వెంకటేశం :—ట్రస్టు బోర్డు చేసిన తీర్మానం ఒప్పుకున్నారు. మీరు చేసిన దర్యాప్తు ఒక సంవత్సర కాలంగా ఏమి జరిగిందంటే అయిదు రోజులయి ఆన్సరు వచ్చిందంటున్నారు. పూర్తిగా మిస్ ఎప్రొప్రియేషను ఎంత అయింది? దానికి కారకులు ఎవరు? కేవలం ట్రాన్సుఫరు ఒక పనిష్‌మెంటా?

శ్రీ యస్. సూర్యనారాయణరాజు :—మిస్ అప్రొప్రియేషను ఏమీ లేదు. వారు ట్రాన్సుఫరు చేయాలని కోరినారు. అప్పుడు చేశారు.

Lower Godavari Hydro Electric Project At Lehampalli

814—

*1240 (w)-Q.-Sri Nallapareddi Srinivasulreddi :— Will the hon. Minister for Power be pleased to state:

(a) whether it is a fact that Sir Arthur Cotton has investigated hundred years ago for the Lower Godavari Hydro-Electric Project at Lehampalli in Karimnagar district;

(b) if so, the quantam of power the Project can produce;

(c) the amount of money needed to implement the scheme;

(d) whether there is any possibility to take up this scheme by Government of India;

(e) the number of villages that will be submerged due to the constructions of the dam; and

(f) whether it is a fact that the power produced here will be the cheapest in India ?

The Minister for Minor Irrigation (Sri V. Krishnamurthy Naidu):—(a) No, Sir. No investigations were carried out by Sir Arthur Cotton for a hydro electric project either at Lehampalli or Inchampalli. Government of Hyderabad carried out certain investigations in the year 1955 at Inchampalli.

(b) & (c) According to the report of 1970 the project will generate 500 M.W. at 60% load factor with full reservoir level plus 390 and its estimated cost is Rs. 96.5 crores.

(d) At present there is no such proposal with this Government.

(e) & (f) It is too early to say the number of villages likely to be submerged and whether the power produced will be the cheapest.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఇప్పటి పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌వెస్టుగేట్ చేసి యీ ప్రాజక్టు కాస్టు ఇప్పటి ప్రస్తుత పరిస్థితులలో ఎంత అవుతుందో చూచారా? అందరూ చెప్పేది యీ ప్రాజక్టు ఇచ్చంపల్లిలో నిర్మిస్తే బాలా తక్కువ ఖర్చుతో పూర్తి చేయవచ్చు. మన రాష్ట్రానికు బాగా ఉపయోగపడుతుంది

అంటున్నారు. కాబట్టి ఇప్పుడు ఎందుకని ఇన్‌వెస్టిగేటు చేసి యీ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజక్టు నిర్మాణానికి ఎందుకు పూనుకోరాదు ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—దాని కాస్ట్ 1970 లో 96.05 కోట్ల రూపాయలు. ఇప్పుడు యీ నాలుగు సంవత్సరాలలో కాస్టు ఎలాగ పెరిగిందో యీ కాస్టు కూడా అదే ప్రొపోర్షనులో పెరిగింది. 96 ఉంటే ఇప్పుడు 120 కోట్లు రూపాయలు అవవచ్చు. దీనికి గోదావరి వాటర్ డిస్‌ప్యూటుతో సంబంధం ఉంది. దీనివలన సబ్‌మెర్జి ఏరియాస్ మహారాష్ట్రలో 1,53,600 ఎకరాలు మధ్యప్రదేశ్‌లో 53,120 ఎకరాలు సబ్‌మెర్జి అవుతాయి. అయినప్పటికి వారి లెవలునుంచి సర్వే చేయడానికి పర్మిషను ఇచ్చారు. సర్వే చేస్తున్నారు ఇది గంగా కావేరితో లింక్ అప్ అయింది. ఇప్పుడు గోదావరి అవార్డు ఎలాగ వస్తుందో చూచి కాంప్రమయిజు ఎలాగ వస్తుందో చూచిన తర్వాత డిటెయిల్డు ఇన్‌వెస్టిగేషనుకు అవకాశం ఉంటుంది. ఇప్పుడు సర్వే మాత్రం చేస్తున్నారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఇతర రాష్ట్రాలలో ఎక్కడైతే భూములు మునిగిపోతున్నాయో ఆ భూములకు మేము కంపెన్సేషన్ ఇస్తాము అవి వదలుకోండని ఆ రాష్ట్ర ప్రభుత్వాలతో ఏదైనా కరస్పాండెన్సు చేస్తున్నారా ? 9.10 a m.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—కరస్పాన్‌డెన్సు చేయబట్టే సర్వే చేసిన తరువాత లెక్కలు తేలడం కొరకు వారు పెర్మిషను ఇచ్చారు. సర్వే అయిన తరువాత పి.డబ్ల్యు.పి.సి వారు మాత్రం దీనిపైన పరిశీలన చేస్తున్నారు. This is linked up with the Godavari Water Dispute. అది తేలితేకాని మనం ఏమీ చేయలేము.

శ్రీ ఎ. హనుమంతరావు (కొవ్వూరు) :—అధ్యక్ష, కీర్తిశేషులు శ్రీ సొంటి రామమూర్తిగారు అది తలపెట్టారు. వారు కాలం చేసారు. ఆ ప్రోజక్టు మనకు అవలేదు. ప్రస్తుతం విశాఖపట్టణం ఇండస్ట్రియల్ ఏరియాకు నీరు సరిపోనందున గోదావరి నుంచి లిఫ్టు చేసి అక్కడికి పంపించే ఏర్పాటు చేస్తున్నారు. దానివల్ల సుమారు 20 కోట్లవరకు అవుతుంది. కాబట్టి వెంటనే ఆ ప్రోజక్టు కదిలితే గోదావరికి రెండు వైపులా పనికి వస్తుంది. కాబట్టి అది పరిశీలిస్తారా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—పోలవరం బ్యారేజి కట్టడం అనేది ఒక ప్రపోజలు ఉన్నది. సొంటి సాంబమూర్తిగారు మొట్టమొదట ప్రపోజు చేసినది రామపాదసాగర్ ప్రాజక్టు, ఇవన్నీ కూడా కొంచెము దగ్గరదగ్గరగా ఉన్నవి

శ్రీ ఎన్. వెంకటరత్నం :—అధ్యక్ష, ఇచ్చంపల్లి దగ్గర జలవిద్యుత్ పథకం కంటె ముందు గోదావరి నుంచి కృష్ణకు నీరు మళ్ళించే పథకం ఉన్నది. దానిని ఇన్‌వెస్టిగేట్ చేసారా ? దానికి ఎంత ఖర్చు అవుతుంది ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—కృష్ణా వాటర్ అవార్డు కూడా ఫైనలైజు కావాలి. దానిమీద మనం ఆక్షేపణ చేసి ఉన్నాము. గోదావరిది ట్రిబ్యునల్ దగ్గర ఉన్నది ఈ రెండూ తేలితే కాని దానిపైన ఇన్‌వెస్టిగేషను చేయవలసిన పని ఉండదు ఆది తేలిన తరువాత మనకు ఉన్నటువంటి ఏవైలబిలిటీ ఆఫ్ వాటర్‌ను బట్టి యాక్షను తీసుకుంటాము.

శ్రీ జె దామోదరరావు (బుగ్గారం) :—ఇది రెండు రాష్ట్రాలకు విద్యుత్ప్రాదన చేస్తుంది కాబట్టి రెండు రాష్ట్రాల మధ్య ఉమ్మడి పథకంగా చేసే అవకాశం ఉందా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—ఇరిగేషను కూడా ఉన్నది. ఒక లక్ష 50 వేల ఎకరాల వరకు సెకండు క్రాప్, 3 లక్షల ఎకరాల వరకు మొదటి క్రాప్ ఉన్నది. అది కూడా ప్రపోజలు ఉన్నది.

డా. వి. చక్రధరరావు (విజయవాడ) :—అధ్యక్ష, అప్పుడు సర్ అర్థర్ కాటన్ సర్వే చేయించారు. అక్కడ పిల్లర్సు కూడా ఉన్నాయి. మహాదేవ్‌పూర్ సమితి ప్రెసిడెంటు గారు ఆ గ్రామాలు అన్నీ మునిగిపోతాయని చెప్పి ఒక రిప్రజెంటేషను ఇచ్చారు. దానితో అది ఆపివేసారు అది మంత్రిగారికి తెలుసా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—ఏ ఏ గ్రామాలో వివరాలులేవు కాని ఆంధ్ర ఏరియాలో ఉన్న ఏరియా ఏంత సబ్ మెర్జి అవుతుందో ఉంది. సర్ అర్థర్ కాటన్ చాలా స్కీమ్సు ఆలోచన చేసారు. దానిపైన ఇన్‌వెస్టిగేట్ చేయడం, సర్వేచేయడం జరుగలేదు.

శ్రీ వంకా సత్యనారాయణ :— ఇప్పుడు గోదావరి వాటర్ డిస్‌ప్యూట్‌లో ఉంది కాబట్టి అది తేలేవరకు ఇన్‌వెస్టిగేషను చేయలేము అంటున్నారు. మనకు చాలా వాటర్ రావలసి ఉంది కాబట్టి, ఇన్ వ్యూ ఆఫ్ ది రాయలసీమ వాటర్ సప్లయి దీనిని చెక్ అప్ చేయడానికి ప్రభుత్వం సర్వే ప్రారంభిస్తారా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—దానికి సి. డబ్ల్యు. పి. సి. వారి పెర్మిషను కావాలి. సి.డబ్ల్యు.పి.సి. వాళ్ళ పెర్మిషను కొరకు ఎప్లయి చేసిన తరువాత సర్వే చేయమన్నారు. After having got all the details, then I will consider the question of detailed investigation.

PROTECTED WATER SUPPLY SCHEME FOR PITHAPURAM MUNICIPALITY

815—

*4240-(Q)Q.-Sri Y. Suryanarayana Murthy (Pithapuram):—Will the hon. Minister for Municipal Administration be pleased to state:

(a) whether it is a fact that protected drinking water supply scheme was taken up in Pithapuram Municipality in the year 1971 with L.I.C. loan of rupees twenty lakhs;

(b) if so, the stage at which it stands at present;

(c) whether the L.I.C. has been pressurising the Municipality for the payment of interest though the public could not derive any benefit from the said scheme so far;

(d) the persons responsible for the non-completion of the work; and

(e) the time by which the said scheme will be completed and water will be supplied to the public?

*The Minister For Municipal Administration (Sri Challa Subbarayudu):—(a) Yes, Sir. The Scheme is taken up in the year 1971 with the L.I.C. loan assistance of Rs. 12 lakhs only and not Rs.20 lakhs.

(b) The various works relating to the water supply scheme, such as Tube Wells, Providing connections to the Pumping main from head works to service reservoir R.C.C. elevated tank, supply order for pipes and laying of power-lines, etc. are in progress.

(c) The L.I.C. is insisting for payment of interest and instalment of principal on loans as per terms of agreement executed by the Municipality at the time of drawing the loans.

(d) There has not been administrative delay in execution of the work. The work has however, been held up for some time due to the delay in taking possession of lands owing to Court Injunctions and procurement of materials required for the scheme.

(e) By the end of March, 1975.

శ్రీ వై. సూర్యనారాయణ మూర్తి:—ఈ స్కీము మెటీరియల్ దొరకలేదని అభ్యంతరం వచ్చిందని మంత్రిగారు చెబుతున్నారు. ఈ జాప్యం జరుగుతూ ఉండగా ఎల్. ఐ. సి. నుంచి తెచ్చినటువంటి అప్పుకు వడ్డీ కట్టమని మునిసిపాలిటీపైన ఒత్తిడి ఎక్కువ అయింది. ఈ స్కీమువల్ల ప్రజలకు ఇంతవరకు ఏవిధమైనటువంటి ఉపయోగం లేదు. ఇప్పటికి పని అర్ధ భాగం కూడా చేయలేదు కాబట్టి ఎప్పటికి ఈ స్కీము పూర్తి చేస్తారు? 40 వేలమంది జనాభా నీళ్లు లేనటువంటి దుస్థితిలో ఉన్నారు. కాబట్టి మంత్రిగారు దీనిని తొందరగా పూర్తి చేయడానికి ఏమి ఏర్పాట్లు చేస్తున్నారు? దీనిని చేస్తున్నటువంటి కాంట్రాక్టరు ఎవరు?

శ్రీ చల్లా సుబ్బారాయుడు:—1975 మార్చి నాటికి పూర్తి చేస్తామని చెప్పాను. కాంట్రాక్టరు ఎవరు అనే ఇన్ఫర్మేషను నాదగ్గర లేదు. ఎల్ ఐ. సి. నుంచి లోను తీసుకున్నప్పుడు అగ్రిమెంటులో కి సంవత్సరములు అయిన తరువాత ఇంట్రెస్టు. ఇన్‌స్టాల్‌మెంటు పే చేయాలనే నిబంధన ఉన్నది. దాని ప్రకారం పనులు చేస్తున్నారు.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి:—ఈ స్కీము ఇంతవరకు ఆగడానికి కారణం ఏమిటి?

శ్రీ చల్లా సుబ్బారాయుడు: రిజర్వాయరు గురించి కావచ్చు, ట్యూబ్ వెల్సు వేయడానికి కావచ్చు కోర్టు ఇంజక్షను వల్ల హోల్డ్ అప్ అయింది. ఇప్పుడు రోడ్సు అండ్ బిల్డింగ్సువారి దగ్గరి నుంచి పైపు లైను వేయడానికి పెర్మిషను రావలసి ఉంది అది తీసుకొని 1975 మార్చి లోపల పూర్తి చేయడం జరుగుతుంది.

RECOGNITION OF PUBLIC HEALTH WORKERS AS CLASS IV EMPLOYEES IN MUNICIPALITIES

816—

* 4068 Q.—Sri P. Sanyasi Rao:—Will the hon. Minister for Municipal Administration be pleased to state :

(a) whether the Government have recognised the services of the public and non public health workers working in Municipalities as class IV employees and issued a G. O. No. 492 in 1970 accordingly;

(b) the number of Municipalities in the State which have implimented the said G. O; and

(c) the action taken against the Municipalities which have not implemented the said G. O.?

*Minister for Municipal Administration(Sri Challa Subbarayudu):—(a) No Sir, However in G.O.Ms.No.209 M.A. dt 20. 3. 1970, all the municipal councils in the State were informed that the Government have no objection to equate the Public Health & Non-Public Health Workers with Class IV employees subject to the condition that the Government would not bear any expenditure on this account either immediately or at a future date. Each municipality may resolve to do so keeping in view the above condition.

(b) As per the report of the Director of Municipal Administration no municipality has taken any action in this regard.

(c) As it is discretionary and open to the municipal council to take such action as it deems fit with reference to its financial position, the question of taking action against the municipality for non-implementation of the orders of the Government does not arise.

శ్రీ పి. సన్యాసిరావు :—ప్రభుత్వమే 4 వ తరగతి ఎంప్లాయీసుగా గుర్తిస్తామని అంగీకరించింది, అప్పుడు తమరు మంత్రిగా లేరు. చెంచురామనాయుడుగారు ఉన్నారు. ఆ రోజున జరిగిన అగ్రిమెంటులో 4వ తరగతి ఎంప్లాయీసుగా గుర్తించాలని, అది మునిసిపాలిటీలే బేర్ చేయాలని ఉంది. ఇప్పుడు తమరు లేదు, అవును అని ఎందుకు చెబుతారు ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—209 జి. ఒ. ప్రకారం అబ్జక్షను లేదని గుర్తించిన మాట వాస్తవం. మునిసిపాలిటీలకు ప్రభుత్వంనుంచి ఆర్థిక సహాయం ఉండదని చెప్పడం జరిగింది. వాళ్ల వాళ్ల పొజిషను బట్టి చేయాలని చెప్పడం జరిగింది

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—ప్రభుత్వం 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తిస్తామని అంటూ మునిసిపాలిటీలకు వచ్చినప్పటికి మీకు ఆర్థికవనరులు ఉంటే ఇచ్చుకోండని అంటే ఆర్థికవనరులు లేవనే కారణంచేత మునిసిపాలిటీలు నిరాకరించడానికి అవకాశం ఇస్తున్నారు. ఇప్పుడు డి. ఎ. పెరుగుతున్నది అంటే లోకల్ బోర్డు

ఎంప్లాయీసుకు వర్తించాలని అంటున్నారుకదా. ఫైనాన్షియల్ పొజిషను ఉందా లేదా అనేటటువంటి సమస్య ఏమిటి? అందుకని ఒకసారి గుర్తించిన తరువాత మునిసిపాలిటీలు తప్పని సరిగా ఇవ్వాలి లేకపోతే ప్రభుత్వమే వారికి సబ్సిడీ చేసి అయినా ఇవ్వాలి. కాబట్టి ప్రతివాళ్లు ఇవ్వాలని ప్రభుత్వం ఇప్పటికైనా ఇన్‌సిస్టు చేస్తుందా?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :— ఇప్పుడు సెంట్రల్ గవర్నమెంటు డి. ఏ. పెంచిన తరువాత రాష్ట్ర ప్రభుత్వము తమ ఆర్థిక పరిస్థితిని బట్టి చేస్తుంది. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వము ఏమిచేసినా, మునిసిపాలిటీలు కూడ అదేవిధంగా చేయడానికి అవకాశము ఉండదు. రాష్ట్ర ప్రభుత్వము దానికి తగినటువంటి సబ్సిడీ ఇస్తే మునిసిపాలిటీలు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. అది వాళ్ళ ఆర్థిక పరిస్థితులను బట్టి వ్యవహారము చేయవలసియుంటుంది. కనుక ఇది ఆలోచనలో ఉన్నదని మనవి చేస్తున్నాను. 9-00 a.m.

శ్రీ సి.వి కె. రావు :— అధ్యక్ష, అమ్మ తానూ పెట్టనూ పెట్టదు, అడుక్కు తిన్నివ్వదు: ఆ విధంగా, ఇప్పుడు ఏ వంద సంవత్సరాలో రెండు వందల సంవత్సరాలుగానో మునసిపాలిటీలు ఉన్నమీదట వందలకొలది ఉద్యోగుల విషయంలో వాళ్ల కంటింజెన్సీ ఎంప్లాయీస్‌కు క్లాస్ 4 ఎంప్లాయీసుకు ఉన్నటువంటి సదుపాయాలు లేనటువంటి పరిస్థితి ఉన్నది. మరి మునిసిపాలిటీలకు డబ్బు లేకుంటే వీళ్ల గతి ఏమి కావాలి? కనుక ప్రభుత్వము ఇప్పుడైనా వారి విషయం గురించి చర్య తీసుకొంటుందా వాళ్ళకు కావలసిన సదుపాయాలు కలిగించడానికి?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—మునిసిపాలిటీల ఆర్థిక పరిస్థితి బాగలేనటువంటి కారణం చేత అన్ని మునిసిపాలిటీసు ఇది ఒప్పుకోలేదు. తరువాత, జి.ఓ. నం. 492 ప్రకారం 69 లో రివిజన్ జరిగినప్పుడు "For three years 50% of these Municipalities who come forword to implement in treating the Public Health Employees as Class IV employees" . వారికి 50 పర్సెంటు కూడ ఇస్తామనే మాట చెప్పడం జరిగింది. అయితే 24 లక్షలకు మించకూడదనే నిర్బంధన ఒకటి వున్నది. దీని ప్రకారం కొన్ని మునిసిపాలిటీలలో చేస్తామన్నారు. కొన్ని మునిసిపాలిటీలలో ప్రభుత్వము ఎంహెర్‌గా ఇస్తే తప్ప చేయడానికి వీలులేదన్నారు. కనుక కొన్ని మునిసిపాలిటీలు చేసి, కొన్ని మునిసిపాలిటీలు చేయకపోయినట్లయితే చేయనిచోట్ల వారికి హార్డు బర్నింగుకు అవకాశము కలుగుతుంది అనే ఉద్దేశముతో అన్నిటికి 50 పర్సెంటు ఇచ్చినట్లయితే ఇంకా అదనంగా 15 లక్షలు అవుతాయి, అది ఇప్పుడు ఆలోచనలో ఉన్నది. How to provide 50% subsidy to all the Municipalities for three years. అది ఇప్పుడు ప్రభుత్వ కన్సిడరేషన్‌లో ఉన్నది.

శ్రీ పి. నాగేశ్వరరావు (నందిగామ) :— కేంద్ర ప్రభుత్వము ఈ తరగతులను రద్దుచేసి, గ్రూపులను నిర్ణయించినట్లు ఉన్నది. దానిని రాష్ట్ర ప్రభుత్వము కూడ ప్రవేశపెడుతుందా?

శ్రీ వి. సన్యాసిరావు :— నేను మంత్రిగారికి ఒక విజ్ఞప్తి చేయదలచుకొన్నాను. మీ పురపాలక సంఘాలు బాగా ఉండాలంటే, చెత్తా చెదారము లేకుండా

ఉండాలంటే, రోగాలు లేకుండా ఉండాలంటే, కలరా మొదలైన ఎపిడమిక్స్ ఎక్కడ కూడ లేకుండా ఉండాలంటే, ఎవరైతే ఈ వర్క్‌ర్సు ఉన్నారో వారికి కనీస సదుపాయాలు వెంటనే కలుగజేయిడానికి ఆలోచిస్తారా ; అది ఎంత కాలములో చేస్తారు ;

శ్రీ చల్లా సుబ్బారాయుడు : — ఈ ఆలోచన చేస్తున్నారు. అయితే కొన్ని మునిసిపాలిటీలు ఈరోజు ఉన్నటువంటి ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేనటువంటి పరిస్థితిలో ఉన్నాయి. టీచర్సుకు 8, 9 మాసాలనుంచి జీతాలు ఇవ్వని పరిస్థితి ఉన్నది. కనుక వాళ్ళ ఆర్థిక పరిస్థితి కొస్తా మెరుగు పరిస్తే తప్ప, 50 పర్సెంటు ఇచ్చినాకూడ వారు ఇవ్వలేనప్పుడు కష్టంగా ఉంటుంది. అది దృష్టిలో పెట్టుకొని పునరాలోచన చేయబడుతుంది.

VALUATION OF S.S.C. PAPERS BY COMPUTERS

817—

* 3751-Q.—Sarvasri D. Venkatesam and B. Basappa (Uravakonda)—Will the hon. Minister for Education be pleased to state:

(a) whether it is not a fact that the valuation of SSC papers (Answer) is done by the computers at Andhra University during 1969-70, 1970-71, 1971-72 and 1972-73;

(b) whether it is not also a fact that very bad results have crept in on account of some mistakes in the mechanical system;

(c) the total cost incurred for the above purpose;

(d) whether it is not also a fact that the said papers were retabulated at Hyderabad ; and

(e) the expenditure incurred per year for tabulation when it was done at Hyderabad in the Office of the Commissioner for Government Examinations?

The Minister For Education (Sri M. V. Krishna Rao):—(a) No Sir. Valuation of answer papers was taken up by the Examiners. However tabulation of the results on computors for S.S.C. Public Examination held in June, 1971 the work was entrusted to Computor Centre I. B. M. world Trading Corporation, Madras and for tabulation of results on computors for S. S. C. Public Examination held in April, 1972 and October 1972 the work was entrusted to Computor Centre, Andhra University.

(b) It is not correct sir.

(c) (i) S.S.C. Public Examination held in 1971-72. Rs. 3,60,489.64

(ii) S.S.C. Public Examination held in 1972-73. Rs. 3,87,400.00

(d) No retabulation was undertaken. Only in cases where the marks in certain subjects could not be supplied to the Computor in time, were tabulated in the Office of the Commissioner for Government Examinations.

(e) (i) For S.S.C. Public Examination held in 1969-70. .. Rs. 1,36,396.54

(ii) For S.S.C. Public Examination held in 1970-71. .. Rs. 1,16,900.67

శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్షా, సకాలములో మార్కులు రానటువంటి పరీక్ష పత్రములకు మాత్రము ఇక్కడ టేబ్యులేషన్ జరిగిందని, మరి ఈ కంప్యూటర్సుకు దానిని సకాలములో పంపించనందుకు ఈ ఖర్చు జరిగిందని తెలుస్తున్నది. మరి సకాలములో మార్కులు రాకపోవడానికి కారణాలు ఏమిటి ? ఎందుకు కొన్ని లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఇక్కడ హైదరాబాదులో వాటి టాబ్యులేషన్ కోసం ఖర్చుపెట్టవలసిన అవసరం ఏర్పడింది ?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :—ఇప్పుడు ఈ హెడ్ ఆఫీసు ఇక్కడ ఉన్నదండి. కాని కంప్యూటర్ ఏమో విశాఖపట్నంలో ఉండిపోయింది. కనుక అవి మళ్ళీ ఇక్కడ నుంచి అక్కడికి తీసుకుపోవడం, పంపించడం చేలే అవుతుంది. అందువల్ల కొన్ని ఇక్కడ చేయవలసిన పరిస్థితి వచ్చింది గాని అంతకంటే ఏమీలేదు.

శ్రీ డి వెంకటేశం :—ప్రభుత్వము ఇప్పుడు కంప్యూటర్ ద్వారా టేబ్యులేషన్ చేస్తున్నారు. మరి ఈ పరీక్ష పత్రాల టేబ్యులేషన్ మనము మామూలు పద్ధతిలో చేస్తే ఎంత ఖర్చు అవుతుంది. కంప్యూటర్ ద్వారా చేస్తే ఎంత ఖర్చు అవుతుందో తెలియజేస్తారా ? ఈ రెండిటికి ఎంత డిఫరెన్సు ఖర్చులో ?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :—71-72 లో కంప్యూటర్ ద్వారా చేస్తే రూ. 3,60,489.64 ఖర్చు అయిందండి. మరి 69-70 లో ఇక్కడ చేసినప్పుడు రూ 1,86,000 ఖర్చు అయిందండి.

శ్రీ డి. వెంకటేశం :—మరి కంప్యూటర్ ద్వారా మూడు లక్షల చిల్లర ఖర్చు అయితే మామూలుగా ఇక్కడ చేసినప్పుడు లక్షా చిల్లర అవుతుందని అన్నారు. ఈ విధంగా కంప్యూటర్ ద్వారా కొన్ని లక్షలు వేస్టు అవుతుందనేది ప్రభుత్వము దృష్టిలో పెట్టుకొని ఇది పరిశీలన చేస్తారా ? ఆ విధంగా ఎక్కువ ఖర్చు అయ్యేటప్పుడు మళ్ళీ ఎందుకు కంప్యూటర్ పద్ధతినే అవలంబిస్తున్నారు ?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :—ఖర్చు ఎక్కువ అయినా, ఇక్కడ మామూలుగా టేబ్యులేషన్ చేస్తే ఎక్కువమంది కావలసి యుంటుంది. స్క్రూటినీ చేయడానికి అవకాశము ఉండదు. అక్కడ కంప్యూటర్ ద్వారా చేసినప్పుడు తక్కువ మందితో చేయడానికి అవకాశము ఉంటుంది. స్క్రూటినీ మెయిన్‌టెయిన్ చేయవచ్చు. టైము కూడ అక్కడ చాలా తక్కువ పడుతుంది. ఇక్కడ టైము పడుతుంది.

శ్రీ వి. నాగేశ్వరరావు :—ఇప్పుడు ఈ ఎస్.ఎస్.సి. లో ఆసలు పరీక్ష వ్రాయనటువంటి విద్యార్థికి మార్కులు పడినాయి. వ్రాసినటువంటి విద్యార్థికి

మార్కులు పడలేదు. ఈ అవకతవకలు జరగకుండా చేయడానికి ప్రభుత్వము ఏమైనా ఆలోచిస్తున్నదా ? ఈ సంవత్సరము కూడ ఆవిధంగా జరిగింది

శ్రీ ఎం. వి. కృష్ణారావు:—అక్కడ ఏమైనా పొరబాట్లు జరిగితే సరిదిద్దుతారు. మళ్లీ వెరిఫై చేస్తాము. సరిదిద్దుతాము అట్లాంటివి.

REDUCTION IN THE AMOUNT OF NATIONAL LOAN SCHOLARSHIP

818—

*4159 Q.-Sri D. Krishna Reddy (Narasaraopeta):—Will the hon. Minister for Education be pleased to state:

(a) whether it is a fact that the Central Government has reduced the amount which is given to State Government towards National Loan Scholarship for academic year 1973-74;

(b) if so, by how much; and

(c) the reasons for said reduction?

Sri M.V. Krishna Rao:-(a) Yes Sir.

(b) The amount sanctioned towards the disbursement of National Loan Scholarships both fresh and renewals has been reduced from Rs. 40,58,000 in the year 1972-73 to Rs. 31,60,000 during the year 1973-74.

(c) The Government of India have stated that due to financial stringency the loan scholarships in all the States and Union Teritories have been reduced.

శ్రీ డి. వెంకటేశం —డ్యూ టు ఫైనాన్షియల్ స్ట్రింజెన్సీ ఈ అమవుంట్ తగ్గించబడిందన్నారు. ఒక ప్రక్కనేమో ఎడ్యుకేషన్ డెవలప్ చేయాలంటూ, మరొక ప్రక్క విద్యార్థులకు ఇవ్వబడేటటువంటి ఈ నేషనల్ స్కాలర్‌షిప్పు తగ్గించడంవల్ల విద్యార్థులకు చాలా అన్యాయం జరుగుతుంది. కనుక దీన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి దీనిని పెంచేటట్లు మార్గాలను అన్వేషిస్తారా ?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :—మేము మళ్లీ సెంట్రల్ గవర్నమెంటును కోరడం జరుగుతున్నది.

GRANTS TO JUNIOR COLLEGES IN ANDHRA AREA TOWARDS HALF-FEE CONCESSIONS

819—

9-30 a.m.

*4160 Q—Sri D. Krishna Reddy:— Will the hon. Minister for Education be pleased to state:

(a) whether it is a fact that the State Government have not given the grants to the Junior Colleges in Andhra area towards the half-fee concessions to the students for the academic year 1972-73; and

(b) if so, the reasons therefor?

రాష్ట్రంలోనున్న సిమెంటు కొరత దృష్ట్యా నూతనంగా సిమ్మెంటు ఫ్యాక్టరీలను నెలకొల్పుటకు తగుచర్యలు తీసుకోనందులకు, ప్రస్తుతమున్న సిమెంటు ఫాక్టరీలలో కొన్ని వాటి శక్తికి తగిన ఉత్పత్తిని చేయకపోయినప్పటికి తగుచర్యలు తీసుకోనందులకు.

To reduce the allotment of Rs. 4,35,86,000 for Industries by Rs. 100

*See appendix for the Explanatory Notes furnished to the House by the Ministers

విశాఖపట్టణం పరిసరములో నూతనంగా స్థాపించుచున్న పరిశ్రమలకు అవసరమైన స్థలాలను రైతుల వద్దనుండి సేకరించిన ఫలితంగా భూములు కోల్పోయి నిరుద్యోగులైన రైతాంగానికి ఆయా పరిశ్రమల్లో ఉద్యోగాలిచ్చు సందర్భంలో ప్రాధాన్యం యివ్వనందుకు, లేదా యితర జీవనోపాధి సౌకర్యాలు కల్పించనందులకు.

To reduce the allotment of Rs. 4,35,86,000 for Industries by Rs. 100

పొగాకుకు ఉత్పత్తికి పొగాకు పరిశ్రమకు కేంద్రమైన గుంటూరులో సిగరెట్ ఫ్యాక్టరీ నిర్మాణానికి యింతవరకు ప్రభుత్వం పూనుకోనందులకు.

To reduce the allotment of Rs. 4,35,86,000 for Industries by Rs. 100

ఖాదీబోర్డువంటి శుద్ధదండుగ సంస్థలను రద్దుచేసి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా తగుచర్యలు తీసుకోనందులకు, దుర్వినియోగం జరిగినట్లు రుజువుకాబడిన వారిపై తగు చర్యలు తీసుకొనుట కాని నష్టాన్ని వారినుండి రాబట్టుటకు ఎన్నో సంవత్సరాలు గడిచినా తగు చర్యలు తీసుకోనందులకు.

To reduce the allotment of Rs. 4,3 ,86,000 for Industries by Rs. 100

మంది ముందుకు వస్తున్నప్పటికి, వారికి సకాలంలో చిన్నతరహా పరిశ్రమలను స్థాపించుటకు అనేక లైసెన్సులు మంజూరు చేయుటకు, అవసరమైన విద్యుచ్ఛక్తి సరఫరా చేయుటకు, ప్రభుత్వ నిధులనుండి, బ్యాంకుల నుండి ఋణ సౌకర్యములు కల్గించుటకు ప్రభుత్వం పూనుకోనందులకు.

To reduce the allotment of Rs. 4,35,86,000 for Industries by Rs. 100

రాష్ట్రంలోని ప్రయివేటు పంచదార ఫ్యాక్టరీలన్నింటిని జాతీయం చేయనందులకు, రాష్ట్రంలో పంచదార కొరత దృష్ట్యా నూతనంగా మరికొన్ని పంచదార ఫ్యాక్టరీలు త్వరిత గతిని నిర్మాణానికి పూనుకోనందులకు, చెరకు ఉత్పత్తి చార్లకు గిట్టుబాటు రేటు నిర్ణయించి అమలు పర్చేందుకు, ప్రయివేటు పంచదార ఫ్యాక్టరీల యజమానులు సాగిస్తున్న బ్లాకు మార్కెటును అరికట్టుటకు పూనుకోనందులకు గుంటూరు జిల్లా గురజాలలో సహకార రంగంలో పంచదార ఫ్యాక్టరీ నిర్మాణానికి మేరుధనం పనులు అయినప్పటికి యింతవరకు నిర్మాణం ప్రారంభించనందులకు.

To reduce the allotment of Rs. 4,35,86,000 for Indusries by Rs. 100

ప్రభుత్వ అధీనంలోనున్న పరిశ్రమలను సమర్థవంతంగా నడిపించుటకు పూనుకోనందులకు, పారిశ్రామికంగా వెనుకబడి వున్న మన రాష్ట్రంలో నూతన పరిశ్రమలను స్థాపించుట ద్వారా పారిశ్రామిక అభివృద్ధికి పూనుకోనందులకు.

Sri Md. Rajab Ali :—Sir, I beg to move :

To reduce the allotment of Rs. 4,35,86,000 for Industrties by Rs. 100

పారిశ్రామికంగా వెనుకబడిన దేవరకొండ తాలూకాలో క్యాప్టర్ ప్లాంటు నిర్మాణంలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా.

Sri S. Papi Reddy :—Sir, I beg to move :

To reduce the allotment of Rs. 4,35,86,000 for Industries by Rs. 100

To protest against the policies of the Government in not developing industries in Industrial Backward areas.

Sri N. Venkata Ratnam :—Sir, I beg to move ;

To reduce the allotment of Rs. 4,35,86,000 for Industries by Rs. 100

For failure to encourage industries in Coastal area.

Sri P. Janardhan Reddy ;—Sir, I beg to move ;

To reduce the allotment of Rs. 4,35,86,000 for Industries by Rs. 100

Establishment of Industries.

DEMAND No. XLII-VILLAGE AND SMALL INDUSTRIES
Rs. 2,00,79,000

Sri N. Venkata Ratnam :—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,00,79,000 for Village and Small Industries by Rs. 500

For failure to check misuse of permits of imported commodities,

Sri P. Janardhan Reddy :—Sir, I beg to move :

To reduce the allotment of Rs. 2,00,79,000 for Village and Small Industries by Rs. 100

Working of Small Scale Industrial Development Corporation.

DEMAND NO XLIII-MINES AND MINERALS-Rs. 1,62,18,000

Sri Syed Hasan :—Sir, I beg to move ;

To reduce the allotment of Rs. 1,62,18,000 for Mines and Minerals by Rs. 100

To discuss the working of the Mines aud Minerals Directorate, in the light of large scale corruption of its present director.

Sri P. Janardhan Reddy :—Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,62,18,000 for Mines and Minerals by Rs. 100

Working of Mining Corporation.

Mr. Speaker:—Cut motions moved:

10.40 a.m. (శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, ఇండస్ట్రీస్ డిమాండ్‌మీద మాట్లాడే ముందు మన రాష్ట్రంయొక్క పారిశ్రామిక అభివృద్ధి గురించి చాలా సూచనలు

చాలా రోజులనుండి చేయడం జరుగుతున్నదని చెబుతున్నాను. మంత్రిగారు ఇచ్చిన నోటులో మన ఆంధ్రదేశం యొక్క పారిశ్రామికాభివృద్ధి చాలా వెనుక బడి వుందని, దానివల్ల ఎంప్లాయిమెంట్ పొటెన్షియాలిటి లేకుండా వుంటున్నదని ఇది మొత్తం రాష్ట్రాభివృద్ధికి చాలా ముఖ్యమైన విషయమని అంగీకరించారు. 1963 నుండి పీస్‌మీల్‌గా సర్వే చేయడం కంటే మన రాష్ట్రంలో వుండే భూ గర్భ సంపదను, ఖనిజ సంపదలను, ఇతర వనరులను వీటన్నింటిని ఎనెస్ చేసుకొని మనకు కావలసిన ప్లాను తయారు చేసుకొనటానికి తర్వాగా జియలాజికల్ సర్వే జరిపించాలని మేము సూచించాము, ఎక్కడైనా మినరల్స్ వున్నాయంటే కేంద్ర జియలాజికల్ సర్వే డిపార్టుమెంటును పిలిపించి చేయించడం తప్ప మనకు మనం సర్వే జరిపించడం జరగలేదు చానిని దేశ్ చేసుకొని మనము ఒక మాస్టర్ ప్లాన్ తయారు చేసుకోవడం చాలా అవసరం. మన ఎకనమిక్ డెవ లప్‌మెంట్‌కు అది చాలా అవసరం, ఒకసారి సర్వే జరిపి, మాస్టర్‌ప్లాన్ తయారు చేసుకొని ప్రయారిటి నిర్ణయించుకొన్న తరువాత ఫాలో అప్ యాక్షన్ కొరకు ఒక ఎక్స్‌పర్ట్ బాడి మన స్టేటులో పెట్టటం చాలా అవసరం, ఇలాంటి సూచన మేము 15 సంవత్సరాలనుండి చేస్తున్నాము కాని గవర్నమెంటు పట్టించుకోలేదు.

పారిశ్రామికాభివృద్ధి మనం ఐదారు ఇన్‌స్టిట్యూషన్స్ నడుపుతున్నాము, ఎ.పి.ఐ.డి.సి. ఎ.పి. ఎన్.ఎఫ్.సి. ఎ.పి.ఎన్.ఐ.సి. ఎ.పి.ఐ.ఐ.సి, కొత్తగా ఏర్పాటు చేసిన లెదర్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఇలా చాలా పెట్టినప్పుడు ఓవర్‌లాపింగ్ లేకుండా కో ఆర్డినేట్ చేయడం చాలా అవసరం. మరొక విషయం వుంది. మన రాష్ట్రంలోని ఖనిజాలను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తు న్నాము. ఫ్యూచర్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటుకు పనికివచ్చే ఖనిజాలు ఇతర దేశాలకు పోతున్నాయి. వాటిని రిజర్వ్ చేసుకోవడం అవసరం. మేము వీటి గురించి 15 సంవత్సరాలనుండి చెబుతున్నా గవర్నమెంటు సరైన పద్ధతిలో ఆలో చించి స్టెప్స్ తీసుకొన్నట్లు కన్పించడంలేదు. ఒక ప్రాజెక్టు క్లియర్ చేయాలనుకుంటే ముందు మనం బ్లూ ప్రింట్ సిద్ధంగా వుంచుకోవాలి. అవి మన దగ్గర సిద్ధంగా లేకపోవడంచేత ఇతర రాష్ట్రాలకు పోతున్నాయి. ఒక ప్రాజెక్టు వస్తుంది అను కొన్న తరువాత ఇన్వెస్టిగేట్ చేయించి, స్పెషల్ ఆఫీసర్‌నువేసి, రిపోర్టు తెప్పించ టానికి ప్రయత్నిస్తున్నాము. స్టీల్ ప్లాంటు విషయంలో అదే జరిగింది హెవీ ఎలక్ట్రికల్ ప్లాంటు విషయం వచ్చినప్పుడు మనపద్ద ఫాలో అప్ యాక్షన్ లేకపోవడంవల్ల మనకు కొంత భాగమే రావడం జరిగింది. అలాగే మెరయిన్ డిజిల్ ఇంజన్ వస్తుందనుకుంటే అది సౌత్‌కు పోయింది. స్టీల్‌ప్లాంట్ పూర్తిగా మనకు రాలేదు. దానిని డివైడ్ చేసి మూడునాలుగు మూడు పడేశారు. న్యూక్లియర్ పవరు ప్లేషను మొదట సోమశిల వద్ద వస్తుందన్నారు, ఆ ప్రపోజలు 10.50 a.m.
సౌత్‌కు పోయింది. మళ్లీ యిప్పుడు నాగార్జునసాగరు వద్ద వస్తుంది అనుకుంటు న్నారు, అలాగే రైల్వే ఎలక్ట్రికల్ సిగ్నల్ ప్రాజక్టు వస్తుంది అనుకున్నారు, స్కూల్ కారు ప్రాజక్టు మీద మన క్లెం పెట్టి వున్నాము, రిజిడ్ సిమెంటు పైప్స్ ఫ్యాక్టరీ గురించి అనుకున్నాము, అవి అన్ని ఏమి అయినాయి? ఫాలో అప్ యాక్షన్ ఎక్కడ వుంది, సెంట్రల్ గవర్నమెంటుతో నెగోసియేషన్స్ జరుపుతున్నారా తెలియదు, స్టీల్ ప్లాంటు ఎగ్జిక్యూషన్‌లో కూడా స్థలం సేకరించాము కృతకృత్యులమయ్యా

మంటున్నారు, దానిలో కూడా యింకా డిస్ప్యూట్స్ కాంపెన్సేషన్ అవి ఆన్సీవున్నవి. డీటేల్ ప్రాజక్టు రిపోర్టు రావాలంటే 18 మాసాలు పడుతుంది, కన్‌స్ట్రక్షన్ ఎప్పుడో 86 కు అవుతుందని చెప్పారు, ఆంధ్రి దేశములో ఒకే ఒక ఫ్యాక్టరీ 1964 లో యిక్కడ ఏకీగ్రీవంగా తీర్మానము పాసు చేస్తే, తరువాత పెద్ద ఆందోళన వచ్చిన తరువాత వచ్చినటువంటి ప్లాంటు స్టేజి యిప్పుడు ఏమిటంటే ఎక్స్‌పాయిరింగ్ దిసైట్ ఫర్ ది ప్లాంటు అది 86 లో ఆవుతుందో 95 లో అవుతుందో యింకా దూరము పోతుందో తెలియదు. అర్థము కాని పరిస్థితి వున్నది. స్పీడప్ చేయాలి సెంట్రల్ గవర్నమెంటుతో ఫాలోఅప్ యాక్షన్ తీసుకోడానికి మెకానిజమును గేరప్ చేయాలి. కాపర్ మైన్స్‌ను అగ్నిగుండాలలో జేకప్ చేశారు. వాటరు లేదు. కోటి రూపాయలు యిస్తామన్నారు మనము వాటరు యివ్వకపోతే ఆ ప్రాజక్టు త్వరగా కమిషనింగ్‌లోకి రాదు. ఫండ్సును డైవర్టు చేసే ప్రమాదం వుంది. రాజస్తాన్‌కు 500టన్నుల నుండి 100 టన్నులకు దించారు ఇలా ఎందుకు జరుగుతున్నది? ఎక్కడ పొరపాటు వుందో పరిశీలించకుండా గాలిలో వెళ్లడం మంచిది గాదు. నైలాన్ ఫిల్‌మెంటు ఫ్యాక్టరీ రాయల్సీమలో పైర్సు ఫ్యాక్టరీ మంగళగిరిలో ఫారిన్ కొలాబ్రేషన్‌తో ఒక అగ్రిమెంటుకు వస్తే అక్కడ పార్టనర్ ఎ వి రెడ్డి గారు వుండరని అనుమానంగా వుంది ప్రభుత్వమే జేకప్ చేసి ఆర్ టి సి తోడు చేసుకొని పబ్లిక్ సెక్టరులో పెట్టాలని కొత్త ఆలోచన వచ్చింది ఏదైనా క్విక్‌గా డిస్పోజల్ చేయవలసిన ఆవసరము వుంది ఫాలోఅప్ యాక్షన్ వుండాలి. పోతే పెట్రోకెమికల్ కాంప్లెక్స్ గురించి ఎందుకు ప్రయత్నం చేయకూడదు? విశాఖపట్టణము పద్ద రిఫైనరీ వుంది పోర్టు వుంది ఇతర యిండస్ట్రీస్ వున్నాయి అది వస్తే ఎంప్లాయిమెంటు పొటెన్సియల్ పెరుగుతుంది స్టేటు ఎకానమీ పెరుగుతుంది యాన్సిలియరీ యిండస్ట్రీస్‌కు స్కోప్ ఎస్తుంది. దాని గురించి స్టడీచేసి ఏ రకంగా ముందుకుపోతే బాగుంటుందో ఆలోచించి బ్లూ ప్రింటు తయారుచేసి సెంట్రల్ గవర్నమెంటు ముందుకు తీసుకువెళ్ళి చేయాలి. పోతే మేనేజ్‌మెంటు ఆఫ్ పబ్లిక్ సెక్టారు యిండస్ట్రీస్ గురించి చెప్పారు. సరైన ఆఫీసర్లు వుంటే పద్ధతిగా నడుస్తాయి. పబ్లిక్ సెక్టారు అంటే హేళన కలిగే విధంగా వుండకూడదు. రిపబ్లిక్ ఫోర్జ్ లాసెస్‌లో రన్ అయింది, యిప్పుడు ప్రొడక్షన్ పెరిగింది. 45 లక్షల రూపాయల లాభము వచ్చే పద్ధతిలో వుంది అన్నారు. దేనిని అయినా ప్రాపర్ పెర్‌స్పెక్టివ్‌లో చూడాలి. బోధన్ షుగర్ ఫ్యాక్టరీలో కోటి 50 లక్షలు నష్టం ఎందుకు వచ్చింది? అక్కడ ప్రాజక్టులో సిల్ట్ తీయనందున్నల్ల వాటర్ లేక షుగర్ కేన్ పండించకపోతే మూడు ఏండ్లలో అది మూత పడవలసిన పరిస్థితి వచ్చింది. దానివల్ల అనెంప్లాయిమెంటు పెరుగుతుంది. పబ్లిక్ సెక్టారు ఇండస్ట్రీలో నష్టము వస్తున్నది. షుగర్‌కేన్ గ్రోయర్స్ నష్టపడుతున్నారు. స్టేటు ఎకానమీ నష్టపడుతున్నది. దాని ప్రాఫిట్స్‌నుండి మహబూబ్‌నగరు, మిర్యాల గూడలలో ఫ్యాక్టరీస్ కట్టడానికి వీలుండెను వెనుకటి ప్రాఫిట్స్‌ను యీ లాసెస్ రైటాఫ్ చేస్తున్నది అవసరమైతే ప్రభుత్వమే దానిలో వచ్చే నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని ఆ ప్రాజక్టుకొరకు డబ్బు యివ్వవచ్చు. ఆ ఫ్యాక్టరీనుండి కొంత కంటిన్యూయేషన్ తీసుకున్నా అభ్యంతరంలేదు. మూడున్నర కోట్లు ఖర్చుపెట్టి వుంటే యీ నష్టం వచ్చేదిగాదు. పెట్టకపోవడమువల్ల రైతాంగానికి కోట్ల రూపాయల నష్టం వచ్చింది. షుగర్ ఫ్యాక్టరీకి కోటిన్నర నష్టం వచ్చింది. ముందు జాగ్రత్త తీసుకొని

దూరదృష్టితో పనులు చేయకపోవడమువల్ల నష్టము వస్తున్నది. అందుకు తగినటు వంటి మెషనరీ స్టేటు లెవల్‌లో వుండాలని చెబుతున్నాను. పోతే లైసెన్సెస్ ఇస్యూ చేసేప్పుడు పొలిటికల్ యిన్‌ఫ్లుయెన్సెస్ పనిచేస్తున్నాయి. లైసెన్సులు తీసుకొని అమ్ముకునేవారు వుంటున్నారు; డబ్బులు చేసుకోవచ్చని. ఎలక్షన్ ఫండు కంట్రిబ్యూషన్స్ యిస్తుండవచ్చు. షెక్స్‌పైల్స్‌కు చెందిన 18 లైసెన్సెస్ ల్యాప్స్ అయినవి 60 నుండి లెక్క వేసుకుంటే, అందుకని చాలా జాగ్రత్తగా లైసెన్సెస్ యిచ్చేప్పుడు సరైన పార్టీ బోనా కాదా యింప్లిమెంటు చేస్తాడా లేదా అనేది చూడాలి బేరాలు చేసుకుంటే వెంటనే మార్చడానికి ముందు జాగ్రత్తగా ప్రొసెస్ చేయాలి. ల్యాప్సెస్ కాకుండా చూడాలి ఇచ్చినటువంటి లైసెన్సెస్ ఉపయోగపడకపోతే ఇప్పటికే చాలా వెనుకబడి వున్నాము ఇంకా వెనుకబడిపోతాము మన రాష్ట్రములో అగ్రో-బేస్డు ఇండస్ట్రీస్ గురించి చాలా జాగ్రత్తగా ప్రభుత్వము పరిశీలించాలి. ప్రాజక్టు ఏరియాస్‌లో కాటన్ ఎక్కువగా ఉత్పత్తి చేస్తున్నారు షుగర్ కేన్ ఉత్పత్తి చేయడానికి అవకాశం వుంది. టుబాకో మనకు వుంది ఇతర ఏరియాలలో రెడ్ సాయిల్‌లో పండించే అవకాశం వుంది. గ్రౌండునట్ ఎక్కువగా వుంది. సిమెంటుకు కావలసిన రాయి వుంది ఫర్టిలైజర్సు కాన్సియస్‌లెస్ రైతులు వున్నారు, యి పోర్టు చేసుకున్నా చాలినంత రావడములేదు. ప్రొడక్షన్ దెబ్బతింటున్నది. ఈ ఫ్యాక్టరీలు పెట్టడానికి అవకాశం వుంది. వీవర్సు వున్నారు, నూలు కావాలి. షెక్స్‌పైలు మిల్స్ నుండి వస్తుంది, డైస్ అండ్ కెమికల్స్ యిండస్ట్రీ పెడితే మనకు మార్కెటు వుంది ఇదివరకు సూచనలు ఎచ్చినవి దాని గురించి ప్రయత్నించారా? మన కాటన్ కోయంబత్తూరుకు వెళ్ళి అక్కడ షెక్స్‌పైలు మిల్స్‌లో యారన్‌గా తయారు అయి మనకు వస్తే నాలుగున్నర లక్షల వీవర్సుకు సప్లయి చేయాలి, లేకపోతే ఆహామ్మదాబాదు పోవాలి. సెంట్రలు గవర్నమెంటుతో నెగోషియేట్ చేసి వత్తిడితెచ్చి కేంద్రం యిక్కడ యారన్ సప్లయి చేసే విధంగా సక్రమమైన పద్ధతిలో డిస్ట్రిబ్యూషన్ జరిగే విధంగా ఏర్పాటు చేయకపోతే వీవర్సులో అనెంప్లాయిమెంటు వస్తుంది కాటన్ గ్రోయర్స్‌కు ఫిక్స్‌డ్ రేటు-వేరియేషన్ లేకుండా వుండే దుకు, 2,500 లూమ్స్ వున్న ఫ్యాక్టరీ పెట్టాలని ఎందుకు ప్రయత్నం చేయరు? వేయి మందికి ఎంప్లాయిమెంటు వస్తుంది. టుబాకో వుంది, సిగరేట్ ఫ్యాక్టరీ మదరాసులో ఈసు ఇండియా కంపెనీకి యిచ్చారు, యిక్కడ యెందుకు కట్టరు? గ్రౌండునట్ మీద సోప్ తయారు చేయడానికి ఎందుకు ప్రయత్నించరు? షుగర్ కేన్ బాగా వండించి షుగర్ మిల్స్ పెట్టాలంటే డబ్బు లేదని బాధపడనక్కరలేదు. ఈ అసెంబ్లీలో ఏకగ్రీవంగా నాన్ అఫిషియల్ తీర్మానము పెట్టి పాసు చేశాము ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీస్ తీసుకోవాలని. 9 షుగరు ఫ్యాక్టరీస్ వున్నవి ప్రైవేటు సెక్టారులో కనీసం పది కోట్ల లాభాలు ఆర్జిస్తున్నాయి. సగము బ్లాకు మనీలోకి పోతున్నది, సగం స్పెక్యులేషన్‌లోకి పోతున్నది. అవి స్వాధీనము చేసుకుంటే వాటి ప్రాఫిట్స్‌తో కొత్త ఫ్యాక్టరీస్ కట్టి షుగరు ప్రొడక్షన్ ఎక్కువ చేయడానికి అవకాశం వుంది. ఎంప్లాయిమెంటు పెరుగుతుంది, ఒక్కొక్క ఫ్యాక్టరీలో క్రషింగ్ కెపాసిటినిబట్టి, కొత్త పెద్ద ఫ్యాక్టరీ అయితే 1400 మందిదాకా ఎంప్లాయిమెంటు దొరికే అవకాశం వుంది. అలా చేయడానికి ప్రయత్నం చేయాలి. సిమెంటు, ఫర్టిలైజర్సు ఫ్యాక్టరీలకు అవకాశాలు వున్నాయి. వీవర్సుకొరకు డైస్ అండ్ కెమికల్స్ తయారుచేసే ఫ్యాక్టరీ

11-00 a. m. కట్టడానికి అవకాశంవుంది. ఇంకొక విషయం జాగ్రత్తగా చూడాలి. ఇప్పుడు బిర్లావారికి లోను ఇచ్చారు .మన ప్రభుత్వ ఆస్థికంటె రెండింతలు ఎక్కువ ఆస్థి ఉందివారికి. వారికి లోను ఇచ్చారు. అది వసూలు చేయలేకపోతున్నారు. అలాంటివారికి లోను ఇవ్వకుండా జాగ్రత్తపడాలి. ఇన్‌స్టిట్యూషనల్ ఫైనాన్సు కాని బాంక్సు నుంచికాని లోను ఆటువంటివారికి ఇవ్వకుండా రిస్ట్రిక్షను పెట్టి చిన్న ఇండస్ట్రీస్‌కు సహాయపడితే ఉపయోగంగా ఉంటుంది. అంతేకాకుండా వారికి రా మెటీరియల్ చాలా చీప్‌గా ఇస్తున్నారు. 5 రూపాయలకు ఇస్తున్నారు. అది 60 రూపాయలు చేయాలి. ఆల్‌కహాలు ఎంతో దుర్వినియోగం చేస్తున్నారు. అలాగ కాకుండా సమగ్రంగా చూచి ప్రాఫిట్ మన రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాలి. స్మాల్ స్కేలు ఇండస్ట్రీలకు కోటాలు సమగ్రంగా ఇచ్చేట్లుగా చూడాలి. ఇండస్ట్రీస్‌లో ఉత్పత్తి దెబ్బతినకుండా చూడాలి. తరువాత మనకు మంగళగిరిలో ఒక రోలింగు మిల్లు ఉంది. వారికి మూడు లక్షల రూపాయలు ఇచ్చారు. వారికి సంవత్సరానికి ఆరు లక్షల టన్నుల స్క్రాప్ కావాలి. యీనాడు 30 టన్నులు ఆరు మాసాలకు ఇస్తున్నారు. అది రెండు రోజులకు కూడా సరిపోదు. దానికి లైసెన్సు ఇచ్చిన తరువాత అది ఎలాగ రన్ అవుతున్నదో చూడాలి. ఇండస్ట్రీస్‌కు అవసరమయిన చోట్ల చాలినంత కోటా గవర్నమెంట్ చేయాలి. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌కు రా మెటీరియల్ పవరు సప్లయి చేయడానికి ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు జాగ్రత్తగా చూడాలి తరువాత హోండ్‌లూం ఇండస్ట్రీస్‌కు ఇచ్చే రిబేట్ బోగస్ అన్నారు ముఖ్యమంత్రిగారు. వృధా అవుతోందన్నారు. రిబేట్ ఇవ్వడానికి ప్లాను ఉంది అంటున్నారు అసలు యీ రిబేట్ ఇవ్వవద్దు. అంతకంటె డైరక్టుగా హోండ్‌లూం వీవర్సుకు యారన్ ఇవ్వాలి. వారికి మినిమం వేజెస్ ఆక్టు ఇంప్లిమెంటు చేయాలి వారు ఉత్పత్తి చేసిన బట్టను అవసరమయితే ప్రభుత్వమే కొని మార్కెటులో డిమాండు ఉన్నప్పుడు అమ్మే అవకాశాలు కల్పించాలి. ఆ ఫెసిలిటీ వారికి ఇవ్వాలి. తరువాత సప్లయి ఆఫ్ డైస్ అండ్ కెమికల్స్ విషయంలో బ్లాకు మార్కెటు ఉండకుండా చూడాలి తరువాత అభిరాం టెక్స్‌టయిల్సు మిల్లు ఉంది. దానికి 10 వేల లూమ్సు ఉన్నాయి అందులో నాలుగయిదు వందలమంది వర్కర్సు ఉండాలి. కాని 130 మంది మాత్రం ఉన్నారు. వారికి ఓవర్ టైము ఇవ్వడంలేదు. ఏమంటె ఇప్పుడు అది లాకౌట్ చేశారు. వారు ప్రభుత్వంవారు పిలిస్తే రారు. మద్రాసు నుంచి వచ్చారు వీవింగుకు రోలింగుకు ఒక ఫ్యాక్టరి నూలుకు ఒక ఫ్యాక్టరి ఉంది. రెంటిని రెండు కంపెనీలుకు ఇచ్చారు. ప్రభుత్వంవారు యీ రెంటిని రిజిస్టరు చేశారు ప్రభుత్వం వెంటనే వాటిని స్వాధీనపరచుకోవాలి వాటికి ప్రాఫిట్సు వస్తున్నాయి. ఆవి ప్రభుత్వం చెకప్ చేయాలి.

తరువాత ఖాది బోర్డు సంగతి. ఇది ఒక రిజర్వు బర్డుగా ఉంది. డిసెపాయింటెడ్ కాండిడేట్సుకు రిజర్వు బర్డుగా ఉంది. ఎవరు చయిర్‌మన్‌గా ఉన్నప్పటికి ప్రతివారి పిరియడులోనూ డబ్బు తింటున్నారనేది అందరకూ తెలుసు వారియడల ప్రభుత్వం ఎందుకు ప్రేమాభిమానాలు చూపిస్తున్నారో తెలియదు Except for some extraneous reasons - the funds allotted must be utilised for some Industries. ఆ పని చేయడంలేదు. వెంటనే ఆ విధంగా

చేయాలి. తరువాత టెక్నికల్ ఎడ్యుకేషనుకు ఇండస్ట్రీస్ డిపార్టుమెంటుకు కో-ఆర్డినేషను ఉండాలి. టెక్నికల్ ట్రయినింగు అయిన తరువాత తిరిగి ప్రాక్టికల్ ట్రయినింగు కావాలనే సిస్టము ఉండకుండా చూడాలి. మనకు రిసోర్సెస్ చాలా ఉన్నాయి. దండగమాలిన వాటిని ఎంకరేజ్ చేయవద్దు. ఐస్ ఫ్యాక్టరి ఒకటి నాగార్జునసాగరులో ఉంది. అది లాస్‌లో ఉంది. ఎంప్లాయిమెంట్ పొటన్‌షియాలిటి బాగా ఉంటె డబ్బు ఇన్‌వెస్టు చేయాలి. అన్ని కాపిటల్ సోర్సెస్‌ను పూల్ చేసి టాక్సు ఎవేసన్‌ను అరికట్టాలి. ఇప్పుడు టాక్సు ఎవేసను ఒక ఫైను ఆర్టుగా తయారయింది. వారికి రెండేసి అకౌంట్సు ఉంటున్నాయి. బ్లాకు మార్కెటు మొబిలైజు అయింది వారు స్పెక్యులేట్ చేయడానికి అవకాశం ఉండకుండా చూడాలి. యీ బ్లాక్ మనిని బయటకు లాగాలి. ఆ డబ్బును వారిని ఇండస్ట్రీస్ పయిన పెట్టమనవచ్చు అప్పుగా తీసుకుని వడ్డి ఇవ్వవచ్చు. వారంతా ధాన్యం కళ్లాలలో కొని తరువాత ధర పెంచుతారు. ఆ డబ్బును బయటకు లాగి ఇండస్ట్రీలో పెట్టించాలి. లేకపోతే కో-ఆపరేటివ్ సెక్టారులో ఏదయినా ఇండస్ట్రీ ప్రారంభించమనవచ్చు.

తరువాత మన రాష్ట్రంలో ఫెర్టిలైజరు ఫ్యాక్టరీకి ఒక కేంద్రం ఉండాలి. ఎరువుల కన్‌సంప్షను మనకు ఎక్కువగా ఉంది. తరువాత మనము పవరు ఒక బేసిక్‌గా ఇండస్ట్రీకి తీసుకోవాలి. మనకు కోల్ బాగా ఉంది. కాబట్టి ప్రభుత్వం ఇండస్ట్రీస్ డెవలప్ చేయడానికి పవరు సప్లయి డెవలప్ చేయడానికి ప్రయత్నం చేయాలని అందుకు విజిలెంట్ ఆక్షను తీసుకోవాలని కోరుతున్నాను.

11.10 a.m.

شری مسعود احمد - (عادل آباد) - جناب صدر - وزیر متعلقہ نے صنعتی ترقی کے تعلق سے جو موازنہ پیش کیا ہے اس کی تائید کرتے ہوئے چند چیزیں آپکی وساطت سے حکومت کے گوش گزار کرنا چاہتا ہوں - جیسا کہ نوٹ میں کہا گیا ہے - صنعتی ترقی معاشی جمود کو دور کرنے اور روزگار کے زیادہ سے زیادہ مواقع فراہم کرنے کے لئے ہمارے اسٹیٹ کو صنعتی طور پر خود مکتفی بنانا بہت ضروری ہے اس موقع پر میں ایک بات یہ کہونگا کہ ملک میں ہمارے اسٹیٹ میں جب کبھی بھی ایجیٹیشن آتے ہیں وہ معاشی بیچینی کا نتیجہ ہے - لوگوں نے اور خاص طور پر بیروزگار لوگوں نے اس سے فائدہ اٹھا کر ایجیٹیشن چلائے - یہی وجہ ہے کہ خود مرکزی حکومت - پلاننگ کمیشن اور اسٹیٹ گورنمنٹ نے یہ غور کیا کہ ملک میں پسماندہ علاقے جہاں پر روزگار کے زیادہ تر مواقع نہیں ہیں وہاں زیادہ سے زیادہ صنعتیں قائم کرنے کی کوشش کیجائے - اس لئے مرکزی حکومت نے پسماندہ علاقوں کی ایک فہرست جاری کی اور ان علاقوں میں صنعتوں کے قیام میں سہولت پیدا کرنے کے لئے صنعت کاروں کو پندرہ فیصد سرمایہ بنکوں کی جانب سے بطور قرض دیا جاتا ہے - لیکن بد قسمتی کہئے یا حسابات کا الٹ پھیر کہئے تلنگانہ علاقہ میں سب سے زیادہ پسماندہ علاقہ جہاں سے میں آتا ہوں اسکو اس فہرست میں شامل نہیں کیا گیا - یہ صحیح ہے کہ ہمارے پاس سرسلک اور منچریال میں سمنٹ کے کارخانہ ہیں - لیکن ضلع کے مشرقی حصہ میں کارخانے نہیں ہیں - اگر اس ضلع کا سروے کیا جائے تو نہ صرف تلنگانہ بلکہ پورے جنوب میں ضلع عادل آباد مینچسٹر

بن سکتا ھے۔ سروے کروانے پر پتہ چلے گا کہ یہاں نہ صرف مینگنیز بلکہ عادل آباد کے مغربی حصہ میں سمنٹ کا پتھر بھی نکل سکتا ھے۔ یہی وجہ ھے کہ مرکزی حکومت نے یہاں ایک سمنٹ پلانٹ کے قیام سے اتفاق کیا ھے۔ لیکن پھر بھی مجھے یہ کہتے ہوئے افسوس ہوتا ھے کہ اب تک لینڈ ایکویزیشن کے تعلق سے کارروائی کا آغاز نہیں کیا گیا ھے۔ پبلک سکٹر میں جب یہ کارخانہ قائم کیا جارھا ھے تو اسکے عاجلانہ قیام کیلئے کوشش کیجانی چاھئے۔

عالیجناب آپکو یاد ھوگا میں نے یہ بات چند روز قبل کہی ھے کہ پورے آندھرا پردیش میں علاقہ تلنگانہ کے ایک ضلع عادل آباد میں کائن کا بیس تا تیس کروڑ روپیہ کا ٹرن اوور ھوا ھے۔ وھاں پچیس تا تیس کپاس کے کارخانے ھیں میں یہ عرض کرنا چاھتا ھوں کہ وھاں ایک ٹکسٹائل مل اور ایک اسپننگ مل کے قیام کی کوشش کریں۔ یہ صحیح ھے کہ ایک اسپننگ مل کے قیام کی مرکزی حکومت نے منظوری دی ھے۔ اور اسکا لائسنس دیا گیا ھے لیکن صرف لائسنس کا دیا جانا ھی کافی نہیں ھے۔ بلکہ اسکے لئے جملہ ضروری مراحل کی تکمیل کیلئے کوشش کیجانی چاھئے نہ صرف یہ بلکہ بنولہ بھی بڑی مقدار میں ویسٹ جارھا ھے۔ اس جانب بھی توجہ دی جانی چاھئے۔

اسکے علاوہ میں آپکی وساطت سے حکومت کے علم میں یہ بات بھی لانا چاھتا ھوں کہ عادل آباد ایک قبائلی علاقہ ھے۔ چتور میں دو لاکھ کے صرفے سے ریشم کی صنعت کے لئے کوشش کیگئی ھے۔ میں کہونگا کہ عادل آباد میں بھی ریشم کی صنعت کو ترقی دینے کی کوشش کیجانی چاھئے۔ جیسا کہ منسٹر صاحب نے اپنے نوٹ میں بیان کیا ھے۔ عام طور پر صنعتیں شہروں کے اطراف قائم کیجارھی ھیں میں کہونگا کہ انڈسٹریل ڈیولپمنٹ کارپوریشن اور آندھرا پردیش اسٹیٹ فینانس کارپوریشن جسکے ذمہ یہ کام کیا گیا ھے۔ وہ دیہی صنعتوں کے قیام کا جائزہ لیں یہ بھی دیکھیں کہ پبلک سکٹر اور پرائیویٹ سکٹر میں جہاں صنعتیں قائم کیجارھی ھیں وھاں الکٹرسٹی اور پانی کا انتظام کیا جاسکتا ھے۔

میں ایک اور بات یہ کہونگا کہ اور خود اسٹیٹ گورنمنٹ بھی اسبارے میں سرگرم عمل ھے کہ آندھرا پردیش کو جو بنیادی طور پر ایک زراعتی اسٹیٹ ھے اسکو صنعتی اسٹیٹ میں تبدیل کیا جائے۔ چنانچہ زیادہ سے زیادہ صنعتیں یہاں قائم کرنے کی کوشش کیجارھی ھے۔ آج ھم پبلک سکٹر۔ پرائیویٹ سکٹر اور جوائنٹ سکٹر کی اصطلاحوں میں سوچ رھے ھیں۔ سرپور پیپر ملز میں گورنمنٹ کے ۲۵ فیصد شیر ھیں۔ اسکے علاوہ فرٹلائزرس کا یونٹ یا اور کوئی انڈسٹری قائم کرنا چاھیں تو اسبات کی کوشش کیجانی چاھئے کہ وہ پبلک سکٹر میں قائم ھو۔ لیکن اسکے ساتھ اس بات کو بھی دھان میں رکھنا ضروری ھے کہ بعض اوقات پالیٹیشن اور بیروکرائس بھی جو ان صنعتوں سے وابستہ ھیں انکو نیست و نابود کرنے کی

کوشش کرتے ہیں ۔ چنانچہ آپ نے دیکھا ہوگا کہ کپاس کی ٹریڈ کو مہاراشٹرا میں گورنمنٹ نے اپنے ہاتھ میں لیا ہے۔ اور بہت سی دیگر انڈسٹریز کو بھی گورنمنٹ وہاں اپنے ہاتھ میں لے رہی ہے کیونکہ ری ایکشنری فورسس صناعوں سے ہاتھ ملا کر بعض انڈسٹریز کو تباہ کرنے کی کوشش کررہے ہیں ۔

آخر میں کہونگا کہ ہماری صنعتی پالیسی بالکل واضح ہونا چاہئے اور اس بات کا خاص طور پر خیال رکھنا چاہئے کہ صنعتیں زیادہ سے زیادہ پسماندہ علاقوں میں قائم کیجائیں ۔ دوسرے یہ کہ انہیں عام طور پر پبلک سکٹر میں ہی قائم کیا جائے ۔ تیسرے یہ کہ پسماندہ علاقوں جیسے عادل آباد ۔ سریکاکلم ۔ جتور اور اننت پور میں زیادہ سے زیادہ صنعتوں کو قائم کر کے ان پسماندہ علاقوں میں بیروزگاری کو دور کرنے کی کوشش کیجائے ۔

శ్రీ కె. వి. ఆర్. ఎన్. పద్మనాభరాజు :—అధ్యక్ష, ఇప్పుడు ఉన్నటువంటి 11.30 p.m.
ఈ ఇండస్ట్రీస్ డిమాండును నేను బలపరుస్తూ కొన్ని విషయాలు తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను ముఖ్యంగా ఈ రోజు ఆంధ్ర ప్రభ పేపరులో విశాఖ పట్నం జిల్లా అనంతగిరి సమీపములో యాభై కోట్లతో ఒక అల్యూమీనియం ప్లాంటు గురించి కేంద్ర ఉన్నతాధికార సంఘము అప్పుడే ఈ రోజునుంచి అక్కడ ఎగ్జామిన్ చేయడానికి బయలుదేరి వచ్చిందని వార్త వచ్చింది. నిజంగా ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు, ఇండస్ట్రీసు మినిస్టరుగారు తీసుకొన్నటువంటి శ్రద్ధకు వారికి నేను తమద్వారా అభినందనలు తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు రెండు మాసాల క్రిందట శృంగవరపుకోటకు వచ్చినప్పుడు కూడ అక్కడ సుమారు 40 వేలమంది జనాభా మీటింగులో మాట్లాడుతూ ఈ ప్రాంతానికి మన ఆంధ్ర పురోభివృద్ధికి ఇక్కడ అల్యూమీనియం ప్లాంటు రాగలుగుతుంది. దీనికోసం ప్రభుత్వం తప్పకుండా కృషి చేస్తుందని ఆ రోజే హామీ ఇచ్చారు. అందుకు ప్రత్యేకంగా నా అభినందనలు తెలియపరుస్తున్నాను. ఇక ఖాదీబోర్డు విషయం గురించి ఈ ఖాదీబోర్డు ఏ విధంగా పనిచేస్తున్నది అనేటటువంటిది చాలా ముఖ్యంగా సభ్యులంతా ఆలోచించాలి. ఈ ఖాది బోర్డులో ఖాది అనేటటువంటిది లేదు. ఇక్కడ అక్కడ పేవో స్మాల్ స్కేల్ ఇండస్ట్రీసుకు గ్రాంట్సు, అప్పులు ఇచ్చేదిగా తయారైంది. ఉదాహరణకు, విశాఖ పట్టణం జిల్లాలో శృంగవరపుకోట, విజయనగరము ప్రాంతాలలో ఉన్నటువంటి కొన్ని ఇన్వెస్టెన్సెస్ ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఖాదీబోర్డు అధ్యక్షులుగా, సోషియల్ వెల్ఫేర్ మినిస్టరుగారు ఉండినారు. మరి ఆ తాలూకా వెనుకబడి ఉన్నదని ఆ ప్రాంతములో కొన్ని ఇండస్ట్రీస్, ఈ ఖాదీ బోర్డు ద్వారా, డెవలప్ చేయాలనే ఉద్దేశంతో కాని ఇండస్ట్రీస్ వారు కాంక్షన్ చేశారు. ఆ ఇండస్ట్రీసు పేర్లు మనవి చేస్తున్నాను : —

గోస్తని విలేజ్ ఖాదీ ఇండస్ట్రీస్ అసోసియేషన్—19 వేలు డ్రా చేశారు. మ్యాచ్ ఫ్యాక్టరీ, రెడ్డిపల్లెలో ఒకటి స్టార్టు చేశారు.

చంద్రశేఖర విలేజ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్, విశాఖపట్నం	..	2,60,000
లక్ష్మి అయిల్ వర్కర్సు కోఆపరేటివ్	....	6,725
సత్యశ్రీ ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్, విజయనగరం	...	7,500
రామా బ్రిక్స్ అండ్ టెయిల్స్ మ్యాన్యుఫాక్చరింగ్ ఇండస్ట్రియల్ సొసైటీ	...	47,000
మల్లికార్జున బి. ఎస్. ఇండస్ట్రియల్ సొసైటీ, తెపాడు	..	6,945
ఇ. ఎస్. కె. ఇండస్ట్రియల్ కోఆపరేటివ్ సొసైటీ శ్రీరాంపురం	...	6,500
లక్కవరపుకోట కండసారి ఇండస్ట్రీస్	...	50,000

మరి ఇవన్నీ ఏ దశలో ఉన్నాయి అనేటటువంటిది చూస్తే బైనాకులర్ గ్లాసెస్ వేసుకొని చూచినా కూడ ఇవి ఆ ప్రాంతములో ఎక్కడా కూడ కనుపించడములేదు. మరి సుమారు అది మూడు లక్షల రూపాయలు, ఇది ఒక 50 వేల, సుమారు 4 లక్షల రూపాయలు ఖాదీబోర్డు తాలూకు డబ్బును దుర్వినియోగము జరిపి అక్కడ ఏదో వ్యక్తులు స్వంతానికి వాడుకోవడం జరుగుతున్నది. ఇది 67 నుంచి జరుగుతున్నది. కాని ఇప్పటివరకు ప్రభుత్వమువారు ఏమి చేయడంలేదు. ఈ లోన్సు ఆ ఇండస్ట్రీసుమీద ఏమైనా ఖర్చు పెడుతున్నారా లేదా అని ఏమైనా ఎన్‌క్వయిరీ చేశారా. దీన్ని గురించి 2, 3 సంవత్సరముల నుంచి నేను మరి ఇతర సభ్యులు కూడ ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరుగుతున్నది. కాని ఏమీ జరగడంలేదు. పరిస్థితులు ఈవిధంగా ఉన్నప్పుడు, ఈ ఖాదీ బోర్డును రద్దు చేయడం మంచిది. ఈ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు ఏలాగు ఉన్నది కాబట్టి ఈ ఖాదీ బోర్డును రద్దుచేసి ఆ కార్యక్రమాన్ని ఈ డిపార్టుమెంటుకు అప్పజెప్పడం చాలా ఉచితమని మనవిచేస్తున్నాను. మా తాలూకా గురించి ఆవేదన కొద్ది నేను చెప్పుతున్నాను. ప్రభుత్వము ఈ విషయములో నిర్లక్ష్యము చేసినట్లయితే మాత్రము ప్రభుత్వము డబ్బు చాలా దుర్వినియోగము అవుతుంది. అందుకనే కాన్‌క్రీట్‌గా ఇవి మీ ముందుకు తీసుకుని వస్తున్నాను. ఇవి తప్పనిసరిగా ప్రభుత్వము ఏ. సి. బి. వారిచే ఎన్‌క్వయిరీ చేయించాలని నేను కోరుతున్నాను. తమ పర్మిషన్‌తో ఈ పేపరు అందిస్తున్నాను. రెండవది, విశాఖపట్టణం జిల్లాను ముఖ్యంగా ఇండస్ట్రియల్‌గా వెనుకబడిన ప్రాంతముగా డిక్లేర్ చేయాలనే విషయంలో అక్కడ ఒక పొరబాటు అయింది. విశాఖపట్నంలో అన్ని ఇండస్ట్రీసు ఉన్నాయి కదా అలాంటప్పుడు విశాఖపట్నం జిల్లాను ఇండస్ట్రియల్‌గా బ్యాక్‌వర్డు చేయడం ఏలాగు అనేది ఉన్నది. విశాఖపట్టణంలో పెద్ద పెద్ద కర్మాగారాలు, సెంట్రల్ ప్రాజెక్టు ఉన్నమాట నిజమే; కాని అక్కడ ఏజెన్సీ ప్రాంతము చాలా వెనుకబడిన ప్రాంతము. అది గత 20 సంవత్సరాలుగా కరువుతో ఉన్నటువంటి ప్రాంతము. కనుక అటువంటి ప్రాంతమును వెనుకబడిన ప్రాంతముగా డిక్లేర్ చేయాలని విశాఖపట్టణం జిల్లా శాసనసభ్యులందరు ముఖ్యమంత్రిగారి దృష్టికి,

ఇండస్ట్రీస్ మినిస్టరుగారి దృష్టికి తీసుకువచ్చాము. వారు ఇచ్చిన డిమాండులో మా రెప్రజెంటేషన్ వచ్చినట్లు కూడ సెలవు ఇచ్చారు. కనుక ఈ విషయాన్ని సెంట్రల్ గవర్నమెంటుతో ఆలోచించి—మొత్తము జిల్లా అంతటిని గురించి నేను అనడంలేదు—ఏవై తే బ్యాక్‌వర్డు ఏరియాస్ ఉన్నాయో అక్కడ వాటిని మార్క్‌చేసి అక్కడ చిన్న చిన్న కర్మాగారాలను డెవలప్ చేయడానికి, స్మాల్ స్కేలు ఇండస్ట్రీస్‌ను డెవలప్ చేయడానికి విశాఖపట్నం జిల్లాకు అవకాశము కల్పిస్తారని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ పి. జనార్దనరెడ్డి (కమలాపూర్) :—అధ్యక్ష మహాశయా, ఇండస్ట్రీస్ డిమాండు మీద మాట్లాడే సందర్భంలో, ఈ ఇండస్ట్రియల్లీ బ్యాక్‌వర్డు ఏరియాస్‌ను ఎట్లా అతిత్వరలో అభివృద్ధి పరచాలనే స్కీము ప్రభుత్వము ముందు ఉన్నది. దాన్ని గురించి మనకు ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితి అవగాహన చేసుకోవచ్చు. ఎంప్లాయిమెంట్ పొటెన్షియల్ బ్యాక్‌వర్డు ఏరియాస్‌లో తెలంగాణాలో చాలా తక్కువ, అభివృద్ధి చేసిన ఇండస్ట్రీస్‌ను కూడ చాలా తక్కువ. మరి 71-72 ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేషన్ రిపోర్టు ప్రకారంగా ఆంధ్ర రీజియన్‌లో 60 పర్సెంట్ ఎంప్లాయిమెంట్ పొటెన్షియల్ అన్ ఇండస్ట్రీస్ ఉంటే, తెలంగాణాలో 20, 22 పర్సెంటు మాత్రమే ఉన్నది. ఈ ట్విన్ సిటీసులో ఇంకా తక్కువ, 20 పర్సెంటు వరకే ఉన్నది. అందుకని ఈ డిస్పారిటీ తగ్గించడానికి మరి మినిస్టరుగారు మాట్లాడేటప్పుడు మాత్రం శాయశక్తులా కృషి చేస్తామని చెప్పారు, తెలంగాణా, రాయలసీమ చాలా అభివృద్ధి కావాలని చెప్పారు. కాని వారు సమర్పించిన బడ్జెటులో మాత్రము ఏతీరుగాను ఈ బ్యాక్‌వర్డు ఏరియాస్‌లో యాక్సిలరేటెడ్ డెవలప్మెంటు కొరకు ఏమీ ప్రయత్నం చేయలేదని మనవిచేస్తున్నాను ఎందుకంటే ఒక విధంగా ఎ.పి.ఐ.డి.సి. వారి ప్రపోజల్సు చూస్తే, కరీంనగర్ జిల్లాకు 250 లక్షలు, అట్లనే కమ్మం జిల్లాకు చూస్తే మాత్రం 64 0, చాలా విచిత్రమైన విషయం. రెండు వందలు ఎక్కడ 6400 ఎక్కడ. అట్లనే గుంటూరు చూడండి 2710. ఈ విధంగా అభివృద్ధి చెందిన జిల్లాలకే మంత్రిగారు 50 కోట్లు, 60 కోట్లు ఇస్తున్నారు, మాకు చూస్తే కోటి, రెండు కోట్లు ఇస్తున్నారు. చాలా విచిత్రంగా ఈ బడ్జెటు తయారు చేశారు. బ్యాక్‌వర్డు ఏరియాస్ అని పెరెగాని దానికి చేసేది మాత్రం ఏమీలేదని మనవిచేస్తున్నాను. అట్లనే ఈ బ్యాక్‌వర్డు ఏరియాస్ పేరుమీద కొందరు లైసెన్సు తీసుకొంటున్నారు. ఎందుకంటే సెంట్రల్ గవర్నమెంటు కొంత సబ్సిడీ, గ్రాంటు ఇస్తున్నది. దానికి గాను కరీంనగర్, మహబూబ్‌నగర్ ఆ జిల్లాల పేరుమీద లైసెన్సు తీసుకోవడం, అక్కడ ఫ్యాక్టరీ పెట్టినట్లు చేయడం మళ్ళీ డెవలప్‌డ్ ఏరియాస్‌కు, హైదరాబాదులో ఇంకొక ప్రాంతానికో తరలించుకోవడం జరుగుతున్నది. The Zinc Oxide Unit was sanctioned at Mahaboobnagar and shifted to Hyderabad. మరి ఇట్లా జరుగుతున్నప్పుడు, మీకు ఎంప్లాయిమెంట్ పొటెన్షియల్ ఏది? మీరు ఆ రా మెటీరియల్ ఎట్లా ఉ మోగించుకొంటారు? ఇది చాలా విచిత్రంగా కనిపిస్తుంది అట్లాగే ఈ బోర్డ్సు చాలా ఉన్నాయి. ఇండస్ట్రియల్ డెవలప్మెంటు బోర్డు, ఫైనాన్సు బోర్డు స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ లెదర్, ఎక్స్‌పోర్టు కార్పొరేషన్ అని. కాని, వీటిలో పనిచేసే ఆఫీసర్సు గాని, ఇతర ఉద్యోగస్తులు గాని మరేవి గాని

ఇక్కడ రీజిన్‌కు ఏమీ ఉపయోగపడేటట్లు లేదు. ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఇదివరకు చాలా హీనదశలో పనిచేస్తూ ఉండెను ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లేనట్లే ఉండేది. ఈ మధ్య మంత్రిగారు దాని బాగా డెవలప్ చేయటానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ వారు ఫర్టిలైజర్ గ్రేన్యులేషన్ ఫ్యాక్టరీ పెట్టి, రైతులకు ఏ ప్లాంట్‌కు ఎంత ఎరువు అవసరమో దానికి అనుగుణ్యంగా మిక్చర్ కలిపి చేస్తే బాగుంటుంది. మహారాష్ట్ర, మైసూరు, మద్రాసు రాష్ట్రాలలో అటువంటి గ్రేన్యులేషన్ ఫ్యాక్టరీ పెట్టి రైతులకు సేవ చేస్తున్నారు. ఆ ఫ్యాక్టరీ మీద వచ్చిన ఇన్‌కమ్ రైతులకు వేరే సబ్సిడీ రూపంలో ఇవ్వవచ్చును ట్రాక్టర్స్‌కు సబ్సిడీ ఇవ్వవచ్చును. వేరే వాటికి సబ్సిడీ ఇవ్వవచ్చును. ఆ విధంగా ఆగ్రో ఇండస్ట్రీస్‌ను డెవలప్ చేయాలని కోరుతున్నాను

NON-OFFICIAL BUSINESS

(i) NON-OFFICIAL BILL

Criminal Procedure Code (Andhra Pradesh Amendment) Bill, 1974

Mr. Deputy Speaker:—Non-Official Bill—Sri E. Ayyapu Reddy will move.

Sri E Ayyapu Reddy (Panyam):—Sir, I beg to move:

Sri B. Srimamamurthy: I am opposing this Bill Sir. Let him say. I will oppose the Bill Sir.

Sri E. Ayyapu Reddy:—Sir, I beg to move: For leave to introduce the Criminal Procedure Code (Andhra Pradesh Amendment) Bill, 1974.

Though it may not be necessary at this stage to make any elaborate speech on the necessity for moving this Bill I would just like to draw the attention of the hon. Members to the Statement of Objects.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—అధ్యక్ష, పాయింట్ అఫ్ ఆర్డర్ సర్—వారు యీ బిల్లు మూవ్ చేయటమువరకే పర్మిషన్ అడుగుతున్నారు. ఈ సభ మూవ్ చేసేదానికి అనుమతించిన తర్వాత వారు మాట్లాడటము సహజముగాని, అసలు బిల్లు మూవ్ చేయటానికి అనుమతించకముందే వారు ఉపన్యాసం మొదలుపెడితే ఎట్లా?

శ్రీ ఇ అయ్యపురెడ్డి:—పబ్‌జక్ట్స్ అండ్ రీజన్స్ గురించి మాత్రమే చెబుతున్నాను. I am fully aware.

Sri Battam Sriramamurthy:—I have been opposing the introduction of the Bill itself. Rule 96 says: "If a motion for leave to introduce a Bill is opposed, the Speaker after permitting, if he thinks fit, a brief explanatory statement from the member who moves and from the member who opposes the motion, may, without further debate, put the question." That is the position Sir. He sought permission to introduce the Bill. At this stage I oppose the introduction of the Bill. Now, it is for the Chair to decide whether he permits the hon. Member to make a brief explanatory speech in which case I will also have to present my own arguments. At this stage, on acceptance itself, on behalf of the Government I raise to oppose the motion. Now it is for you. You may be pleased to permit him to explain the position.

Sri E. Ayyapu Reddy:—It is already there in the Statement of Objects and Reasons. I may submit for the information of the

hon. Minister that this Bill has received universal support because it is after consulting various jurists, learned Judges of the High Court and also eminent Sessions Judges and members of the Bar that I have introduced this Bill. The Bill can be considered in detail subsequently. At this stage leave cannot be opposed because the Law Secretariat was also informed about the implications of the Bill even earlier. I do not think, a detailed discussion at this stage is called for.

Sri C.V.K. Rao:—It is the practice in the House that the Government does not object for moving the Bill in the initial stage itself. The opposition may move, from the Government side a private member may move a Bill and I am surprised why the Minister is so hasty in trying to oppose this Bill. In the absence of the Chief Mimister, perhaps, he thought he can be rather original. Whatever that may be, I would like to ask the Minister that there is no need to oppose the Bill after all, at this stage. At a later stage, the Government will have its own opinion as to the private Member's Bill and this has been the practice. On such occasions I want to also oppose but when the matter was brought to my noticc, I did not do that. Therefore, the Minister would think over this and not insist upon opposing this Bill.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్ అధ్యక్ష, ఈ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెంట్రల్ లెజిస్లేషన్. స్టేట్ లెజిస్లేషన్ కాదు. సెంట్రల్ లెజిస్లేషకు స్టేట్ అసెంబ్లీ అమెండ్‌మెంట్స్ తీసుకురావటానికి ఎక్కడ అవకాశం ఉన్నది? ఈ బిల్లు ఇక్కడ మూవ్ చేయాటానికి అనుమతించటానికి యీ సభకు అధికారం ఉన్నదా? సెంట్రల్ యాక్టు స్టేట్ లెజిస్లేచర్ అమెండ్‌మెంట్ చేయడానికి ఎక్కడ అధికారం ఉన్నది?

Sri E. Ayyapu Reddy:— Criminal Procedur Code is in the concurrent List.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:— మనం ఏదైనా అమెండ్‌మెంట్స్ చేయ వలసినదిగా సెంట్రల్ గవర్నమెంట్‌కు రికమెండ్ చేస్తూ ఒక బిల్లు మూవ్ చేసిఉంటే— అది హర్షదాయకం ఆమోదదాయకం అవుతుందికాని. మనం రికమెండేషన్ చేయ కుండా, మనమే అమెండ్‌మెంట్స్ చేస్తూ బిల్లు మూవ్ చేయటానికి మనకు అధి కారము లేదు; హక్కు లేదు.

శ్రీ వంకా సత్యనారాయణ:— అధ్యక్ష, కొన్ని అధికారాలు సెంట్రల్ గవర్నమెంట్‌కు ఉన్నవి; కొన్ని సబ్‌జక్ట్స్‌మీద. కొన్ని సబ్‌జక్ట్స్ ప్రత్యేకంగా రాష్ట్రాలకు ఉన్నవి. ఇది కంకరెంట్ సబ్‌జక్టు ఇది రాష్ట్రాలకు ఉన్నది, సెంటర్‌కు ఉన్నది. కాబట్టి మన రాష్ట్ర అసెంబ్లీలో ఇది మూవ్ చేయవచ్చును. ఇది పాస్ చేయవచ్చును. ఇది కాన్‌స్టిట్యూషన్‌కు భిన్నము కాదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— అధ్యక్ష, ఇండియన్ పీనల్ కోడ్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ఇని సెంట్రల్ యాక్ట్స్, మనం ఏదైన అమెండ్‌మెండ్స్

చేయదలచుకొంటే సెంట్రల్ గవర్నమెంట్‌ను ఆభ్యర్థిస్తూ ఇక్కడ తీర్మానం పాస్ చేస్తే బాగుంటుంది. యాక్ట్‌కు కంకరింట్ లిస్టు ఏమిటి? ఎగ్రికల్చర్, ఎలక్ట్రిసిటీ లాంటి సబ్‌జక్ట్స్ కంకరింట్‌లిస్టుగాని యాక్టుకు కంకరెంట్ లిస్టు ఏమిది? అమెండ్‌మెంట్ రికమెండ్‌చేస్తూ మనం తీర్మానం చేస్తే బాగుంటుందిగాని, సెంట్రల్ యాక్టుకు అమెండ్‌మెంట్ బిల్లు అసెంబ్లీలో మూవ్‌చేస్తే ఎట్లా?

శ్రీ బి. శ్రీరామ్మూర్తి :— అధ్యక్షి ఈ సబ్‌జక్ట్ కంకరెంట్ లిస్టులో ఉన్నదా లేదా అన్నది ప్రశ్న. ఈ సబ్‌జక్ట్ కంకరెంట్ లిస్టులో ఉన్నది కంకరెంట్ లిస్టులో ఉన్నప్పుడు ఇది ఇక్కడ డిస్కస్ చేయటానికి వీలుఉన్నది. సవరణలు చేయటానికి వీలుఉన్నది. ఇందుకు రాజ్యాంగరీత్యా అవకాశం ఉన్నది అందుకు ఆర్టికిల్ 252-2- చూస్తే తెలుస్తుంది. "Any Act so passed by Parliament may be amended or repealed by an Act of Parliament passed or adopted in like manner but shall not, as respects any State to which it applies, be amended or repealed by an Act of the Legislature of that State". అంటే ఏ సవరణలయినా తేవచ్చును. ఇక్కడ మనం ఆమోదించవచ్చును. ఆమోదించి ప్రెసిడెంట్‌కు పంపించాలి అది ప్రెసిడెంట్ ఆమోదించాలి. ప్రెసిడెంట్ ఆమోదించిన తర్వాతనే అది అమలులోకి వస్తుంది అంతవరకు రాదు. కాబట్టి ఇక్కడ సవరణలు తేవటానికి అభ్యంతరం లేదు. చేసిన సవరణలు ప్రెసిడెంట్‌కు పంపించటానికి అభ్యంతరం లేదు. ప్రెసిడెంటు ఆమోదించిన తర్వాతనే అది అమలులోకివస్తుంది. కాబట్టి కాన్‌స్టిట్యూషన్ ప్రకారం ఇక్కడ చర్చించటానికి అవకాశం లేదు అన్న మాట కాదు. చర్చించటానికి అవకాశం ఉన్నది. అయితే నేను యీ బిల్లు ఇంట్రడక్షన్ స్టేజిలో ఎందుకు రిజక్ట్ చేయవలసివచ్చినదో-తమరు అనుమతి ఇస్తే చెబుతాను.

11-40 a.m.

శ్రీ వి. శ్రీకృష్ణ:— అధ్యక్షి, గౌ. సభ్యులు ఎప్రోప్రియేటు చైమ్‌లో యీ బిల్లు తెచ్చారు. ఇది ఇక్కడ మూవ్ చేసి డిస్కస్ చేయటము అవసరము కాబట్టి అందుకు పర్మిషన్ ఇవ్వవచ్చును. వారు ఇది ఎప్రోప్రియేట్ చైమ్‌లో తీసుకువచ్చారు.

శ్రీ బి. శ్రీరామ మూర్తి :— దీనివెనకాల చాల పెద్ద చరిత్ర యున్నది. అదంతా పొడిగించి పెద్ద ప్రసంగం చేయాలని అనుకోవడం లేదు. ప్రస్తుత అంశానికి సంబంధించి ముఖ్యమైన విషయాలు మాత్రం సభ వారి దృష్టికి తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నాను. ఈ చట్టం పాసై అమలులోకి వచ్చి మూడున్నర మాసాలు అయింది. ఏప్రిల్ మాసంలో వచ్చినది. మూడున్నర మాసాలే అవుతున్నప్పుడు దీనిని వెంటనే మార్చడానికి ప్రయత్నం ఎందుకు చేయాలి. ఆ ఆలోచన ఎందుకు రావాలి. ఈ చట్టం అమలు చేయడంలో ప్రాక్టికల్‌గా కష్టం ఉంటే దానివల్ల అనుభవం ఉంటే దానిని పురస్కరించుకొని ఒక సవరణ చేయడానికి ప్రయత్నం చేస్తే చేయవచ్చు. అటువంటి అనుభవం మనకు వచ్చినది అని చెప్పడానికి అవకాశం లేదు. మూడున్నర మాసాలు అయింది. అందువల్ల ఆ రూపంలో దీనికి తగిన సమయం ఆసన్నం కాలేదు అనుకుంటున్నాను. తొందరపడి చేసిన చట్టం అని అనుకోవలసిన అవసరం లేదు. బిల్లు 69లో ప్రవేశ పెడితే పార్లమెంట్ జాయింట్ కమిటికి వెడితే

దేశం మొత్తం మీద అన్ని చోట్ల విస్తృతంగా ప్రచారం చేసి అభిప్రాయాలు సేకరించిన తరువాత నిర్ణయంచేస్తూ. యిస్తే జరిగిన తరువాత చేసిన చట్టానికి అమలు లోకి వచ్చిన మూడున్నర మాసాలలో ఎందుకు మార్చాలి? లా కమిషన్ ప్రత్యేకించి నిర్ణయం చేశారు. మొత్తం దేశంలో అభిప్రాయ సేకరణ చేసిన తరువాత లా కమిషన్ నివేదిక ఉన్నప్పుడు, జాయింట్ కమిటి అభిప్రాయం ఉన్నప్పుడు తరువాత పార్లమెంట్ చేసినప్పుడు, యిన్ని అయిన తరువాత అమలులోకి వచ్చి మూడున్నర మాసాలు అయినప్పుడు మరుక్షణం ఎందుకు మార్పు చేయాలి? మనం తొందరపాటుతో యిది చేసినది అవుతుంది కాబట్టి దయతో విత్‌డ్రా చేసినట్లయితే బాగా ఉంటుంది. కారణాలు మనవి చేశాను. అమెండ్‌మెంట్ యిచ్చినప్పటికి అమలులోకి రాదు. మొన్ననే పాస్ చేసిన చట్టానికి వెంటనే అసెంట్ వస్తుందని అనుకోవడానికి వీలు లేదు. ఆల్ ఇండియా లెజిస్లేషన్; ఒక రాష్ట్రంలో జరుగుతున్న విషయం కాదు. ఇందులో ఉన్న విషయం ఏమంటే – సెషన్స్ కోర్టువారు మొత్తం విచారణ చేయాల్సి ఉంటుంది. ముందు మెజిస్ట్రేట్ గారు విచారణ చేస్తూ ఉండాలి. మేజిస్ట్రేట్ కోర్టులో ముందు చార్జెస్ ఫ్రేమ్ చేయడం జరుగుతుంది. ఏ కేస్ వారికి వెళ్లి రావలసి ఉంటుంది. ఏ కేస్ సెషన్స్‌కు వెళ్లాల్సి ఉంటుంది. (యింటరప్షన్) వారు చెప్పిన తరువాత చెప్పమంటే చెబుతాను. ఉన్నటువంటి రీజన్ మనవి చేశాను.

Sri C. V. K. Rao : —I raise a point of order under Rule 96—for leave to introduce a Bill. Rule 96 says: "If a motion for leave to introduce a Bill is opposed, the Speaker, after permitting. if he thinks fit, a brief explanatory statement from the member who moves and from the member who opposes the motion, may, without further debate, put the question; Provided that where a motion is opposed on the ground that the Bill intiates legislation outside the legislative competence of the House, the Speaker may permit a full discussion thereon." I would like to make it clear—whether you permitted the Member or not—the member is rather contending that it is outside the legislative competence of the House. If it is outside the legislative competence of this House, the Bill should not have come before the House. When once it has come before the House, the Member cannot go into the merits and de-merits of the entire matter. Does the Government go back on the assurances it had made for the simple reason, a Member, their own party man, moved it. Should not private member a right to move a Bill? It is only at a later stage, the Government can come. Heavens are not going to fall down. It is only a rule.

Sri B. Srirama Murthy :— I oppose the Motion.

Mr. Deputy Speaker :— The question is:.....

Sri V. Srikrishna :—First of all, we must hear the Member, as to why he is introducing it.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—మీరు వాయిస్ వోట్ పెట్టి మోషన్ మూవ్ చేసినట్లుగా తీర్మానం ప్రతిపాదించినట్లుగా ప్రకటన చేశారు మళ్ళీ యింకోసారి ప్రశ్న ఎట్లా వస్తుంది. మీరు ప్రకటించడం అయింది. వాయిస్ వోట్‌కు పెట్టారు.

మిన్టర్ డిప్యూటీ స్పీకర్ :— పెట్టలేదు.

Sri C. V. K. Rao:—No, Sir, it is not being done. You wanted to put it up only. The Hon'ble member is so absent-minded. I cannot help.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—అధ్యక్ష, గౌరవనీయులైన భాట్టం శ్రీరామమూర్తి గారు చెప్పిన కారణం నేను బాగా ఆలోచన చేశాను. నాకు ఏదైనా అంతస్తో యింతనో జ్ఞానం ఉన్నది. సబ్జక్ట్ తెలుసును అనుకుంటే క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఇండియన్ పీనల్ కోడ్ అని అనుకుంటాను. 25 సంవత్సరాలు నా జీవితాన్ని అంతా కోర్టులలో వెళ్ళబుచ్చాను అంతేకాదు. వాళ్లతోనే నాకు రోజు గడుస్తున్నది. అంతేకాకుండా నాతో క్రిమినల్ కోర్టులో వ్యవహరించే న్యాయవాదులతో ప్రతిరోజు నాకు అనుభవము ఉన్నది. ప్రతి రోజు ఈ విషయాన్ని చర్చిస్తున్నాను. అంతే కాకుండా సెషన్స్ కేసులపైన తీర్మానం చేస్తున్న జడీలను సంప్రదించాను. హైకోర్టు న్యాయమూర్తులను సంప్రదించాను. ముఖ్యమంత్రితో సంప్రదించాను. లా సెక్రటేరియట్ వారితో సంప్రదించాము. ఎక్కడా కూడ ఈ బిల్లు అవసరం లేదని చెప్పలేదు. చాల అవసరం అని చాల మంది చెప్పారు. లీడింగ్ క్రిమినల్ లాయర్స్ అందరు ఈ క్రొత్త ప్రొసీజర్ వచ్చిన తరువాత చాల సాధకబాధకాలు ఉన్నాయి అన్నారు. సెషన్స్ ట్రయల్ యొక్క ధ్యేయం పూర్తిగా చెడిపోయింది ఈ క్రొత్త ప్రొసీజర్‌వల్ల అదే అభిప్రాయం అందరికి కలిగింది. సెంటర్ బిల్లు పాస్ చేసి మూడున్నర మాసాలు అయింది. ఇంత త్వరలో ఈ అమెండ్‌మెంట్ ఎందుకు తీసుకువస్తున్నారు, దానియొక్క సాధకబాధకాలు పూర్తిగా తెలియవుగదా దాని అనుభవంపైనగాని తెలియవుగదా అనే భావాన్ని శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారు వ్యక్తీకరించారు. మూడున్నర మాసాలుజరిగిన అనుభవాన్నిబట్టే ఇది వెంటనే సవరించ వలసిన అగత్యం ఉన్నదనే భావంతోనే దీనిని మూవ్ చేయడం జరిగింది. కాని ఏదో తమాషాకోసం, ఉబుసుపోకకు చేసినదికాదు. సెషన్స్ ట్రయల్, పూర్వం ఉన్న ప్రొసీజర్, 1955లో సవరించారు. ఆ సవరణ తీసుకొని వచ్చినది చాల అనుభవజ్ఞుడైన డా. కైలాసనాథ కట్జూ. అప్పుడుకూడ చాల తర్జనభర్జన జరిగి చాల వివేక వంతమైన చర్చలు జరిపిన తరువాతనే ఇప్పుడు అమలులో ఉన్న సెషన్స్ ట్రయల్ రూపొందించారు. ఇప్పుడు అమలులో ఉన్న సెషన్స్ ట్రయల్ ప్రొసీజర్ ప్రకారం మెజిస్ట్రేట్ ముందర ముద్దాయి హాజరైన పిమ్మట అతనికి యావత్తు రికార్డ్ ముట్టిన పిమ్మట ప్రాసిక్యూషన్ వారు ప్రత్యక్ష సాక్ష్యాలు గాని యితర సాక్ష్యాలుగాని విచారించి దానిమీద ప్రిలిమినరి ప్రైమా ఫేసియా కేస్ ఉన్నదా లేదా అని చర్చ జరిగిన తరువాత మేజిస్ట్రేట్ కమిట్ చేయించడమో, డిస్‌చార్జి చేయించడమో జరుగుతుంది. కమిట్ చేస్తే కమిట్ అయిన తరువాత రికార్డు అంతా సెషన్స్ కోర్టుకువస్తే జడ్జి దానిని వరుసగా నాలుగు రోజులు, అయిదు రోజులు

వరసగా సెషన్స్ ట్రయల్ జరగడానికి వేస్తారు. మొదలైన తరువాత తుదివరకు కంటిన్యుయస్‌గా జరుగుతుంది అది అయిన రెండవ ఆర్డ్యుమెంట్స్ ఆర్డ్యుమెంట్స్ అయిన రెండవ 14 రోజులలోపల తీర్మానం జరుగుతుంది. ఇప్పుడు ఈ క్రొత్త ప్రొసీజర్ ప్రకారం మేజిస్ట్రేట్ చేయవలసిన తతంగం అంతా సెషన్స్ జడ్జి చేయవలసి ఉంటుంది. మేజిస్ట్రేట్ రికార్డు తీసుకొని వెంటనే ఆ రికార్డు అంతా సెషన్స్ జడ్జిగారికి యిస్తారు. సెషన్స్ జడ్జిగారు దానిని క్రిందకు మీదకు పరిశీలన జరిగిన మీదట చార్జి ఉన్నదా లేదా అని చార్జి పెడతారు. చార్జి లేదని డిస్ చార్జి కూడ చేయవచ్చు. దాని మీద హైకోర్టుకు పోవడం జరుగుతుంది హైకోర్టులో చార్జి పెట్ట మంటే యిది సెషన్స్ కోర్టుకు తిరిగి వస్తుంది. వారు చార్జి పెట్టినా వెంటనే విచారించడానికి లేదు సాక్ష్యాలు ఆపి పూర్తిచెయ్యడానికోసం యింకో వాయిదా వేస్తారు సాక్ష్యాలను విచారించిన రెండవ ఫర్‌దర్ క్రాస్ ఎగ్జామినేషన్‌కు యింకో వాయిదా పడుతుంది. ఇలా సెషన్స్ కేసు మూడు నాలుగు రోజులు విచారణ జరిగి ఒక తీర్మానానికి వచ్చే బదులు, 5, 6 వాయిదాల వారీగా, 7, 8 వాయిదాల వారీగా సెషన్స్ ట్రయల్ జరగవలసినటువంటి అవకాశం వస్తున్నది

దీనినిబట్టి సెషన్స్ ట్రయల్ అనేది సెషన్స్ కోర్టులో కనీసం అయిదారు 11-50 a. m.
మాసాలు తప్పితే ఒక సంవత్సరం వరకు జరిగే అవకాశమున్నది. ఇప్పుడువున్న ప్రొసీజర్ ప్రకారంగా ఒక వారం రోజులు, మూడు నాలుగు రోజుల్లో—సాక్షులను వెంటనే విచారించడం, తీర్మానం చేయడం జరుగుతుంది. ఇప్పుడు వున్నటువంటి ప్రొసీజర్ ముద్దాయిలకైతేనేమి, ప్రాసిక్యూషన్‌కైతేనేమి, సెషన్స్ కోర్టుకైతేనేమి, ప్రతి ఒక్కరికీ సులభంగా, సౌకర్యంగా వుంది. సెషన్స్ కేసెస్ వాయిదాల పద్ధతిలో జరిపి, ఒక కన్‌క్లూజన్‌కు వచ్చిన తరువాత, ఆయన ఒక జడ్జిమెంటు చెప్పిన తరువాతకూడా, మరి సెన్‌టెన్స్‌ను గురించి యింకో వాయిదా—ఒక కన్‌క్లూజన్ మీద చేశాడు అంటే, దానిపై మరొక సాక్షిని విచారించడం, మరొక వాయిదా జరగడం యీ విధంగా దఫాలవారీగా జరగడంతో ఆ సెషన్స్‌కేస్‌యొక్క సీరియస్‌నెస్ పూర్తిగా పోతుంది. ఇంగ్లండులోగాని, ఇతర పాశ్చాత్య దేశాలలో సెషన్స్ ట్రయల్ ఒకసారి ప్రారంభమైతే అది తుదివరకు ఒకేసారిగా జరుగుతుంది. ఎసెసర్స్, జూరీ ఉంటారు. వారంతా కూర్చుని ఏకకాలములో, ఒకేసారి సాక్ష్యాన్నంతా విచారించి, ఒక కన్‌క్లూజన్‌కు వచ్చి, ఒక తీర్మానాన్ని చెప్పడం జరుగుతుంది. మనం ఎసెసర్స్, జూరీ సిస్టమ్‌ను తీసివేసినప్పటికికూడా, సెషన్స్ జడ్జి ఏకధాటిగా ఒకేసారి వినడం, వేరేకేసులపై ధ్యాస లేకుండా, యీ కేసుపైనే పూర్తిగా తన యావత్తు ఎటెన్షన్ కేంద్రీకరించడం, ముద్దాయిలయితేనేమి, ప్రాసిక్యూషన్ వారయితేనేమీ, ఆ కేసు గురించే క్షుణ్ణంగా ఆలోచించడం, ఏదో ఒక తీర్మానానికి రావడం జరుగుతుంది ఇప్పుడు వున్న దానిలో. ఇప్పుడు కొత్త ప్రొసీజర్ ప్రకారంగా నయితే అది వాయిదాల ప్రకారం జరుగుతుంది. ఒకసారి విచారించి వాయిదా వేయడం, అలా వాయిదాలపై జరుగుతుంది. దీనివల్ల ఎలాంటి ఉపయోగం జరగక్కుండా పోవడమేగాక, జాప్యాలు జరగడానికి అవకాశం వుంటుంది. ఏ జాప్యాన్నయితే తొలగించడానికి మనం యీ సవరణ తీసుకొచ్చామో దానిని తొలగించక

పోవడమేగాక, దానిని పొడిగించడమే అవుతుందనేది స్పష్టమవుతున్నది – యీ మూడున్నర మాసాలలోపలనే. ఇంక కమిటర్ కోర్టులో మాజిస్ట్రేటు చేస్తున్న మి స్ప్రిరియల్ ఏర్ప్ అంతా కూడా పాపం సెషన్స్ జడ్జికి ట్రాన్స్‌ఫర్ చేశారు సాక్షులను పూర్తిగా తీసుకోవడం, వారిని బైండోవర్ చేయడం, చార్జ్ పెట్టడమో, డిస్‌చార్జు చేయడమో, లేక పైమాఫేసి కేసు వుందా లేదా అనేది యివన్నీ విచారించడం ఇదంతా జరుగుతుంది అంతేగాకుండా, ప్రత్యక్ష సాక్షిని వెనువెంటనే విచారించవలసిన అవసరం కూడా వస్తుంది ప్రత్యక్ష సాక్షిని ఇప్పుడు సెషన్స్ ట్రయల్ వాయిదావేస్తే ఏనాడు, వాడు వచ్చి సాక్ష్యం చెబుతాడో తెలియకుండా ఉంటుంది; కాబట్టి, ఇవన్నీ సాంగోపాంగంగా విచారించిన తరువాతనే పూర్వం వున్న ప్రొసీజరే చక్కగా వుండినది; దానివల్ల మంచి ఫలితాలు వచ్చినవి. ఇప్పుడువున్న ప్రొసీజరు వలన యిబ్బందులు కలుగుతున్నవి కలుగుతున్న వనే దృఢాభిప్రాయంతో. బార్‌లో వున్న ఇంచుమించు చాలామంది మెంబర్సు యీ బిల్లుకు తమ ఆమోదాన్ని తెలియ జేశారు. అందువల్ల యీ బిల్లును మూవ్ చేశాను. మూడున్నర మాసాలలో ఏమి అనుభవం వచ్చిందని భాట్టం శ్రీరామమూర్తిగారు అనవచ్చునుగాని, నేను మూడున్నర మాసాలూ ప్రతి రోజూ ఏదో ఒక కేసు–యిలాంటి కేసులు చేస్తున్నాను కాబట్టి, ఒక బిల్లు మంచిదా, కాదా అని తెలుసుకోవడానికి మూడు సంవత్సరాలు అవసరం లేదండి అది అమల్లోకి వచ్చిన వెంటనే దాని యొక్క ఫలితం కనబడుతుంది. బిల్లు యొక్క మెరిట్, రెలటివ్ మెరిట్ పరిశీలన చేసి చూస్తే పూర్వం వున్న ప్రొసీజరే చాలా సబలైనది దానివల్ల చాలా సులభంగా, సుకరంగా జరిగినదని ప్రతి ఒక్కరికీ విదితమయినది. మెరిట్స్‌లోకి యీ స్టేజ్‌లో పోవలసిన అగత్యం లేదు. మనం కావలిస్తే ప్రతి ఒక్కరి అభిప్రాయమూ దీనిపై తీసుకోవచ్చు. హైకోర్టు ఒపీనియన్ తీసుకోవచ్చు, ఇంపార్టెంట్ సెషన్సులాయర్స్ యొక్క ఒపీనియన్ తీసుకోవచ్చు, మెఫ్యూసిల్ సెషన్స్ బడ్జెట్ యొక్క ఒపీనియన్ తీసుకోవచ్చు, మాజిస్ట్రేట్స్ ఒపీనియన్ తీసుకోవచ్చు. ఇవన్నీ తెలుకున్న తరువాతనే, యీ సవరణ బాగోగులు తెలుకోవచ్చు. కాని, దీనిని పురిటిలోనే కొట్టివేయడం సబబుకాదని విన్నవిస్తూ గౌరవనీయులైన మంత్రిగారు తమ ఆజ్ఞేపణను ఉపసంహరించుకోవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—అధ్యక్ష, ఇప్పుడు గౌరవనీయులైన శ్రీ అయ్యపు రెడ్డిగారు ప్రవేశపెడుతూ చెప్పిన మాటలలో—అనేకమంది పెద్దల తాలూకు అభిప్రాయం కూడా తెలుసుకున్న తరువాతనే ఒక నిర్ణయాన్ని చేయవచ్చుననే మాట కూడా వారు చెప్పింది ముందుగా నేను ఉదహరిస్తున్నాను. అది వుదహరిస్తూ అటువంటి అభిప్రాయాలు సేకరించిన పిమ్మటనే యీ చట్టం ప్రవేశపెట్టబడిందనే విషయాన్ని నేను వారికి గుర్తు చేస్తున్నాను. ఉదాహరణకు లా కమిషన్ తాలూకు వివేదిక వుంది. ఇది '69లో యిది ఏ రకంగా అందజేశారో వారికి కూడా బాగా తెలుసు. తరువాత దేశంమొత్తంమీద...

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఇది ఇంట్రడ్యూస్ చేశారా ?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—నేను అపోజ్ చేయడానికి...

Mr. Deputy Speaker :—No, no. He is explaining.

Sri B. Sriramamurthy: Brief explanation from the Member who moves, వారు చెప్పారు. From the Member who opposes the motion, ఇప్పుడు అది జరుగుతున్నది. అందుచేత, ఇందులో వున్న విషయం నేను మనవి జేస్తున్నాను ...లాకమిషన్ నివేదిక నుంచి మనవిజేస్తున్నాను..

Sri C.V.K. Rao :—Point of order, Sir. Now this is only permitting brief explanatory statement from the Member who moves and from the member who opposes the motion, may, without further debate, put the question. That is one aspect. "Provided that where a motion is opposed on the ground that the Bill initiates legislation outside the legislative competence of the House, the Speaker may permit a full discussion thereon." Is he contending that it is outside the legislative competence of the House?

Mr. Deputy Speaker :—Actually this is not the full discussion.

Sri C.V.K. Rao:- His contention is that thing.

Sri B.Sriramamurthy:—I expect the Member to be more alert and more attentive. I have myself said that there is every Legislative competence for this Legislature to discuss and reduced the point and presented before the Speaker in the beginning itself. Let him not raise unnecessary points with a view to raise objections. కాంపిటెన్స్ వున్నదనే విషయాన్ని నేనే మనవి జేశాను. వారు నేను చెప్పేది విన్న తరువాత మాట్లాడితే బాగుంటుంది. ఇందులో వున్న విషయమేమంటే—లాకమిషన్ వారు కూడా ఆలోచించి—

I am quoting, Sir, "experience further has shown that Magistrates commonly commit practically all the persons brought before them by the police."

Sri S. Jaipal Reddy:—Point of order. The hon. Minister is discussing the merits of the motion. At this stage, can the merits of the motion be discuseed?

Mr. Deputy Speaker:—Now, he is opposing the motion, that is all.

Sri S. Jaipal Reddy:—True, Sir. On what ground? On the ground of the merits of the motion?

శ్రీ వి. శ్రీకృష్ణ :—మెరిట్స్ ఆఫ్ది కేసులోకి వెళ్లేముందు మనం ఒక విషయం డిసైడ్ చేయాలి. ఇదివరకు యిటువంటి యిస్యూ డిస్కషన్‌కు వచ్చినప్పుడు, ఏదయినాసరే, మోషన్ మూవింగ్ స్టేజ్‌లో ఎవరూ దానిని అపోజ్

చేయగూడదనే ప్రొవిజన్ మనకువుంది. మనం ఆ ప్రొవిజన్ కీపప్ చేస్తున్నాం. ఇట్లా అయితే, మేముకూడా రేపటినుంచి గవర్నమెంటు తీసుకువచ్చే ప్రతి మోషన్‌ను ఆపోజ్ చేయవలసి ఉంటుంది. ఆ ప్రొవిజన్ మనంకీపప్ చేస్తున్నామా, లేదా ? అది నేను తెలుసుకోదలచుకున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—అన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్. 'ప్రొవిజన్ యీజ్' యీజ్ గుడ్ యీజ్ ఎ రూల్' అని ఒక రూలింగు యిచ్చారు స్పీకర్ గారు. ఈ సభలో ఒక ప్రొవిజన్ వుంది. ఇనిషియల్ స్టేజ్‌లో, మూవ్ గ్ స్టేజ్‌లో ఏదీ ఏ మోషన్‌గాని అపోజ్ చేయగూడదని, మూవ్ చేసిన తరువాత, లెస్ డిస్కషన్ అయిన తరువాత, వారేదైనా హామీ యిస్తే అయ్యపురెడ్డిగారు విత్‌డ్రా చేసుకుంటారేమో.

12-00 noon శ్రీ సి. వి. కె. రావు :—ప్రతివారంలోనూ ప్రయివేటు మెంబరు డే—ఒక రోజు ఆ రోజుననే ప్రయివేటు మెంబరు ఒక తీర్మానంగాని, ఒక బిల్లుగానీ తేవడం జరుగుతుంది దానిని యినీషీయల్ స్టేజిలోనే అపోజ్ చేసేటట్లయితే ప్రయివేటు మెంబరు రోజును ప్రభుత్వం పూర్తిగా తనకువున్న మెజారిటీతో త్రోసిపారేస్తోందన్న మాట సభలో ఒక సత్సాంప్రదాయం గవర్నమెంటు ఏర్పరచింది. దానిని యీనాడు మంత్రిగారు యావిధంగా అధికారం తన చేతిలోకి తీసుకొని వ్యవహరించడం బాగాలేదు ఇప్పుడు ముఖ్యమంత్రిగారు కూడ సభలో లేరు—వారు లేనప్పుడు యిట్లా చేయడం బాగాలేదు ఈ బిల్లుమీద డిస్కషను అంగీకరిస్తే నష్టం ఏమిలేదు. ఈ బిల్లు వచ్చినంత మాత్రాన యీ బిల్లుతో అపోజిషను అంతా అంగీకరిస్తుందని లేదు. ప్రయివేటు మెంబరు బిల్లు అయినంతమాత్రాన ప్రతిపక్షమంతా అంగీకరించాలని లేదు కాని మంత్రిగారు పురిటిలోనే సంధి కొట్టే విధానం అవలంబించడం చాలా అన్యాయం అందువల్ల మంత్రిగారిని దూరదృష్టితో ఆలోచించమని కోరుతున్నాను. మిగతా మిత్రులను నేను యీ సందర్భంలో బలపరుస్తున్నాను.

ఒక గౌరవ సభ్యుడు :—ఒకసారి యీ బిల్లు యింట్రడక్షను అంగీకరించిన తరువాత యీ చర్చ అంతా ఎందుకు అంగీకరిస్తున్నారో అర్థం కావడం లేదు...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—భాట్టం శ్రీరామమూర్తిగారు యీ బిల్లును అపోజ్ చేస్తున్నారు

శ్రీ బి. శ్రీరామమూర్తి :—అధ్యక్ష, ఈ బిల్లు యింట్రడ్యూస్ చేయడంలో వున్న కారణాలు వారు చెప్పారు. నేను ఎందుకు అపోజ్ చేస్తున్నానో, ఎందుకు యిది ఇప్పుడు అవసరం లేదని చెబుతున్నానో నేను ఎక్స్‌ప్లయిన్ చేయాలి కదా. అల్టిమేట్‌గా వారు విత్‌డ్రా చేసుకుంటారా లేకపోతే యీ అపోజిషను నిలుస్తుందా అనేది తమరు చూడవచ్చు.

Sri S. Jaipal Reddy :—I raise a point of order. Whether the merits of any motion can be discussed at this stage?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—నేను యాడు కావడం లేదు. ఏ కారణంచేత ఇది అవసరమని చెప్పారో ఆ కారణాలతోనే యిది అవసరం లేదని నేను చెబుతున్నాను ...

Mr. Deputy Speaker :—Under Rule 96, the Minister is making a brief statement.

Sri C. V. K. Rao :—He is not making a brief statement. But he is making a long statement.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఇది చాలా సింపుల్ విషయం. మేజిస్టేటు కోర్టు సెషన్సు కోర్టు రెండూ ఉన్నాయి. మేజిస్ట్రేటు కోర్టులో సెషన్సు కోర్టుకు కమిట్ చేయవచ్చా, చేయకూడదా అనేది ఆలోచన చేస్తారు. కమిట్ చేయాలి అనుకున్న కేసులు మాత్రమే అక్కడకు వెడరాయి, తరువాత విచారణ అంతా అక్కడ జరుగుతూ ఉంటుంది ఈ మార్పువల్ల మేజిస్ట్రేటు కోర్టులో ఏమీ జరగదు. రికార్డు మాత్రం అక్కడకు పంపించడం జరుగుతుంది. మొత్తం విచారణ అంతా సెషన్సు కోర్టులోనే జరుగుతుంది. ఇందులో వున్న యింప్లికేషను యిది. Percentages of cases do not exceed 2%. ఇదీ యిందులో వున్న పరిస్థితి. నూటికి రెండు వంతుల కేసులు మాత్రమే యీ విధంగా యీ స్టేజిలో డ్రాపవుట్ అవుతున్నాయి తప్ప మిగతావి సెషన్సుకోర్టుకు వెళ్ళనే వెడుతున్నాయి. వారు పెద్దల అభిప్రాయం తెలుసుకోవాలన్నారు కాబట్టి నేను చెప్పాను. After careful consideration of all these things there is a specific mention about it in the Law Commission Report, 1969. అంచేత, ఏ రూపంలోనూ యిది సమర్థనీయంకాదనీ, దీని అవసరం లేదని, ప్రయోజనం లేదని, దీనివల్ల అన్ని విధాలా దండుగ అని ఇందులో చెప్పడం జరిగింది. ఆ కారణం వారు దృష్టిలో పెట్టుకోవలసి వుంటుంది. ఒకటి, యిప్పటికి మూడున్నర మాసాలైంది. రెండవది, యిప్పుడు ఒక ఎమెండుమెంటు పెట్టినప్పటికీ అమలులోకి రాదు, దీనికి ప్రసిడెంటు ఎస్సెంటు కావలసి వుంటుంది పైగా దీనికి వాలిడ్ రీజన్సు ఏమీ లేవు. వారు దేశం మొత్తమంతా తిరిగి చెప్పినది యిది. జూరిస్టులు, లీగల్ ఎక్స్‌పర్ట్స్, అయ్యపురెడ్డిగారి వంటివారు, యింకా పైవారు కూడా — దేశం మొత్తంమీద వున్న పెద్దలందరి అభిప్రాయం తెలుసుకొని చేసిన పని యిది. వారు ఒక సవరణ కావాలనుకుంటే ఇంకొకసారి — ఎప్రోప్రియేట్ బైములో తీసుకువచ్చి చేయవలసిన అవసరమున్నదని చెప్పవచ్చు. ఈ స్టేజిలో దీనిని యింట్రడ్యూస్ చేయవద్దు, ఆయన ప్రవేశపెడుతున్నారు, నేను వ్యతిరేకిస్తున్నాను. అదే విధంగా పాస్చర్సు తీసుకురావద్దు అని మనవిచేస్తూ వారు దీనిని విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను. I request the hon'ble Member to withdraw it and chose some other appropriate opportunity to do that if necessary.

Mr. Deputy Speaker :—If you insist, I will put it for vote.

Sri B. Sriramamurthy:—There are two ways. Either the Member can withdraw it or the Government has to agree. I made an appeal to him to withdraw.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (యెల్లారెడ్డి):—అధ్యక్ష, మన దగ్గర ఒక ప్రొసీడిషన్, ప్రొసీజరు ఉన్నది. నానఫిషియల్ బిల్లులు తీసుకువచ్చినప్పుడు దానిమీద డిస్కషను అయిన తరువాత కానీ మంత్రిగారికి దానిని వ్యతిరేకించడానికి అవకాశం ఉండదు. అట్లా కాకుండా యిప్పుడు మొదటికోనే మంత్రిగారు దీనిని వ్యతిరేకించడం అంటే విచిత్రంగా ఉంది. దీనిపైన డిస్కషను జరగాలని నేను చెబుతున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి:—మొదటనే వారిని విత్‌డ్రా చేసుకోమని నేను చెబుతున్నాను .....

Mr. Deputy Speaker :—At this stage, how can he withdraw.

The motion is moved.

Sri B. Sriramamurthy :—At this stage, either he has to withdraw or I have to allow the passage of the motion. నాకు అభ్యంతరం లేదు. ఫుల్ లెంగ్తు డిస్కషను వస్తుంది, దీనిని తిరిగి యీ స్టేజిలో అపోజు చేయకుండా వదలిపెట్టడానికి కూడా నాకు అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను. కానీ యీ స్టేజిలో దీనిని ప్రవేశపెట్టవలసిన అవసరమున్నదా, ఏ మేరకు వున్నది, ఎప్పుడు పెట్టితే బాగుంటుంది అనేది ఆలోచించమని మాత్రమే చెబుతున్నాను. గత 15-20 ఏండ్లనుంచి కూడా ఇంట్రడక్షను స్టేజిలో అపోజు చేయవద్దు అని నేనూ అడిగాను, అందరూ అడిగారు, అది ఒప్పుకోవడం జరిగింది. కానీ ప్రతిదీ యీ విధంగా పెట్టితే బాగుంటుందా అనేది ఆలోచించమని అడిగాను. తిరిగి ఆలోచన చేయండి, యీ స్టేజిలో పెట్టవలసిన అవసరమున్నదా, మూడున్నర మాసాల అనుభవంలోనే ఎందుకు దీనిని తెస్తారు అని మాత్రమే నేను అంటున్నాను. దీనిని అపోజు చేయకుండా దీనిని అంగీకరించడానికి కూడా నాకు అభ్యంతరం లేదు. Let him consider. If he still feels it is necessary, I have no objection.

12-10 p.m. Sri S. Jaipal Reddy:—I have a point of order. The legislative competence of the Bill has been agreed to on all hands. Even the Government agreed about the Legislative competence of the Bill. When once the legislative competence of the Bill is agreed to, can the permission be denied by the House? I want your ruling.

Mr. Deputy Speaker:—It is for the House to decide.

Sri S. Jaipal Reddy:—No. You actually hear the Government before you put it to the House.

Non-Official Resolution:

re: Fixation of rates for crops, construction of godowns, supply of fertilisers, cridit fecilities to ryots, etc, (moved by Sri M· Nagi Reddy)

(Mr. Deputy Speaker was about to put it to the House for introduction)

Sri B. Sreerama Murthy:—There is no voting, Sir. It is for the honourable member to see whether he withdraws. If he is not prepared and if he does not withdraw it is not opposed and it is being agreed to for its passage and it is for him to say something.

Mr. Deputy Speaker:—The question is:

"That leave to introduce the Criminal Procedure Code (Andhra Pradesh Amendment) Bill, 1974 be granted."

The motion was adopted and the Bill was introduced. (Sri C.V.K. Rao saying that it is the contempt, walked out)

(ii) Non-Official Resolutions.

Re: Fixation of rates for crops, construction of godowns, supply of fertilizers, credit facilities to ryots,etc,.

(Sri M. Yellappa in the Chair)

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—నాగిరెడ్డిగారు ప్రతిపాదించిన అనధికార తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. రైతుకు సంబంధించినంతవరకు రైతు పండించే ప్రతి పంటకు గిట్టుబాటు ధర ఉండాలనేది మంచి అంశం. ప్రతి ఫిర్కా కేంద్రంలోను గోడౌన్స్ లేకపోవడంవల్ల వర్షానికి రడిసిపోవడం, అగ్ని ప్రమాదాలవల్ల ధాన్యం మొదలైనవి నష్ట పోవడం. మొదలైనవి జరుగుతున్నాయి. అందువల్ల ఫిర్కా కేంద్రాలలో గోడౌన్స్ ఉంటే అగ్ని ప్రమాదాలకు వర్షానికి గురికాకుండా ధాన్యం కాపాడుకోడానికి వీలుంటుంది. అంతేకాక గోడౌన్స్‌లో ధాన్యం నిలువవుంచి స్టేటు బ్యాంకువంటి వాటినుంచి అప్పు తీసుకునే సదుపాయంకూడా కలుగుతుంది. రేటు పెరిగినప్పుడు ధాన్యం అమ్ముకునే అవకాశం రైతులకు ఉంటుంది, వ్యవసాయ పరికరాలు దొరకడంలేదు. ఫర్టిలైజర్లు దొరకడంలేదు. పూల్ ఐనా నాన్ పూల్ ఐనా ఇంతవరకు మనం కేంద్రంనుంచి రావలసింది దిగుమతి చేసుకోలేకపోయాం. దిగుమతి చేసుకున్నది కూడా విశాఖపట్టణంలోనో కాకినాడలోనో ఉండిపోతున్నదేకాని జిల్లాలకు తరలించబడడంలేదు. వాగన్లు లేవనుపల్ల తరలించబడడం లేదంటున్నారు. రైళ్ళలోకాని లారీలలోకాని కేంద్ర ప్రభుత్వంనుంచి రావలసింది తెప్పించుకుని జిల్లాలకు తరలించాలని మనవిచేస్తున్నాను. వ్యవసాయ పరికరములు, పారలుకాని గడ్డపారలుకాని బండిపట్టాలుకాని, నాగలి కర్రులుకాని దొరకడంలేదు. అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ అన్ని జిల్లాలకు సరఫరా చేయలేకపోతున్నది. స్టాకు లేదు అంటున్నారు. వ్యవసాయ పరికరాలు రైతులకు అందుబాటులో ఉండేట్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. క్రెడిట్ ఫెసిలిటీలదేవు మనీ లెండర్సునుంచి నాలుగైదు

రూపాయిల వడ్డీకి తెచ్చుకుని చాలా అన్యాయమైపోతున్నారు. అట్లాకాక స్టేట్ బాంకు నుంచి బ్రాంచీజరును సింప్లిఫైచేసి అనతి కాలంలో అప్పులు రైతులకు లభించేట్లు చూడాలని కోరుతున్నాను. పంటకు అవసరమైన కాలంలో అప్పు లభించేట్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఈ తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. దామోదరరావు :—అధ్యక్ష, నాగిరెడ్డిగారు ప్రతిపాదించిన అనధికార తీర్మానాన్ని బలపరుస్తూ కొన్ని విషయాలు మనవిచేయదలచుకున్నాను. రైతు పండిస్తున్న పంటకు ఎప్పుడు ఏ ధర వస్తుందో తెలియకుండా ఉంది. ప్రభుత్వ పక్షాన రైతు పండించే ప్రతి పంటకు, ధాన్యమైనా మిరపకాయ ఐనా పొగాకు ఐనా మరే పంట ఐనప్పటికి, మొదటనే ధర నిర్ణయం చేసినట్లయితే రైతు ఏ సరుకు పండిస్తే గిట్టుబాటు అవుతుందో దానినే పండిస్తాడు. ఆ విధంగా రైతుకు సౌకర్యం కలుగచేసినట్లు అవుతుంది. దీనిని ప్రభుత్వ బాధ్యతగా తీసుకుని ఉత్పత్తి ధరను మొదటనే తెలపడం అవసరమని మనవిచేస్తున్నాను. రైతులకు సౌకర్యంగా ఉండే టట్లు గోడౌన్స్ పెట్టలేదు. ఎక్కడో కొన్నిచోట్ల ఉన్నాయి. అవికూడా కొందరు వ్యాపారస్తులకు ఉపయోగపడుతున్నాయి కాని రైతులకు ఉపయోగపడడంలేదు. గోడౌన్స్ సక్రమంగా మెయిన్‌టెన్ చేసినట్లయితే రైతు తాను పండించిన పంటకు సరైన ధర వచ్చినప్పుడు మార్కెట్‌కు పంపుతాడు. ఇప్పుడు గోడౌన్ సౌకర్యం లేనందువల్ల ఏదో రేటుకు కక్కుర్తిపడి దళారులకు అమ్ముకోవలసి వస్తున్నది. గోడౌన్స్ సౌకర్యం ఉంటే దళారులకు ఆ విధంగా అమ్ముకునే దురవస్థ తప్పుతుంది. రైతులకు సహాయం చేసినట్లు అవుతుంది.మధ్య దళారీల లాభం అరికట్టినవారం అవుతాము. ప్రతి తాలూకా లెవెల్‌లోను, ఫిర్కా లెవెల్‌లోను గోడౌన్స్ కట్టడం అవసరమని మనవిచేస్తున్నాను. రైతులకు ఏ ఏ ఎరువులు ఎంతెంత కావాలో తెప్పించి రైతులకు అమ్మించడం ప్రభుత్వ ప్రధాన కర్తవ్యంగా గుర్తించాలని మనవి చేస్తున్నాను. రైతులకు కంట్రోల్డ్ కమోడిటీలు సరిగా అందడంలేదు. సలాకలకు ఇనుము కావాలన్నా, గాడెలకు సిమెంటు కావాలన్నా, దొరకడంలేదు. అది బజారులో సక్రమమైన ధరకు ఇప్పించే పద్ధతి లేదని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం ఇప్పుడైనా గుర్తించి అటువంటి వారికి అవసరాలకు అమ్మించే ఏర్పాట్లు చేయాలి. కర్రుకాని పారకాని గడ్డిపారకాని ఏ ఇంప్లిమెంట్ కావాలన్నా ఓపెన్ మార్కెట్‌లో తప్ప రైతులకు దొరకడంలేదు. 40/60 అని పెట్టిన పరిశ్రమలు రైతులకు ఏ మాత్రం ఉపయోగపడడంలేదని మనవిచేస్తున్నాను. వ్యాపారం చేసుకునేవారికే అందు తున్నాయి కాని రైతులకు అందడంలేదు. సరైన సంస్థలద్వారా రైతులకు అందించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—అధక్ష, ఈ అనధికార తీర్మానంలో నాలుగు భాగాలున్నాయి. నాలుగూ ఒక దానిపై మరొకటి ఆధారపడ్డాయి. ప్రతి పంటకు ఒక ధర నిర్ణయం చేయాలి అనేది మొదటిది. అది ఎందుకు అవసరం అవుతుం దంటే—రైతుకు విత్తనాలువేసే సమయానికి పెట్టుబడి లేక అప్పులు తెచ్చి చాలా

పెట్టుబడిపెట్టి పండిస్తాడు. పంటను అమ్ముకునే సమయంలో బాకీదారుడు తన మీద వత్తిడి చేయడంవల్ల ఏదో ఒకమైన ధరకు మార్కెట్‌కు తెచ్చి నష్టానికి అమ్ముతున్నాడు. దీనిని ఆసరాగా తీసుకుని కమిషన్ వ్యాపారస్థులు, ధాన్యం వ్యాపారంచేసే పెద్ద పెట్టుబడిదారులు రైతుల అవసరాలు గుర్తించి తక్కువకు కొని నిలువచేసి బ్లాక్‌మార్కెట్‌లో అమ్ముతున్నారు. ఒక రేటు ఫిక్స్‌చేసి అంతకంటె తక్కువకు అమ్మడానికి లేదని నిషేధం పెడితే తప్ప రైతులకు ప్రయోజనంలేదు రెండవది, గోడౌన్ విషయం. ప్రతి రైతుకు తన ఇంట్లో నిలువచేసుకునే సౌకర్యం ఉండదు ప్రస్తుత పరిస్థితులలో ఎర్రాకాలంవల్లకాని ఎలుకలవల్లకాని దొంగలవల్లకాని అగ్ని ప్రమాదాలవల్లకాని పంటను ఇంట్లో ఉంచుకునే ఆస్కారంలేదు. కనుక ప్రతి ఫిర్కాలోను ఒ గోడౌన్ ఏర్పాటుచేస్తే రైతులకు రక్షణ ఉంటుంది. మూడవ భాగం. కెమికల్ ఫర్టిలైజర్సు, అగ్రికల్చరల్ యింప్లిమెంట్సు. కెమికల్ ఫర్టిలైజర్సు గురించి వెయ్యిసార్లు చెప్పాము. రైతుకు చేదు లేదని ప్రభుత్వం ఒప్పుకుంటున్నారు దానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు కాని యింతవరకు తీసుకోలేదు. తీసుకోవాలని కోరుతున్నాను. ఉదాహరణకు కాటను విత్తనం వరలక్ష్మి విత్తనంకావాలి. రైతుల డిమాండుంది. మైసూరు వెళ్లి పది రెట్లు ధర యిచ్చి తెచ్చుకుంటున్నారు. ఆ విత్తనం ప్రభుత్వం తయారు చేసే ఏర్పాట్లు లేవు ఫర్టిలైజర్సు బ్లాకు మార్కెట్టులోకి పోతున్నవి కాని రైతులకు అందడం లేదు. దీని గురించి పదేపదే చెప్పడంవల్ల ప్రయోజనం లేదు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. చివరది, బ్యాంకులద్వారా కోఆపరేటివ్ సొసైటీస్ ద్వారా రైతులకు అప్పులు ఏర్పాటు చేయడం చాలా అవసరం. ఈ నాడు రైతులకు అప్పులు పుట్టడం చాలా చక్కపెగా ఉంది ఉదాహరణకు చెబుతున్నాను. ఈ నాడు ఆటో రిక్షాగాని లారీగాని చిన్న పరిశ్రమ గాని పెట్టుకుంటానంటే ప్రభుత్వం అప్పు యిస్తున్నది గాని రైతుకు అప్పు పొరుడం లేదు ఈ నాడు ఏమీ లేకుండానే ఒక లారీడ్రయివరు అప్లయి చేసినట్లయితే కోఆపరేటివ్ సొసైటీలో లక్ష రూపాయలు అప్పుగా యిస్తున్నారు. లారీ అనేది యిట్ ఈజ్ ఏ మూవింగ్ వెహికల్. సెక్యూరిటీ కూడా లేదు. లక్ష రూపాయలు యిస్తున్నారు. ఆటో రిక్షావారికి 15000 రూపాయలు యిస్తున్నారు. కాని రైతుకి అప్పు కావాలంటే లాండ్ మార్టుగేజి బ్యాంకచుట్టూ తిరిగితే అడిగిన దానిలో పదో వంతో ఆరో వంతో యిస్తున్నారు. ప్రాపర్టీ సర్టిఫికేట్సు ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్సు అడిగి కొంచెం పెట్టెన్స్ బిచ్చం యిచ్చినట్లుగా రైతులకు యివ్వడం జరుగుతున్నది. రైతు ఎక్కడికీ పోడు, నైతికంగా పై స్థాయిలో ఉన్నాడు సెక్యూరిటీగాభూమి ఉంటుంది హౌస్ ఉంటుంది. అప్పుతీర్చేవరకు నిద్రపోడు. సెక్యూర్డ్ డెట్ క్రిందవస్తుంది. అందుచేత రైతుకు యితోధికంగా సహాయం చేయడం మంచిది ఈ రిజల్యూషన్‌లో నాలుగు భాగాలు ప్రభుత్వం ఆమోదిస్తుందని ఆశిస్తున్నాను.

12.20 p. m.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్ష, ఈ రిజల్యూషనును మంత్రివర్గం ఏకగ్రీవంగా ఆమోదిస్తే బాగుంటుంది. న్యాయంగా యిది వారి దగ్గరనుంచి రావాలి. అందుచేత వారు దీనిని బలపరిస్తే,అఫీషియల్ తీర్మానం వస్తే ఈ తీర్మానాన్ని ఉపసంహరించుకొనడానికి అభ్యంతరం లేదు. ఒక పాయింటు చెప్పినట్లయితే సరిపోతుంది. రైతు దగ్గర ధాన్యం వున్నప్పుడు ధాన్యం ధర 57.75 రూపాయలని గవర్నమెంటు నిర్ణయించారు ఇప్పుడు మార్కెట్టు ఎంత ఉందిఁ అదే ధాన్యానికి 110 రూపాయలుంది. ఉన్నప్పుడు మిగిలిన 53 రూపాయలు ఏమైనవిఁ ఎవరి దగ్గరకు చేరినవిఁ నిజంగా రైతు మీద ప్రేమ ఉందని చెబుతున్నారు కదుర్లు. ఆ కదుర్లు చెప్పేముందు ఒక సారి ఆలోచించండి. రైతు 57 రూపాయల దగ్గర అమ్మేసుకున్నాడు. ఇప్పుడు మార్కెటులో 110 రూపాయలకు ధాన్యం అమ్ముతున్నది. ఈ 53 రూపాయలు దళారుల చేతిలోకి మిల్లర్ల చేతిలోకి పోయింది. రైతుకి రావడం లేదు. 70 శాతము రైతులు కళ్లంలో అమ్మేసుకున్నారు. వ్యవసాయ కార్మికులురైతులుకష్టపడి ధాన్యం పండిస్తే 57 రూపాయలకు అమ్ముకుని యిప్పుడు 110 రూపాయలకు కొనుక్కోవలసినదుర్గతి పట్టింది. వ్యవసాయకార్మికుల సంగతి వేరే చెప్పనక్కర లేదు. ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారం అమ్మిన రైతులకు తరువాత రేటు రావాలంటే వారు సరియైన ధర వచ్చేవరకు గోడౌను సిస్టం ఉన్నట్లయితే గోడౌనులో పెట్టుకొని బ్యాంకు లనుంచి అప్పులు తెచ్చుకుని సరియైన ధర వచ్చినప్పుడు అమ్ముకుని అప్పు తీరుస్తారు. మధ్యదళారుల చేతులలో పడకుండా కాపాడడం జరుగుతుంది. ఫర్టిలైజర్సు ప్రాబ్లం ఉంది. అసెంబ్లీలో సంవత్సరంనుంచి చెప్పగా చెప్పగా ప్రభుత్వం సరే అన్నారు. అందరూ ఆందోళన చేయగా రైతులు తిరుగుబాటు చేసే పరిస్థితి రాగా ప్రయివేటు వ్యాపారస్థుల దగ్గర ఉన్న కెమికల్ ఫర్టిలైజరు, పూల్, నాన్-పూల్ కూడా డిస్ట్రిబ్యూషన్ సిస్టం ప్రభుత్వం చేతిలో పెట్టుకుంది. ప్రకటనలు మాత్రం రోజూ రేడియోలో కార్డు సిస్టం చేశాము, ఆ ప్రకారం వచ్చేస్తుందన్నారు. స్వాతి వానకు ముత్యపు చిప్పలు ఎదురు చూసినట్లు కార్డులకోసం రైతులు ఎదురుచూస్తున్నారు. సైము వచ్చింది, చెరుకుకు సైము వచ్చింది పసుపునకు సైము వచ్చింది, ఆరటికిసైము వచ్చింది. దమ్ములో ఫర్టిలైజరు వేస్తేనే గాని పంటలు పండవు. రైతాంగానికి సప్లయి చేసే స్థితి ఉందాఁ అన్ని జిల్లాలకు కార్డ్సు సప్లయి చేశామన్నారు. మా పశ్చిమగోదావరి జిల్లా లో ఒక్కరికి కూడా ఒక రైతు చేతికి కూడా కార్డు రాలేదు. కార్డుగురించి ఆస్థి విపరాయి చెప్పడం కరణాలకు కార్డు ఒక్కంటికి పదిరూపాయలు ముడుపు చెల్లించుకోవడం జరిగింది. దానిని ప్రభుత్వం అరికట్టలేకపోయింది. ముడుపులు చెల్లించినప్పటికి కార్డులు మాత్రం రైతుల చేతిలోకి రాలేదు. ఎప్పుడైతే రాలేదో బి. డి. ఓ. గాని ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు గాని యితర ఆఫీసర్సు ఎవరైనా గాని వచ్చినటువంటి కోటాను రైతులకు యిచ్చినట్లుగా తయారు చేసి బ్లాకుమార్కెట్టులో అమ్మేస్తున్నారు. పాలసీ నిర్ణయం తీసుకుని సంవత్సరం గడచినప్పటికీ యింతవరకు రైతుల చేతిలో కార్డు పెట్టలేక పోయింది. ప్రయివేటు వ్యాపారస్తులచేతినుంచి డిస్ట్రిబ్యూషను తీసివేయడానికి

వారికి యిష్టంలేదు. దానికి అనేక కారణాలున్నాయి. ఎందుచేతనంటే ఒక్కొక్కరికి సంవత్సరానికి మూడువేల టన్నులు, నాలుగువేల టన్నులు ప్రయివేటు వారికి అలాట్మెంటున్నాయి వారంతరు రైతాంగానికి కంట్రోలు రేటుకి అమ్మలేదు బ్లాకులో అమ్మేస్తున్నారు. మా టౌన్లో రణుకులో చాలవరకు జయలక్ష్మి ఫర్టిలైజరు ప్రయివేటు సంస్థ వారికి వచ్చినటువంటి మొత్తం మెన్యూర్స్‌ని ఎవరిపేర్లో వ్రాసి డిస్ట్రిబ్యూటు చేశారు. కోటీ యాభై లక్షల రూపాయలు బ్లాకుమనీ వచ్చింది. అటువంటివారు కాంగ్రెసులో పి సి. సి. మెంబర్సు. మంత్రిగారు అక్కడికి వెళితే వారి కారులోనే వారి ఆతిథ్యం స్వీకరించాలి అందుచేత హోల్‌గాని నాన్‌హోల్‌గాని డిస్ట్రిబ్యూషన్ తీసుకోవాలని ఎన్నోసార్లు చెబితే చివరకు తీసుకోవడం జరిగింది. ఆచరణలో పెడుతున్నారా ? పెట్టడంలో తాత్సారం చేస్తున్నారు. ప్రయివేటు వ్యక్తుల మీద అభిమానానికి లోనై రైతాంగాన్ని నష్టపరుస్తున్నారు. అందుచేత ఈ తీర్మానాన్ని పాసు చేయడమే కాకుండా. రక్షణమే ప్రభుత్వం చర్యతీసుకోవాలి రెడ్‌సాయిల్ రైతులు గోల చేస్తున్నారు. కంపెనీలు రైతులకు అప్పుగా మెన్యూర్స్ యిస్తున్నారు. పొగాకు అమ్మిన తరువాత జమపెట్టుకొంటున్నారు. వారికి కార్డుమీద వచ్చేది కంపెనీకు ఎలాట్ చేయండి అని రైతుల కోర్కెను మన్నించకుండా జయలక్ష్మి ఫర్టిలైజర్సు వంటి మధ్యవర్తులకు మిక్సు చేసి యివ్వడానికి అంటే రెండు బస్తాల్లోది మూడో బస్తాలో కలపడం, దానికోసం బస్తాకు 15 రూపాయలంచొప్పున ప్రయివేటువారికి ముడుపు చెల్లించడానికి మార్గం చూపిస్తున్నారు దానిని ఒప్పుకొనడానికి వీలులేదని ముఖ్యమంత్రిగారికి మెమోరాండం యివ్వడం జరిగింది మెన్యూర్స్ రైతులవరకు వచ్చేసరికి ఎన్నో యిబ్బందులు పడుతున్నారు. కార్డు సిస్టం ఖచ్చితంగా అమలుజరిపి రైతులకు మెన్యూర్సు అందచేయాలని మనవిచేస్తున్నాను.

నాగిరెడ్డిగారు పెట్టిన తీర్మానము చాల బాగా వుంది. ఉన్న ఇబ్బందులను 12.30 p m
దృష్టిలో పెట్టుకొని ధాన్యము రేటు విషయము చెప్పారు. రైతులకు దక్కడము లేదు. ఇతరులకు దక్కుతున్నది. ఎరువుల విషయము చెప్పారు. మేము చెప్పిన వన్ని నిజాలు. ఈ యిబ్బందులన్నీ రఫ్పించడానికి వీలు అవుతుంది కనుక దీనిని వారు కూడ ఏకగ్రీవముగా ఆమోదించాలని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—ఈ తీర్మానమును ప్రభుత్వము వ్యతిరేకిస్తుందని నేను అనుకొనడము లేదు: నా ఉద్దేశ్యాన్ని ప్రభుత్వము వమ్ము చేయకుండా వుంటుందని ఆశిస్తున్నాను. దేశములో నూటికి 80 మంది వున్న రైతులకోసము చేసే కనీస సంస్కరణే తప్ప దేశములో వీమీ విప్లవమును తీసుకుని రావు. మధ్య దళారుల చేతుల్లో పడకుండా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందడానికి, కన్‌స్యూమర్‌కి లాభసాటిగా వుండే నిధానమును అవలంభించడానికి వీలవుతుంది. అది కాదు, మధ్య దళారీలను బలపరుస్తాము అంటే అపోజ్ చేయవచ్చు. గోడౌన్స్ సౌకర్యములు లేకపోవుటవల్ల, పెస్టువల్ల, రోడెంట్స్‌వల్ల చాల భాగము ఆహార ధాన్యాలు దుర్వినియోగమవుతున్నవి. వీటినుంచి రైతును రక్షిస్తున్నామని ప్రభుత్వ

మనుకొన్నపుడు గాది క్రింద పందికొక్కులు ఈ ఆహారమును పూర్తిగా తీసివేయకుండా కాపాడడానికి పూనుకోవాలని మనవిచేస్తున్నాను. ఇక గోడౌన్స్‌ని కట్టించడము కష్టమా అని అడుగుతున్నాను. అది కూడ అంగీకరించడానికి సులువైనదే అని విన్నవిస్తున్నాను. ఎరువుల పంపిణీ విషయములో చాల సహకారము చేస్తున్నారు. వ్యవసాయ పనిముట్లు విషయములో ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషను పెట్టాము. వ్యవసాయదారులకు పనిముట్లు సప్లయి చేయడానికి సహాయపడుతున్నామని చెప్పారు. ఈ పరిపాలనా విధానము సామాన్య రైతులకు ఉపయోగించడానికి ఎందుకు పూనుకొనకూడదు? దీనిని అంగీకరించడానికి కూడ ప్రభుత్వమునకు ఏమి అభ్యంతరము వుంటుందో నాకు అవగాహన కావడము లేదు. ఈనాడు దేశానికి పనిపాటలు, ఉత్పత్తి విధానము లేవారిద్వారా జరుగుతున్నది. ధనవంతులు లేనివారిని పీడించడము మినహా కష్టించి చేసే మనుష్యులు కారు కష్టించి పనిచేసే మనుష్యులు తమ శరీర శ్రమతో ఆస్తిపాస్తులను పెంచడమేకాకుండా ప్రజలకు ఉపయోగపడే ఆహార సరుకులను తయారు చేస్తున్నారు. మారకపు వస్తువు డబ్బు. ఆ డబ్బు కొద్ది మంది చేతుల్లో మాత్రమే వుంది. దానిని సహాయకారిగా కష్టము చేసే వారికి క్రెడిట్ రూపములో యివ్వాలనడము తప్పా అందువల్ల తీర్మానములోని 4 అంశాలను ప్రభుత్వము అంగీకరించవచ్చు. ఏ రూపములో చూసినా ప్రభుత్వానికి అసమ్మతమైనవి కావు. దీనిని అంగీకరించడము ద్వారా ప్రభుత్వము తన సదుద్దేశ్యాన్ని ఋజువు చేసుకొంటుందని, ఋజువు చేసుకోవాలని హెచ్చరిస్తున్నాను. కొత్త మంత్రిగారు సమాధానము చెబుతారో, మధ్యస్థ మంత్రిగారు చెబుతారో, పాత మంత్రిగారు చెబుతారో తెలియదు కాని దీనికి అడ్డు తగలడము ఏ విధముగాను సవ్యముగా వుండదు. దీనిని అంగీకరిస్తే పేద రైతులకు హామీ యిచ్చినట్లు అవుతుంది. చేయవలసిన కార్యక్రమము వుంటుంది. మాట్లాడమని మీరు దయతో నాకు అవకాశమిచ్చినందుకు తమకు కృతజ్ఞతలు చెప్పుకొంటున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, పంటల విషయము చాల ముఖ్యమైనది. వాటికి ఒక రేటు ఫిక్స్ చేయాలి. లేకపోతే యిష్టానుసారము పెంచడము జరుగుతున్నది. ఒక సరియైన రేటు వుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను. కనీసము ఫిర్కా కేంద్రాలలో అయినా గోడౌన్స్ వుండాలి. కేంద్రము నుంచి వచ్చే పూల్, నాన్ పూల్ ఫెర్టిలైజర్స్ వాగన్స్ కొరతవల్ల తీసుకొని రాలేకపోతున్నట్లు చెబుతూ వుంటారు. మనకు ఎంత కోటా రావాలో అంతా తీసుకు రావడము లేదు సరి కదా కనీసము అలాట్ అయినదయినా తీసుకురావడానికి తగు చర్యలు తీసుకోవాలి. వాగన్స్ ప్రభుత్వానికి దొరకడము లేదు అంటే చాల విచిత్రముగా వుంది. లారీలద్వారా తీసుకువస్తామని అన్నారు. అదీ ఇంతవరకు లేదు. సకాలములో అందచేయకపోతే ఏమి లాభము వుంటుంది? వ్యవసాయదారులకు కావలసిన పనిముట్లు దొరకడము లేదు. డబ్బు కలవారికి దొరుకుతున్నవి. డబ్బు లేని పేదవారికే యిబ్బందులు అన్నీను. వీరికి లోన్స్ యివ్వాలంటే బ్యాంక్స్ వెనుకకు పోతున్నాయి. రైతుకు అవసరమైన అప్పును బ్యాంక్స్‌ద్వారా యిప్పించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ యస్. నారాయణరెడ్డి (పెనుకొండ) :—అధ్యక్ష, రైతుకు కావలసిన సామగ్రి పనిముట్లు గాని ఎరువులు గాని, విత్తనాలు గాని వాటిరేట్లు ఏ పంట కాలములో ఎట్లా మారుతూ వుంటాయో వాటిని అనుసరించి రైతు పండించే పంటకు కూడ రేటు నిర్ణయించవలసి వుంటుంది. రైతు పండించిన ధాన్యానికి క్వింటాలు రూ. 85 లు వ్యవసాయ పనిముట్ల విషయములో అగ్రోఇండస్ట్రీస్ కార్పొరేషను పెట్టాము. అని ఫిక్స్ చేయకుండా మారుతున్న ధరలనుబట్టి రైతు పండించే ధాన్యానికి కూడ ధర ఫిక్స్ చేయాలి. యూరియా రూ 52 లు వున్నప్పుడు, పనిముట్లు తక్కువ రేటుకు దొరుకుతున్నపుడు క్వింటాలు ధాన్యము రూ. 85 లు ఫిక్స్ చేస్తే యూరియా ధర రూ. 100 లు అయినపుడు, పని ముట్లు ధర పెరిగినపుడు, రైతుకు కావలసిన నిత్య జీవితావసర వస్తుపుల ధరలు పెరుగుతున్నప్పుడు అదే రేటు ధాన్యానికి వుంటుందని నిర్ణయిస్తే బాగుండదు. మారుతున్న పరిస్థితులనుబట్టి రైతు పండించే పంటకుకూడ ధరను మార్పుచేస్తూ వుండాలని కోరుతున్నాను. పరపతి సౌకర్యాలు, రైతు పంట పెట్టేటపుడు వారిదగ్గర ఏమీ డబ్బు వుండదు. పెట్టుబడి పెట్టేదానికి రైతుకు యోగ్యత లేకు దా పోతుందో అప్పుడు తాను పండించే పంటకూడ దెబ్బ తింటుంది. సకాలములో పంట పెట్టుకోలేడు. రైతుకు ఎద్దులు కావాలి. పనిముట్లు కావాలి. విత్తనాలు కావాలి. ఎరువులు కావాలి. రైతు దగ్గర డబ్బు వుండదు. అప్పు చేయవలసి వస్తుంది. అప్పు యిచ్చేవారు వుండరు. వడ్డీ వ్యాపారస్థుల దగ్గర హెచ్చు వడ్డీకి తెచ్చుకొంటాడు. పంట పచ్చిన వెంటనే వడ్డీ వ్యాపారుల ధాటికి తట్టు కొనలేక అప్పుడున్న మార్కెటు రేటుకు అమ్ముకొన వలసివస్తుంది. లాండ్ మార్టి గేజి బ్యాంక్స్ వున్నాయి. వారు దీర్ఘకాలిక ఋణాలు యిస్తారు. బావులు త్రవ్వు కొనడానికి, మోటార్స్ పెట్టుకొనడానికి, ఇంజన్స్ కొనుక్కొనడానికి అనుకూలమవు తున్నది కాని 6 నెలల పంటకు, 1 సంవర్సరం పంటకు రైతుకు పరపతి సౌకర్యము కల్పించడానికి పనిరాకుండా పోతున్నాయి రైతుకు కావలసిన స్వల్పకాలిక ఋణాలను యిచ్చే సంస్థను ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. పేద ప్రజలకు సహాయం 12.40 p.m. చేయాలి. షార్ టరమ్ లోన్స్ రైతుల చేతికి పంట వచ్చిన తరువాత తక్కువవడ్డితో వసూలు చేయాలని కోరుతున్నాను. రైతులకు చాలా చిన్న చిన్న ఇండ్లు వుంటాయి. వారు పండించిన ధాన్యం నిల్వ చేసుకోటానికి తగిన స్థలం, సౌకర్యాలు వుండవు. ప్రభుత్వం అడ్డె తీసుకున్నా ఫరవాలేదు కాని వారికి గిడ్డంగి సౌకర్యాలు కలుగచేయాలి. రైతులకు పరపతి సౌకర్యాలు, గిడ్డంగి సౌకర్యాలు, ఇతర సౌకర్యాలు కలుగచేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. ఎల్లారెడ్డి (ఇందుర్తి) : — అధ్యక్ష, రైతుల పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుంది. వారు పండించిన పంటలకు సరైన ధర రావడంలేదు. వారికి అవసరమైన వస్తువుల ధరలు మాత్రం విపరీతంగా పెరిగిపోయినాయి, ఈ మధ్య ఎరువుల ధరలు దాదాపు రెట్టింపు పెరిగాయి. 50 రూపాయలున్న యూరియా బస్తాను ప్రభుత్వం 110 రూపాయలకు పెంచింది. ప్రభుత్వ ఫ్యాక్టరీలో తయారైన

ఎరువు ధరనే ప్రభుత్వం రెట్టింపు పెంచితే రైతులు ఎలా వ్యవసాయం చేయగలరని అడుగుతున్నాను. రైతు పండించిన పంటల ధరలు మాత్రం గత సంవత్సరం ఎలా వున్నాయో అలాగే వున్నాయి కాని వాటి ధర మాత్రం పెంచలేదు. అన్నిటి ధరలు పెంచి తాము పండించిన పంటల ధరలు మాత్రం పెంచకుండా వుండటం, రైతులపై అమితమైన భారం వేయడం అన్యాయమని తెలియచేస్తున్నాను. రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధర వుండాలి. రైతులు ఎక్కువగా పండించాలంటే, దేశంలో కరువు కాటకాలు లేకుండా వుండాలంటే రైతులకు అవసరమైన వస్తువుల ధరలను చౌకగా ఇప్పించవలసివుంది. అన్నిటికంటె ముఖ్యమైనది ఎరువులు, మందులు. ఈ రెండింటి ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ రెండు కూడా రైతులకు చాలా అవసరమైనవి. పెస్టిసైడ్స్ ధరలు కూడా ఎరువులతో పాటు రెట్టింపు అయ్యాయి. ప్రభుత్వం యాజమాన్యంలో ఉయూనైన వాటి ధర కూడా పెంచడం అన్యాయం. విదేశాల నుండి దిగుమతి చేసుకొనే ఎరువుల ధరలు ఎక్కువగా వున్నాయి కాబట్టి ఆనష్టాన్ని పూడ్చుటానికి వీటిధరలు పెంచుతున్నామని చెప్పడం సరైనది కాదు రైతులపై ఇంతభారం వేయడం ఘోరం.ఏదైననష్టం వుంటే ప్రభుత్వమే భరించడం ధర్మంగా వుంటుంది. దీనిని ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించి రైతులకు అవసరమైన వస్తువులు ముఖ్యంగా ఎరువులు, పెస్టిసైడ్స్ తక్కువ ధరకు అందచేయాలని కోరుతున్నాను కొన్ని రాష్ట్రాల వారు ఇలా ధరలు పెంచడానికి అంగీకరించడం లేదు, వాటిని పునరాలోచించాలని కోరినట్లు తెలుస్తున్నది. కేరళ ప్రభుత్వం అలా అంగీకరించలేదని తెలుస్తున్నది. మన ప్రభుత్వం కూడా దీని విషయంలో నిర్ణయం తీసుకోవాలి. రైతులు మీద పడిన భారం ఎంత వున్నదో ఎప్పుడైన సర్వేచేశారా అని అడుగుతున్నాను. రిజర్వ్‌బ్యాంకు వారు కొన్ని అంకెలు ఇస్తున్నారు కాని అది సరైన సర్వే అని అనుకోటానికి వీలు లేదు. కనుక వెంటనే సర్వేచేసి వారిని ఆదుకోవడం అవసరం రైతులకు వస్తున్న ఆదాయం కంటె వారు పెడుతున్న ఖర్చులు ఎక్కువగా వుంటున్నాయి వారు పెట్టుబడి కూడా పెట్టలేని పరిస్థితికి వస్తున్నారు. ఎక్కడెక్కడ అప్పులు
12.50 p.m చేయడానికి వీలువున్నదో అక్కడల్లా అప్పులు తెస్తున్నారు. ఎన్నో బ్యాంకులు వున్నవి, అన్ని బ్యాంకుల నుండి అప్పులకొరకు పోతున్నారు, క్రెడిట్ సంస్థలనుండి అప్పులు తెచ్చుకుంటున్నారు, దాని ఫలితంగా అప్పుల భారము పెరిగి పోతున్నది. వ్యవసాయదారులు చాలా నష్టమైన పరిస్థితులలో వున్నారనేది ప్రభుత్వం గ్రహించాలి. సర్వే చేయించి అప్పులు భారము తగ్గించడానికి ఏమి చర్యలు తీసుకోవాలనేది ఆలోచించాలి. గిడ్డంగులు ప్రతి చోట వుండడం చాలా అవసరము, అవి లేకపోవడమువల్ల పంట రాగానే అమ్ముకోవలసిన పరిస్థితి ఏర్పడింది. చిన్నరైతులు అట్లా అమ్ముకునే సైములో ధరలు చాలా తక్కువగా వుంటున్నాయి, తరువాత ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. గిడ్డంగులు ఏర్పాటుచేసి వారి ధాన్యాన్ని గిర్వి పెట్టుకొని అప్పులు యిచ్చే ఏర్పాటు చేయాలి. అట్లా వారి అవసరము తీర్చుకొని ధరలు పెరిగినప్పుడు అమ్ముకునే పరిస్థితి వారికి కల్పించాలి. అట్లా ప్రతిచోట

గిడ్డంగులు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. లప్పకుండా ఎరువుల ధరలు, పెస్టిసైడ్స్ ధరలు తగ్గించాలి, గిడ్డంగులు నిర్మాణం చేయాలి, రుణాల గురించి సర్వే చేయించడానికి వెంటనే ప్రభుత్వము తగిన చర్యలు తీసుకోవాలని మనని చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. వెంకటరెడ్డి (గుత్తి) : అధ్యక్ష, నాగిరెడ్డిగారు ప్రవేశపెట్టిన అనధికార తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను ఈనాడు రైతుల మీద పడిన భారము యింతా అంతా అని చెప్పడానికి లేదు. రైతుకు సరైన రేట్సు లేక నానా బాధలు పడుతున్నారు. ప్రభుత్వము ఫలానా ధరకు కొంటామని నిర్ణయించవలసిన అవసరము వుంది. పోయిన సంవత్సరము యూరియా రేటు 54 రూపాయలు వుంటే ప్రభుత్వ కంట్రోల్సు రేటు 104 రూపాయలు అయింది. 28:28 పోయిన సంవత్సరం 74 వుంటే యీనాడు 132 అయింది, యీ విధంగా రసాయినిక ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిపోయినవి. పోయిన సంవత్సరము వున్న బ్లాకు మార్కెట్టు ధర యీ సంవత్సరము కంట్రోలు రేటుగా పరిగణింపబడుతున్నది. వ్యవసాయ ఖర్చులు పెరగడం వల్ల ప్రొడక్షన్ రేటు పెరిగింది. పెస్టిసైడ్స్ రేటు 50 పర్సంట్ నుండి 300 పర్సంటుకు పెరిగినది. ఉదాహరణకు కొన్ని పెస్టిసైడ్స్ రేట్సు గురించి చెబుతాను. పోయిన సంవత్సరం బి. హెచ్. సి. 22 50 లు వుంటే యీ సంవత్సరం 70 రూపాయలకు అమ్ముతుంది. ఇది కంట్రోలు రేటు. అటువంటప్పుడు ప్రభుత్వం రైతుల నుండి లెవి వసూలు చేసేటప్పుడు యివి అన్ని దృష్టిలో పెట్టుకొని గిట్టుబాటు అయ్యే రేటు, వరి ధాన్యానికి మిగతా పంటలకు యివ్వవలసి వుంటుంది. ఒపైపు ధాన్యము రేటు విపరీతంగా పెరిగిపోయింది. బీదవారికి కష్టంగా వుంటున్నది. తగ్గించాలంటున్నారు, మరొకవైపు అగ్రికల్చరిస్టుకు రేటు పెంచాలంటున్నారని మంత్రిగారు చెప్పవచ్చు. ఏదో విధంగా సబ్సిడీ యిచ్చి అయినాసరే ధాన్యం రేటు గిట్టుబాటు అయ్యే విధంగా చేస్తే తప్ప రైతు సర్వనాశనం అయిపోతాడని మనవి చేస్తున్నాను. గిడ్డంగులు ప్రతి ఫిర్కా లోనే గాదు ప్రతి ఊరిలో పెడితే బాగుంటుంది. వ్యవసాయ పరికరాలు చూస్తే, పోయిన సంవత్సరం పలుగు 12 రూపాయలు వుంటే యీ సంవత్సరం 24 రూపాయలు అయింది, సెంటు పర్సంటు పెరిగింది. వస్తువుల ధరలు యీ విధంగా పెరిగినప్పుడు రైతుకు ఏమి మేలు చేస్తున్నారని అడుగుతున్నాను. బ్యాంక్సు నేషనలైజ్ చేయకముందు రైతులకు 12 పర్సంటుకు అప్పులు పుట్టినవి, బ్యాంకులు జాతీయముచేసి రైతులకు 11 పర్సంటు చొప్పున అప్పులు యిస్తున్నారు, యిన్స్పెక్షన్ చార్జెస్ అవి అన్ని లెక్క వేసుకుంటే 18 పర్సంటు అవుతుంది. అయినా ప్రతి రైతుకు అప్పు యిస్తున్నారా అంటే అది లేదు. కొన్ని గ్రామాలను ఎడాప్ట చేసుకొమ్మంటున్నారు, ప్రక్కన వున్న గ్రామాలకే యిస్తున్నారు, ప్రతి రైతుకు అప్పులు యిచ్చేలాగ బ్యాంక్సుకు యిన్స్ట్రక్షన్స్ యివ్వాలని, సహకార బ్యాంకుల ద్వారా ఎక్కువ అప్పులు యివ్వాలని కోరుతున్నాను. ల్యాండు మార్టిగేజ్ బ్యాంక్సు ప్రతివారికి అప్పులు యిచ్చేది లేకుండా చేశారు,

ఆర్డినెన్స్ పెట్టి 10 ఎకరాలు మాగాణి, 25 ఎకరాలు మెట్టపై వుంటే అప్పులు యిచ్చేదానికి లేకుండా చేశారు, అటు ల్యాండు సీలింగు అమలుకాలేదు, యిటు రైతులకు అప్పు పుట్టడంలేదు. వెంటనే దానిని సవరణ చేసి అందరికీ అప్పులు యిచ్చే విధంగా చేస్తేతప్ప రైతు బాగుపడడని మీ ద్వారా తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాము.

శ్రీ పి. పన్యాపిరావు :—అధ్యక్షా, ఆంధ్ర దేశములో వున్న లక్షలాది రైతాంగము గురించి ప్రభుత్వము ఆలోచించవలసి వుంటుందని మనవిచేస్తున్నాను. ఈ బిల్లును ఎందుకు బలపర్చాలి అనేది ఆలోచించినప్పుడు పంటలు పండినప్పుడు, ఎప్పుడు కూడా కల్లంలోకి పంట రాగానే వడ్డి వ్యాపారస్తులు వచ్చి 50 రూపాయలు మార్కెట్టు ధర వుంటే 35, 40 రూపాయలకు కొని తీసుకుపోతారు. ఈ విధంగా చిన్న మధ్యతరగతి రైతాంగము వారి లూటీలకు గురి అవుతున్నారు. అందుకని యీ రైతాంగము చేతికి పంట వచ్చినప్పుడు లగిన ధర నిర్ణయించే బాధ్యత కల్పించే బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఆ విధంగా ప్రభుత్వము చేయనందువల్ల రైతాంగము ప్రతీవీటా దివాళా తీసి కడకు కూలీలుగా మారిపోతున్నారు, రిక్షా లాగేవారుగా తయారు అయినారు, వారి గురించి ప్రభుత్వము ప్రత్యేక దృష్టితో వుండడం మంచిదని మనవిచేస్తున్నాను. వ్యవసాయ పంటలకు కావలసిన అవసరమైన వస్తువులు, ఫర్టిలైజర్సు యితర రకాలైన వస్తువుల ధరలను దృష్టిలోకి తీసుకొని ధాన్యం ధర నిర్ణయించడం సరైన విధంగా వుంటుంది. రైతుకు గిట్టుబాటు ధర వచ్చినప్పుడే దేశానికి వుపయోగకరం. అప్పుడే రైతు దివాళా తీయకుండా వుంటాడు, ఉత్పత్తిని అధికంగా పెంచడానికి వీలుంటుంది. అందుకని ధర నిర్ణయించడం మంచిది. ఈనాడు గ్రామాలలో వున్న రైతాంగము వడ్డీ వ్యాపారస్తుల దోపిడీకి గురి అవుతున్నారు. ఆ దోపిడీ విధానాన్ని అరికట్టాలి. రకరకాల బ్యాంక్సు వున్నవి. దేశ సంపదను పెంచే రైతుకు కావలసిన స్థోమతను పెంచడానికి వుపయోగపడకపోతే ఆ బ్యాంకులు ఎందుకో అర్థము కావడం లేదు. పెద్దవారికి కోటాను కోట్ల రూపాయల అప్పులు యిస్తున్నారు, వడ్డీలు లేకుండా, బాగుపడుమని, పెట్టుబడిదారులకు పెద్దవారికి ఆ విధంగా అప్పులు యిచ్చేప్పుడు సామాన్య బీద మధ్యతరగతి రైతాంగానికి దేశానికి కూడు పెట్టేవారిని గౌరవించే స్థితి లేకపోతే వారికి సహాయము చేసే స్థితిలో లేకపోతే ఎట్లా? వడ్డీ వ్యాపారస్తుల నుండి రైతులను కాపాడాలి, బ్యాంకులు ప్రత్యేకమైన బాధ్యత తీసుకొని అప్పులు యిచ్చేట్లు చూడాలి, గిడ్డంగులు ఏర్పాటుచేసి సరైన గిట్టుబాటు ధర రైతు పంటకు నిర్ణయించాలి. ఇది ఎవరో అపోజిషన్‌వారు పెట్టారు, యిష్టము కానివారు పెట్టారు దీనిని ఆలోచించవద్దని అనుకోవద్దని మనవిచేస్తున్నాను.

1-00 p.m.

ఇది ఆంధ్రలో ఉన్న లక్షల రైతులకు సంబంధించిన సమస్య కాబట్టి తమరు యీ తీర్మానం ఆమోదిస్తే ప్రజలు సంతోషిస్తారు వారికి మేలు కలుగుతుంది. ఇది ఏ మాత్రం వ్యతిరేకించినా ప్రజలే ఏమి చేయాలో నిర్ణయిస్తారు. అందుచేత మంత్రిగారు పట్టుపట్టకుండా ఇది రైతులకు ప్రజలకు సంబంధించింది కాబట్టి ఆమోదిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ సిహెచ్ వెంకట్రావు: అధ్యక్షా, యీ రిజల్యూషను పయిన సభ్యులు మాట్లాడారు. ముఖ్యంగా రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధర నిర్ణయించాలన్నారు. నిజమే కాని యీ ధర నిర్ణయించే అధికారము మనకంటే కేంద్ర ప్రభుత్వమునకే ఎక్కువగా వుంది అగ్రికల్చరల్ ప్రైసెస్ కమిషన్ వారు ముఖ్యమంత్రుల కాన్ఫరెన్సులో నిర్ణయిస్తారు. మనకు ముఖ్యమయిన పంట వరి కాబట్టి ధర ఎలాగ ఉండాలో వారే నిర్ణయిస్తారు రైతుల ఖర్చులు కన్సుమర్సును దృష్టిలో పెట్టుకుని ఆల్ ఇండియా లెవెలులో ధర కేంద్ర ప్రభుత్వం వారు నిర్ణయిస్తారు. మిగిలిన వాటిమీద అంటే పత్తి, జనపనార వంటి పంటలకు మాత్రము మినిమం సపోర్టు ప్రయిస్ నిర్ణయిస్తారు. తరువాత పుగాకు చిల్లిస్ మొదలయిన వాటిమీద నిర్ణయించలేము. అవికూడ చేస్తారు. యీ నిర్ణయాలు కేంద్ర ప్రభుత్వ సలహా మేరకు చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వముకు ధర నిర్ణయించే అధికారం లేదు. కేంద్ర ప్రభుత్వమునకే ధర నిర్ణయించే అధికారం ఉంది. కేంద్ర ప్రభుత్వ పాలసీ ప్రకారంగా రైతులకు గిట్టుబాటు ధర నిర్ణయిస్తారు. మనకు అధికారం లేదు.

శ్రీ కె రంగదాసు (కొల్లాపూర్):—ఇక్కడ పరిస్థితులను బట్టి రాష్ట్ర ప్రభుత్వము రికమెండు చేయవచ్చు కదా.

శ్రీ సిహెచ్. వెంకట్రావు:—ముఖ్యమంత్రుల కాన్ఫరెన్సులో చెబుతారు. ఇది ఆల్ ఇండియా పాలసీ పయిన కేంద్ర ప్రభుత్వంవారే ధర నిర్ణయిస్తారు. తరువాత గోడవునులు ఫిర్కా లెవెలులో ఉంచాలన్నారు. అది సాధ్యంకాదు. రైతులు ధాన్యమును ఫిర్కా లెవెలులో దాచలేను కష్టము కాబట్టి విలేజి లెవెలులో గోడవున్సు ఉండాలి. అందుకని అయిదవ ప్రణాళికలో కొన్ని గైడు లైను ఇచ్చారు. ప్రతి గ్రామానికి ఒక కోఆపరేటివ్ సొసైటి ఉంది దానిద్వారా గోడవునులు ఏర్పాటు చేయాలని గైడు లైన్సు ఇచ్చారు. ఇప్పుడు ఉన్న గోడవున్సులో స్టేట్ వేర్ హవుసింగు కాని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కాని ఏడు లక్షల టన్నుల కెపాసిటీ ఉంది. అయిదవ ప్రణాళికలో లక్ష ముప్పయి వేల టన్నుల కెపాసిటీ పెంచాలనే ప్రొపోజలు ఉంది. మార్కెటు ఫెసిలిటీస్ కూడా డిస్ట్రిక్టు మార్కెటింగు సొసైటీవారి ప్రోగ్రాము ప్రకారంగా చేస్తారు. కాని ఏమీ చేయాలన్నప్పటికి మన ఆర్థిక పరిస్థితిని బట్టి చూడాలి. ఏది చేయాలన్నప్పటికి మన ఆర్థిక పరిస్థితి చూడాలి.

శ్రీ కె. రంగదాసు:—తాలూకాకు ఒకటయినా ఏర్పాటు చేస్తారా?

శ్రీ సిహెచ్. వెంకట్రావు:—అయిదవ ప్లానులో తాలూకా హెడ్ క్వార్టర్సులో ఏర్పాటు చేయాలని ఉంది తరువాత కెమికల్ ఫెర్టిలైజర్సు గురించి చెప్పారు. మనకు మూడు లక్షల టన్నుల నత్రజని కావాలి. కేంద్రంవారు 34 వేల టన్నులు ఇచ్చారు. ఇంకా అదనంగా కావాలన్నాము. గత 15 రోజుల క్రితము నేను

చొక్కారావుగారు ఢిల్లీ వెళ్ళాము. అక్కడ మంత్రిగారిని చూచాము. మన రాష్ట్రానికి ఇంకా ఎక్కువగా ఎరువులు కావాలని అడిగాము. మనం కేంద్ర ప్రభుత్వమునకు ధాన్యం సప్లయి చేస్తున్నాము, ఇంకా ఎక్కువగా సప్లయి చేయాలంటే మనకు ఎరువులు ఎక్కువగా సప్లయి చేయాలని అడిగాము. వారు కూడా చేస్తామన్నారు. జూలైలో ఫెర్టిలైజర్సు మూవ్ చేయమన్నారు మనకు వేగన్సు సప్లయి లేనందువలన మూవ్ చేయడానికి అవకాశం కలుగలేదు. రోడ్డు మూవ్‌మెంటు కూడా ఎక్కువ చేయాలని అడిగాము ముఖ్యమంత్రిగారు చొక్కారావుగారు ఢిల్లీ వెళ్ళారు ఎరువులు సక్రమంగా పంపిణీ అయేట్లుగా చూస్తున్నాము. డిస్ట్రిబ్యూషను విషయంలో లోపాల గురించి చెప్పారు. ప్రయివేటు వారికి అవకాశం ఇవ్వకుండా పూల్ నాన్ పూల్ ప్రకారంగా చేస్తున్నారు. రైతులకు ఉన్న ఏకరేజిని బట్టి సక్రమంగా పంపిణీ చేయడానికి పథకం వేస్తున్నారు. కార్డు సిస్టము ఇంట్రడ్యూస్ చేశారు. వంకా సత్యనారాయణగారు పశ్చిమ గోదావరి జిల్లాలో అందలేదన్నారు ముఖ్యమంత్రిగారు శాసన సభ్యులు కలక్టరు కిస్‌కస్ చేసి యీ కార్డు సిస్టము ఏర్పాటు చేశారు. వారి జిల్లాలో ఎందుకు కాలేదో తెలుసుకుంటాము. యీ కార్డు సిస్టము పయిన ఎరువులు అందడం లేదంటున్నారు అలాగ కాకుండా 15 రోజులలో కార్డు ఇచ్చిన నాటినుంచి ఎరువులు సప్లయి చేయాలని 15 రోజులలో వారు తీసుకోవాలని ఉంది. తరువాత పెస్టిసైడ్సు విషయంలో ఆలోచించి సక్రమంగా చేస్తారు. అటువంటి ఇండస్ట్రీసును మన స్టేటులో పెట్టించాలని, పెట్టిన వాటిలో కల్తీ లేకుండా
1-10 p.m. చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకోబోతుందని మనవి చేస్తున్నాను రైతులకు బండిపట్టాలు, ఇనుప సామాను, రేకులు మొదలైన వ్యవసాయ సామానులు సప్లయిచేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని మనవిచేస్తున్నాను. ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషనుద్వారా ఆ కార్యక్రమాన్ని చేపట్టబడింది. 1974-75 సంవత్సరానికి దాదాపు 8,900 టన్నులు మెటీరియల్ కావాలని ఇండెంటు ప్లేస్ చేయడం జరిగింది. అది రాగానే రైతులకు వ్యవసాయానికి కావలసినటువంటి పనిముట్లు సాధ్యమైనంత ఎక్కువగా సప్లయి చేయాల ప్రభుత్వ ఉద్దేశమని మనవిచేస్తున్నాను. దానికి తగినటువంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కూడా మనవిచేస్తున్నాను. తరువాత రైతుకు కావలసినటువంటి పరపతి అందించే దానిలో కూడా ప్రభుత్వం చర్య తీసుకోవాలని మనవి చేసారు. ముఖ్యంగా ప్రయిమరి కోఆపరేటివ్ బ్యాంక్సు, సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్సు ద్వారా వారికి అందజేయడం జరుగుతున్నది. లాంగ్ టరమ్ లోన్సు సి.ఎల్.ఎమ్.బి నుంచి ప్రయిమరీ సి ఎల్.ఎమ్. బిల ద్వారా ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. నేషనలైజు బ్యాంక్సు కూడా రైతులకు పరపతి సౌకర్యాలు ఇస్తున్నాయి. మొత్తం రాష్ట్రంలో రైతులకు 200 కోట్ల రూపాయలు పరపతి అవసరమని అంచనా చేయడం జరిగింది. కాని మొత్తం పరపతి సమకూర్చడం చాలా కష్ట సాధ్యమైన విషయం. ఇది రిజల్యూషన్ పాస్ చేసుకొన్నంత మాత్రాన జరిగే వ్యవహారం కాదు అయినా ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకొంటుంది ఈ సందర్భంలో. గత 5 సంవత్సరాల

అనుభవం గౌరవ సభ్యులకు వెలుసు. మన రాష్ట్రం అనావృష్టి పరిస్థితులకు గురి అయినది రిజర్వు బ్యాంకు ఆంక్షలు పెట్టింది రిజర్వు బ్యాంకు పరిధికి లోబడి ఇంకా ఎక్కువ క్రెడిట్ లీసుకొని రైతులకు ఇవ్వడం కోసం ప్రయత్నం చేయడం జరుగుచున్నది. ప్రభుత్వం ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని రైతులకు పరపతి సౌకర్యాలు ఆందజేయడానికి ప్రయత్నం చేస్తున్నది ప్రతి ప్రయిమరీ సొసైటీలోను నూటికి 50 మందికి పైగా చిన్న రైతులను చేర్చుకొని వారికి పరపతి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. వీటన్నింటి కొరకు ప్రభుత్వం నిర్దిష్టమైన కార్యక్రమాలు తీసుకొని పని చేస్తుందని మనవిచేస్తూ గౌరవసభ్యులు శ్రీ నాగిరెడ్డి గారిని ఈ తీర్మానం విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను

శ్రీ సి పి వె రావు. — మీరు పైనున్న చరువాత విత్‌డ్రా చేసుకొనడం ఎందుకు?

శ్రీ ఎమ్. నాగిరెడ్డి: — అధ్యక్షా, ఈ తీర్మానంపై దాదాపు 20 మంది సభ్యులు ఇప్పటికి మాట్లాడారు ఈ 20 మంది సభ్యులలో ప్రభుత్వ పక్షానికి సంబంధించిన వారు ఎక్కువ మంది ఉన్నారు. ప్రభుత్వ పక్షానికి సంబంధించినవారు ప్రతి పక్షాలకు సంబంధించిన వారు మొత్తం అందరు సభ్యులు కూడా ఈ తీర్మానంలో ఉన్నటువంటి విషయాలను ఏకగ్రీవంగా ఆమోదించి మాట్లాడారు. మంత్రిగారి సమాధానంలో ఇవన్నీ అంగీకరిస్తున్నాము కాని తీర్మానం ఉండవలసిన అవసరం లేదు అని అనవసరమైనటువంటి సమస్య ఎందుకు ఉత్పన్నం అయిందో అర్థం కాలేదు. దీనివల్ల ప్రభుత్వానికి ఫైనాన్షియల్ కమిట్‌మెంటు ఏమైనా ఉందా అంటే అటువంటిదేమీ లేదు. రైతులు పండించినటువంటి పంటలకు కనీస ధరలను నిర్ణయించాలి అన్నప్పుడు ఇది కేంద్ర ప్రభుత్వం చేయవలసినటువంటి విధి అని మంత్రిగారు అంటున్నారు. మనం ఇంప్లిమెంటు చేయడానికి లేదని అనుకున్నప్పుడు కేంద్ర ప్రభుత్వానికి రిమెండు చేస్తూ మన శాసనసభ నుంచి తీర్మానం చేయడానికి ప్రభుత్వానికి ఎందుకు ఆక్షేపణ ఉండాలి? ప్రభుత్వం నిర్ణయించినటువంటి రేట్లకు ధాన్యం కాని ఇతర వస్తువులు కాని రైతాంగంనుంచి కొనుగోలు చేసిన ఆ ధాన్యాన్నంతా మిల్లు యజమానులు నిల్వ చేసుకొని 2 3 మాసాల కాలంలో కొన్న ధర కంటె 21/2 రేట్లకు అమ్ముతున్నారు. అటువంటప్పుడు ప్రభుత్వం తీసుకున్నటువంటి చర్యలు ఏమిటి? శ్రీ వెంకటరావు గారు మొన్నటివరకు విజయవాడ, కృష్ణా పరిసర ప్రాంతాలలో ఉన్నారు. ఆయన ఇప్పుడు మంత్రి అయినారనుకోండి ఆయనను గుండెమీద చేయి వేసుకొని చెప్పమనండి. రైతుల దగ్గరనుంచి రు. 57 ల చొప్పున కొని ఈ వేళ 100, 110 రు.ల. అమ్ముతూవుంటే దానిని అరికట్టడానికి మీరు ఏమిచేస్తున్నారు? ఈ లాభం ఎవరికిపోతున్నది? 365 రోజులు తన భార్యాబిడ్డలతో ఎండనక. వాననక కష్టపడి పండించినటువంటి రైతుకు గిట్టుబాటు లేకుండా మీలో భాగస్తులుగా ఉండేటువంటి పెద్దపెద్ద మిల్లు యజమానులు దోపిడీ చేస్తూవుంటే మీరు ఏమి చేస్తున్నారు? పోయిన

సంవత్సరంకన్నా ఈ సంవత్సరం ధాన్యం ఎక్కువ పండిందని అంటున్నారు. పోయిన సంవత్సరంకన్నా ఈ సంవత్సరం ధాన్యం ఎక్కువ పండితే ధరలు ఎందుకు పెరిగిపోతున్నాయి. మీరు వినియదార్లకు చేస్తున్నటువంటి సహాయం ఏమిటి? మీరు ఎందుకు చేయలేకపోతున్నారు అంటే దానికి సమాధానం లేదు కేంద్ర ప్రభుత్వానికి ఈ బాధ్యత అంటున్నారు. పెద్ద చర్చ జరిగిన తరువాత ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకొని పుగాకు వ్యాపారస్థులను, పుగాకు పండించే రైతులను కూర్చోబెట్టి పోయిన సంవత్సరం రేటుకంటె 25 శాతం రేటు పెంచాలని నిర్ణయించారు. నిర్ణయించిన తరువాత ఎంతమందికి ఆ 25 శాతం హెచ్చు రేటు యిచ్చారు. వారు మేము పుగాకు కొనము అంటే మీరు ఏమి చేశారు? రైతులకు గోడౌన్స్ ఫెసిలిటీను లేకగత్యంతరంలేక 25 శాతం పెరగలేదు కాని—అంతకుముందు ఉన్నటువంటి రేటుకన్నా తక్కువ రేటుకు అమ్ముకున్నారు. ఆ దుర్గతి రైతులకు పట్టింది. అలాంటి దుర్గతికి ఎందుకు పోతున్నది? మీరుకూడా అంగీకరించిన ఆ రేటును అమలుజరుపకపోతే మీరు ఏంచేసారు? మిర్చి తీసుకోండి. పంటల సమయంలో క్వింటాలు 250 మొదలుకొని 300 రూ.ల వరకు ఉండేది. ఈనాడు క్వింటాలు 600 రూ.లు మొదలుకొని 800 రూ.ల వరకు ఉన్నది. 3 నెలలు గడిచేప్పటికి 2 రెట్లు పెరిగింది. వేరుశనగ పరిస్థితి అదే. ప్రతికి ఉన్నటువంటి రేటును ఇంకా తెగ్గోస్తున్నారు. ఇప్పుడు రైతుల దగ్గర నిల్వ అయిపోయింది. మీరు చేసినటువంటి చర్యలవల్ల ఈనాడు ప్రతిని రైతులనుంచి కొనడంలేదు. రైతులదగ్గర చౌకగా ప్రతి కొని రెండు మాసాలు అయిన తరువాత క్వింటాలు 700, 800 రూ లకు అమ్మకారు. నూలు రేటు తగ్గలేదు. అలాగే అన్ని వస్తువుల ధరలు ఉన్నాయి. ఏ వస్తువు ధర తగ్గలేదు. రైతులకు కావలసినటువంటి వస్తువుల ధరలన్నీ విపరీతంగా పెరిగిపోతున్నాయి. రైతుకు గిట్టుబాటు కావడంలేదు. కన్జ్యూమర్స్‌కు వచ్చేటప్పటికి మాత్రం విపరీతమైనటువంటి రేట్లు పెంచివేయడం కనిపిస్తున్నది.

1-20 p. m. ఇక పోతే గోడౌన్సు విషయం గురించి, మాటలైతే బ్రహ్మాండంగా చెప్పారు మంత్రిగారు, చాలా సంతోషము. కనీసం ఫిర్కా లెవల్‌లోనైనా ఇని పెట్టండి అంటే, ఫిర్కా లెవల్ ఏమి, అసలు విలేజ్ లెవల్‌లో పెడితే బాగుంటుంది అని అన్నారు. కాని ఎన్ని పెట్టగలిగినారు అంటేమట్టుకు ఏమీలేదు. మేము ఏదో డిస్ట్రిక్టు మార్కెటింగ్ సొసైటీసుద్వారా, ప్రజల తోడ్పాటుతో కోఆపరేటివ్ సొసైటీసు ద్వారా మేము పెద్ద ప్లాన్సు వేశాము, అయిదవ పంచవర్ష ప్రణాళికలో మేము అన్నీ చేయబోతున్నాము అని చెప్పుతున్నారు. కాని కట్టే విషయం ఏమిటి? వాటి డెజల్యూషన్ ఏమిటి? Godowns should be constructed at least in Firka Head-quarters and arrangments should be made for the immediate payment of 50 per cent of rate on the produce stored in those godowns by ryots. దానికి ఏమైనా చెప్పారా? ఈవేళ మేము అడుగుతున్నది ఏమిటి. ఈవేళ రైతు పండించగానే మిల్లర్సు దోపిడి చేస్తున్నారు. రైతు పండించగానే మీరు కిస్తులు అడుగుతున్నారు, ఎరువులు అప్పులు వస్తున్నాయి, కొట్లో అప్పులు

తీర్చాలి, బ్యాంకులో అప్పులు తీర్చాలి. అందుకని వారి సరుకుకు మీరు హామీ యివ్వాలి, హామీ అంటే ఏమిటి, ఊరికే ఇవ్వమని అనడంలేదు. ఆ గోడౌన్స్‌లో పెడతాడు వాడు సరుకు. వాటికి ఎంతైతే రేటు ఉన్నదని ప్రభుత్వము అనుకొంటుందో దానిలో సగము ఇవ్వండి. వాడు ఇష్టము వచ్చినట్లు అమ్ముకొంటాడు ఆ రైతు అని చెప్పుతున్నాము. మరి అది ఇవ్వడానికి ఏమిటి? దానికి మళ్ళీ ఫైనాన్షియల్ అంటారు, ఏది చెప్పినప్పటికీ ఫైనాన్షియల్ అంటారు

శ్రీ సిహెచ్. వెంకటరావు:—నాగిరెడ్డిగారికి తెలియనిదికాదు. రైతులకు క్రెడిట్ ఫెసిలిటీస్, ఈ అగ్రికల్చర్ ఇంపటస్ కోసం, ఇవ్వాలంటే చాలడంలేదు. 200 క్రోర్సు మనకు కావాలండి. We are able to provide 70 to 80 crores at the maximum. మరి గోడౌన్స్ ఫిర్కా లెవల్‌లో పెడితే కష్టము, వారు తీసుకువచ్చి ఫిర్కా లెవల్‌లో పెట్టుకోవాలంటే చాలా కష్టము, విలేజ్ లెవల్‌లో ఉంటే రైతులకు అడ్వాంటేజ్‌గా ఉంటుందని నా అనుభవముబట్టి చెప్పినటువంటిది. కాని ఇవన్నీ అడ్వాన్స్ చేయాలంటే .అవైయిలబుల్ ఫైనాన్సు లేకుండా ప్లాన్సు వేసుకొని ప్రయోజనం లేదని చెబుతున్నాను.

శ్రీ ఎం నాగిరెడ్డి:—నా పాయింటుకూడ అదే ఇప్పుడు నిజంగా ఒక వ్యాపారస్తుడు ఉన్నాడంటే, ఒక మిల్లు యజమాని ఒక ఫ్యాక్టరీ కట్టినాడంటే సరుకు కొనగానే తీసుకువచ్చి గోడౌన్‌లో పెడితే అతనికి బ్యాంకు ఇస్తుంది లేకపోతే ప్రభుత్వము ఇస్తున్నది. కాని, రైతు సరుకు తెచ్చిపెట్టుకొంటే దానికి బ్యాంకునుంచి ఇప్పించే ఏర్పాటుగాని లేక ప్రభుత్వమే ఇచ్చేటటువంటి ఏర్పాటుగాని ఎందుకు మీరు చేయరు, ఎందుకు చేయలేరు. ఈవేళ రైతులకు వచ్చేటప్పటికి 2 పర్సెంటు, 3 పర్సెంటు కూడ బ్యాంకులు అప్పులు ఇవ్వడంలేదు. అప్పులు లేవంటున్నారు. ఇవి 80 పర్సెంటు, 90 పర్సెంటు మిల్లు యజమానులకు, పెద్దపెద్ద ఫ్యాక్టరీసుకు పోతున్నది. కాబట్టి నేను చెప్పేది, ఉన్న సరుకును పెట్టుకొని, 50 పర్సెంటు ఇవ్వడానికి ప్రభుత్వము దగ్గర డబ్బులేదంటున్నారు, కోఆపరేటివ్ సొసైటీలదగ్గర డబ్బు లేదంటున్నారు, మరి బ్యాంకులు ఇవ్వము అంటున్నారు కాబట్టి ఏమి దీని అర్థము అంటే మళ్ళీ ఆ డబ్బులు ఉన్నవాళ్ళకు సీవు తక్కువ ధరకు అమ్ముకో అని ఇన్‌డైరెక్టుగా చెప్పడం అవునాకాదా? మరి కాకపోతే దీనిని ఎందుకు చేయలేక పోతున్నారు. ఈవేళ ఒక ఫ్యాక్టరీ యాజమాని తన సరుకును ఒక కొట్టులోపెట్టి తాళమువేసి, సీల్ వేస్తే అసలు అతనికి చుట్టుతుందా లేదా? అందుకని ఇది సరిఅయినటువంటిది కాదు.

అలాగే ఈ రోజు కార్డ్సు బ్రహ్మాండంగా ఇచ్చామంటున్నారు, ఈ మంత్రిగారు ప్రభుత్వము నాకు అర్థం కావడంలేదు. మొన్ననే నేను నా నియోజకవర్గములో తిరిగి వచ్చాను. మీరు చెప్పినటువంటి ఆర్డరు ప్రకారం పోయిన జూన్ 30 నాటికి అందరికి కార్డ్సు ఇస్తామని అన్నారు ఈ వేళ జులై 19 అయితే, ఈనాటికైనా ఇచ్చారా అని అడుగుతున్నాను. ఈ కార్డ్సుకు రెస్పాన్సిబిలిటీ ఫలానావారిదని ఎందుకు

ఫిక్స్ చేయరు ? అది కరణము వ్రాస్తాడు, తాశీల్దారు సంతకము పెడతారు. ఆయన మళ్ళీ డెమాన్ స్ట్రేటరుకు ఇస్తారని అంటున్నారు ఇందులో ఎవరు రెస్పాన్సిబిలిటీ తీసుకొంటున్నారు ? కరణము ఈ లిస్టు యిచ్చిన తరువాత బ్లాకుకు ఎందుకు మీరు ఈ రెస్పాన్సిబిలిటీ ఫిక్స్ చేయకూడదు ? బ్లాకులో ఉండేటటువంటి ఉద్యోగులకు ఏమిపని ఉన్నది ? జీతాలు తీసుకోవడంతప్ప మరేమి పనిలేదు. కాకపోతే పంతుళ్ళను ట్రాన్స్‌ఫర్ చేస్తూ ఉంటారు, మొగుడిని పెండ్లామును విడగొడతారు. అంతకంటే వీరు చేసేదేమీ కన్పడడంలేదు కరణము ఇచ్చినటువంటిదానిమీద వీళ్లు కార్డు తయారుచేసి అవి మళ్ళీ వీరు డెమాన్ స్ట్రేటర్సుకు ఇచ్చి రైతులకు ఇచ్చేటటువంటి పరిస్థితి ఎందుకు చేయకూడదు ? అది డైరెక్ట్ మెతడ్. రైతు ఎందుకు అందరి దగ్గరకు వెళ్లాలి ? తాశీల్దారు దగ్గరకు పోతే నా పాత బకాయిలు, పెనాల్టీలు అవి కడితేగాని నేను సంతకము పెట్టనంటాడు బి. డి. ఓ. దగ్గరకు వెళ్ళితే అతను నా లోన్సు అన్నీ కట్టమంటాడు. అసలు కార్డు వ్రాయడంలేదు, వ్రాసినా కార్డు వాళ్ళకు ముట్టేపరిస్థితి లేదు. కనుక అసలు రైతు వీళ్ళందరి చుట్టు ఎందుకు తిరగాలని ? మీరు లెక్కలు తెప్పించుకొని మీరే తయారుచేసి ఎందుకు ఇవ్వరు. ఈ కార్డ్సులో కూడ ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయి. లేనివాళ్ళకు వ్రాస్తారు, ఉన్నవాళ్ళకు దొరకదు. దాన్ని గురించి దరఖాస్తు పెట్టినా పరిశీలించే నాథుడులేడు.

శ్రీ సిహెచ్. వెంకటరావు :— విలేజ్ కమిటీసులో ఇప్పుడు అందరూ ఉన్నారు.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—గుంటూరు జిల్లాలో నర్సరావుపేట డివిజన్‌లో ఎక్కడైనా విలేజ్ కమిటీ ఫారం అయిందేమో వైర్‌లెస్ మెస్సేజ్ అడిగి కనుకోండి. అవి ఇప్పటివరకు ఫారం కానేకాలేదు. ఇంతవరకుకూడ నామినేషన్సు చేయలేదు.

శ్రీ సిహెచ్. వెంకటరావు .—గౌరవ సభ్యులు చెప్పింది వాస్తవముకావచ్చు. కొన్నిచోట్ల కాకపోయి ఉండవచ్చు. కాని అవి ఫారంచేసే ఉద్దేశము ఉన్నది. కాని ఉద్దేశముకూడ ఈ మాల్ ప్రాక్టీసును అరికట్టడానికి. అందుకనే దాంట్లో విలేజ్ పెద్దలందరూ ఉంటారు, సర్‌పంచ్, వి. ఎల్ డబ్ల్యు, గ్రామాధికారులు, ఇద్దరు చిన్న రైతులుకూడ ఉంటారు. కనుక దాంట్లో మోసము జరగడానికి అవకాశము ఉండదు దాంట్లో సరిగా సమోదు చేయడానికి అవకాశము ఉంటుంది.

శ్రీ ఎం నాగిరెడ్డి :—నేను ఇప్పుడు స్పెసిఫిక్‌గా చెప్పుతున్నాను, పిడుగురాళ్ళ, మాచెర్ల, గురజాల ఈ మూడు బ్లాక్సులో కూడ నేను తిరిగాను. అక్కడెక్కడ కూడ ఈ విలేజ్ కమిటీసు ఫారం కాలేదు కావలసివస్తే మీరు వైర్‌లెస్ మెస్సేజ్ తెప్పించి తెలుసుకోండి.

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—నేమ చెప్పుతాను, అధ్యక్ష, ఈ విలేజ్ కమిటీసుమ ఫారం చేయడంలో కొంత ఢిలే అవడానికి కొన్ని కారణాలు ఉన్నాయి.

కలెక్టర్సు కొన్ని క్లారిఫికేషన్సు అడిగారు. ఒకటి ఏమి వచ్చిందంటే, తెలంగాణాలో పట్వారీ, లేకపోతే మాలియా, ఎవరిని వేయాలి అనేటటువంటిది వచ్చింది మరి ఆంధ్రలో కరణమా, మునసబా అనేటటువంటి క్లారిఫికేషన్సు అడగడం జరిగింది తరువాత చిన్న రైతులు ఉండాలా, లేక పెద్ద రైతులు ఉండాలా అనేది కూడ అడగడం జరిగింది. మేము చెప్పాము, చిన్న రైతులు వీకర్ సెక్షన్సు ఉండాలని చెప్పాము. ఆ విధంగా కొన్ని క్లారిఫికేషన్సు అడిగి ందువల్ల కొంత డిలే అయింది. మేము అవన్నీ క్లారిఫై చేసినాము. అందుచేత ఇది త్వరలోనే ఫారం అవుతాయి కొద్ది రోజులలోనే అని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం నాగిరెడ్డి :—ఇద్దరు మంత్రులు, ఒకరేమో అవి ఇదివరకే ఫారం అయినాయని చెప్పుతున్నారు, ఇంకొకరేమో క్లారిఫికేషన్సు వల్ల డిలే జరుగుతున్నదని చెప్పుతున్నారు.

శ్రీ సిహెచ్. వెంకటరావు.—నేను కూడ గౌరవ సభ్యులు చెప్పినదాంట్లో సత్యము ఉండవచ్చునని చెప్పాను తప్పనిసరిగా అవి ఫారం చేయడం ప్రభుత్వముయొక్క ఉద్దేశం అని చెప్పాను. So that there will not be any malpractices in the village.

శ్రీ డి. వెంకటేశం :—ఇప్పుడు ఈ కార్డు సిస్టం పెట్టడం మూలాన, ఇది గవర్నమెంటు డిస్ట్రిబ్యూషన్ క్రింద వచ్చినందువలన, హోల్ సేల్ డీలర్సు తీసుకు రావలసిన కోటా లీసుకురాకుండా, వాళ్లకు తెచ్చిన కోటా అమ్ముడుపోనందువలన ఎఫ్. సి ఐ. నుంచి మనకు రావలసిన కోటా రానందువలన, స్టేట్ గవర్నమెంటుకు రావలసిన కోటాను మనము బోగొట్టుకొంటున్నాము అది మ్యాన్యుఫాక్చరర్సువల్లనని అంగీకరిస్తారనుకొంటాను. కాబట్టి ఈ అబ్‌నార్మల్ డిలేనుకూడ గమనించవలసి యున్నది. కనుక మనము ఎఫ్. సి. ఐ. ద్వారా రావలసిన కోటాను వెంటనే పొందగలగాలి అని, మనము తెచ్చినటువంటి స్టాక్సు పేరుకుపోయి, హోల్ సేల్ డీలర్సు డిస్ట్రిబ్యూట్ చేయలేదనేది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ?

శ్రీ సిహెచ్ వెంకటరావు :—గవర్నమెంటు వచ్చే కోటా లాప్స్ కాకుండా చూస్తున్నాము. హోల్ సేలర్సుకు ఉన్న ప్రాబ్లం నిజమే. అయినప్పటికీ వారు చెప్పిన హార్డ్‌షిప్సు లేకుండా చూస్తున్నాము.

Mr. Chairman :—Now the House stands adjourned till 8-30 A. M. on 20-7-74.

The House then adjourned to meet again at 8-30 A. M. on Saturday the 20th July, 1974. 1-30 p. m.

APPENDIX

A NOTE ON THE DEMANDS FOR GRANTS OF INDUSTRIES & COMMERCE DEPARTMENT FOR 1974-75.

GENERAL

The Demands for grants are :

		Rs.
Demand No. XLI	..	4,35,86,000
Demand No. XLII	..	2,00,79,000

The details of Estimates for 1974-75 under the above demands for grants are noted below.

NON-PLAN

Demand No. XLI Industries	..	1,92,26,000
Demand No. XLII Village and Small Industries	..	1,39,18,000

PLAN

Demand No. XLI Industries	..	2,43,60,000
Demand No. XLII Village and Small Industries	..	61,61,000
		6,36,65,000

DEMAND No. XLI INDUSTRIES

NON-PLAN

		Budget Estimates 1974-75 Rs.
297.	Foreign Trade & Export Promotion ..	5,11,000
320.	Industries ..	1,36,02,000
526.	Capital outlay on consumer Industries ..	11,13,000
720.	Loans for Industrial Research and Development	35,00,000
726.	Loans for consumer Industries ..	5,00,000

PLAN

320.	Industries	1,00,79,000
520.	Capital outlay on Industrial Research and Development	1,18,71,000
526.	Capital outlay on consumer Industries ..	28,80,000
530.	Investment in Industrial Financial Institution..	15,00,000
723.	Loans for Petroleum, Chemical and Fertiliser Industries ..	4,00,000

VOTED	..	2,43,60,000
CHARGED	..	23,70,000

DEMAND No. XLII

NON-PLAN

		Rs.
321.	Village and Small Industries.	
(*a*)	Industrial Estate	13,06,200
(*b*)	Small Scale Industries ..	43,62,500
(*c*)	Handloom Industries ..	22,62,100
(*d*)	Handicraft Industries ..	20,75,700
(*e*)	Khadi Industries ..	10,32,400
(*f*)	Coir Industries .	1,68,200
(*g*)	Sericulture Industries ..	10,45,300
(*h*)	Govt. Glass Factory, Gudur ..	6,55,600
(*i*)	Other Expenditure ..	10,000
	..	1,29,18,000
721.	Loans for Village and Small Industries ..	10,00,000
		1,39,18,000

PLAN

321.	Village and Small Industries ..	32,61,000
521.	Capital outlay on Village and Small Industries ..	27,50,000
721.	Loans for village and Small Industries ..	1,50,000

INDUSTRIES AND COMMERCE DEPARTMENT
APPROACH

Industrial development is a prime mover for pulling up our economy from stagnancy, securing its rapid growth and creating large avenues of fresh employment. The Government, therefore, attach high priority to industrial development.

The crucial criteria in our choice of industries are that they should be mainly based on local resources and should be employment-oriented. The Department has, therefore, in consultation with the promotional Corporations and the Small Industries Service Institute and the Extension Training Institute, been finalising a list of industries in different investment ranges to be promoted in different parts of the State. In this connection, the survey undertaken by a team constituted by the IDBI of the Industrial potential of the State is likely to be useful and this report is expected to be released by the IDBI very soon. The Department is also thinking of re-organising its machinery so as to provide project consultancy service to the small scale industries.

Hon'ble Members are aware that a narrow entrepreneurial base and inadequate infrastructural facilities have to some extent hampered the growth of industries in the State, with the result that whatever industrial growth has occurred has ended to cluster around a few large cities. The application of the Central Scheme of investment subsidy and the setting up of the Andhra Pradesh Industrial Infrastructure Corporation would, it is hoped, correct this situation rapidly and ensure that industries are attracted to the backward areas of the State and result in the balanced industrial development of the various regions which is an important policy goal of the Government.

In order to streamline the procedures and expedite the various sanctions involved in the setting up of industries, the State Government have recently set up District Level Committees under the Chairmanship of the Collectors to meet periodically and give clearence to the various applications received from the small scale industrialists. The setting up of a project clearance cell at the State level to expedite the clearance required for individual major projects both in the private and public sectors is also under consideration.

I shall now touch upon some of the important Central sectoral programmes we have undertaken and propose to undertake.

Central Sector Projects:

The importance of Central sector investment in an industrially backward State like Andhra Pradesh is obvious. Apart from the importance of their own lines of production, they act as a strong base around which a large number of technician based ancillaries could be set-up. As a result of the sustained efforts made by the State Government from the early fifties, a number of Central Sector projects have already come up in the State. Some of them like the I.D.P.L., Hindustan shipyard., H.M.T., Modern Bakeries, etc., have also expansion programmes during the 5th Plan period. A unit of Hindustan Cables Ltd., was recently inaugurated near Hyderabad by the Prime Minister. The Government of India have also sanctioned the establishment of a Super Alloys Project in Hyderabad. The Cement Corporation of India have received letters of intent for the establishment of cement factories in Cuddapah, Hyderabad and Adilabad districts. Land aquisition for the Vizag steel Project has made significant progress during 1973–74.

Action has been initiated to set-up ancillary industrial estates attached to the Electronic Corporation of India, the Bharat Heavy Electronicals and the Indian Drugs and Pharmaceuticals Ltd.

Recently, the I.D.B.I.has decided to set-up a regional consultancy organisation with headquarters at Hyderabad in collaboration with the State Promotional Corporations and other financing institutions.

This organisation would provide consultancy services to industries and entrepreneurs which in turn would help them to obtain finance from the various financial institutions.

GOVERNMENT COMPANIES

Singareni Collieries Company Ltd :

The Singareni Collieries Company which was incurring heavy losses up to the end of 1971, has made steady progress thereafter both in terms of production and despatches as well as financial results. The problem of accumulation of ground stocks has been effectively solved though production has increased from 37 lakhs tonnes in 1969 to 53.12 lakhs tonnes in 1973-74. The Company has an expansion programme during the 5th Plan to raise its annual production to 12 million tonnes by 1978-79 involving an investment of about Rs. 60 crores. Recently an agreement was signed between the Company, the State Government, the Central Government and the Coal Mines Authority on the financial assistance to be provided by the Central Govenment for implementing the programme. The Company has also received a Letter of Intent for setting up a Low Temperature Corbonisation Plant involving an investment of about Rs. 7 crores. The Company has entered into an agreement with the Engineering Projects (India) Ltd., for implementing the scheme through a separate subsidiary company.

Hyderabad Allwyn Metal Works Ltd:

ఇంతకుముందు నేను తెలిపిన విధంగా జిల్లాలలో సదుపాయాలు తగినన్ని లేని కారణం చేత పరిశ్రమలన్ని కొన్ని పెద్ద నగరాలలో మాత్రమే కేంద్రీకృతం అయ్యాయి. ఆట్టి కేంద్రీకరణ మూలంగా నగరాలలో లభ్యమవుతున్న సదుపాయాలు చాలనిస్థితిలోకి వచ్చాయి వెనుకబడిన ప్రాంతాల పారిశ్రామిక ఒనర్లను పూర్తిగా వినియోగించుకొనడానికి, ఆ ప్రాంతాలలో పరిశ్రమలు ఆకర్షించబడటానికి, సుస్థిరమైన రీతిలోను దీర్ఘకాలిక పద్ధతి మీదను రాష్ట్రంలో పారిశ్రామిక పరమైన సదుపాయాలను మెరుగుపరచడం కోసం రాష్ట్ర ప్రభుత్వం 1973 సెప్టెంబరులో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక సదుపాయాల సంస్థను నెలకొల్పింది.

ఈ సంస్థ ప్రభుత్వ శాఖకన్న పనిని మరింత స్వతంత్రించి చేసే అవకాశం ఉన్నది. అంతేగాకుండా పని నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వ శాఖకు బడ్జెటు కేటాయింపుల ద్వారా సమకూరని పైకం ఈ సంస్థకు సంస్థాపరమైన ఆర్థిక సహాయం అందే అవకాశం ఉన్నది. శాఖ నియంత్రణలో ఇంతవరకూ వున్న పారిశ్రామిక క్షేత్రాలు పారిశ్రామిక అభివృద్ధి ప్రాంతాలు అన్నీ, సిబ్బందితో సహా 1-1-74 నుంచి ఈ సంస్థకు బదిలీ అయ్యాయి. రాష్ట్రంలో పారిశ్రామికంగా అభివృద్ధి కావడానికి అవకాశం ఉన్న వివిధ కేంద్రాలలో పారిశ్రామిక క్షేత్రాలను పారిశ్రామిక అభివృద్ధి ప్రాంతాలను ఏర్పాటు చేయడానికి సంస్థ ఇదివరకే పథకాలను రూపొందించి, ఈ విషయంలో ఆర్థిక సంస్థల సహాయంకోసం ప్రయత్నిస్తున్నది. ఐదు లక్షల ఉద్యోగాల కార్యక్రమం క్రింద స్వయం ఉపాధి పారిశ్రామిక క్షేత్రాలను నిర్మించే పనిని కూడా సంస్థ చేపట్టింది. బి. హెచ్. ఇ. ఎల్., ఇ. సీ. ఐ. ఎల్., ఎ. పి. ఎస్. ఆర్. టి. సీ., వంటి కొన్ని పెద్ద పరిశ్రమల చుట్టుప్రక్కల సహాయక పారిశ్రామిక క్షేత్రాలను నిర్మించడానికి సంస్థ తగు చర్య కూడా తీసుకొన్నది.

సంస్థ హిందూస్థాన్ పట్టణ అభివృద్ధి సంస్థ సహాయంతో పారిశ్రామిక గృహ నిర్మాణాన్ని చేపట్టడానికి గూడా ఉద్దేశిస్తున్నది. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలకు ప్రభుత్వ సహాయకాలు, కేంద్ర సబ్సిడీ అందచేసే పని సంస్థకు అప్పగించబడింది.

ఆంధ్రప్రదేశ్ చర్మ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ :

చర్మ పరిశ్రమ సమాజంలోని బడుగు వర్గాలకు సంబంధించిన బహుళ సంఖ్యాకులకు ఉపాధి కల్పిస్తున్న సంగతి గౌరవనీయ సభ్యులు ఎరిగిందే. అంతే గాకుండా బాగా ఎగుమతులు చేయడానికి ఈ పరిశ్రమలో అవకాశం ఉన్నది. అందుచేత రాష్ట్రంలోని పరిశ్రమను అన్ని రీతులలో అభివృద్ధి చేయడంకోసం రాష్ట్ర ప్రభుత్వం 1973 అక్టోబరులో చర్మ పరిశ్రమల అభివృద్ధి సంస్థను నెలకొల్పింది. ప్రస్తుతం మన రాష్ట్రంలో లభించే ముడితోళ్ళలో చాలావరకు ప్రాసెస్ చేయడంకోసం ఇతర రాష్ట్రాలకు పంపబడుతున్నాయి అందుచేత రాష్ట్రంలో తయారీ వస్తువుల పని చేయడానికి తద్వారా దేశంలోపల అమ్మకం చేయడానికి, లేదా నేరుగా ఎగుమతి చేయడానికి రాష్ట్రంలో ప్రాసిస్ సదుపాయాలను మెరుగుపరచడానికి సంస్థ సంకల్పిస్తున్నది. సంస్థ హైదరాబాదు ట్యానిరీలను పటిష్టం చేసి ఆధునికం చేయడానికి, విజయనగరంలో ఉమ్మడి - యాజమాన్యంలో ఆధునిక ట్యానరీలను నెలకొల్పటానికి ఉద్దేశిస్తున్నది. సంస్థ ఉమ్మడి యాజమాన్యానికి సంబంధించిన మరికొన్ని దరఖాస్తులను కూడా పరిశీలిస్తున్నది. సంస్థ మధ్యవర్తులను తొలగించడానికి జిల్లాలలో పనివారలకు సరసమైన ధరలకు ముడి సరకులు సమకూర్చడానికి వారి ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అమ్ముకోవడంలో తోడ్పడటానికి జిల్లాలలో ముడి సరకులు మరియు విక్రయ కేంద్రాలను కూడా నెలకొల్పుతున్నది. సంస్థ ఐదు లక్షల ఉద్యోగాల కార్యక్రమం క్రింద చర్మ కార్మికులకు శిక్షణ కార్యక్రమాలను కూడా ప్రారంభించింది.

నిజామాబాదు జిల్లాలో ఇదివరలో ఎన్నడూ లేని అనావృష్టి పరిస్థితికి గురి అయిన నిజాం చక్కెర ఫ్యాక్టరీ మినహా, ఇతర ప్రభుత్వ కంపెనీలు అన్నీ 1973-74 లో తమ నిర్వహణలో చెప్పుకోదగ్గ అభివృద్ధిని సాధించటమో లేదా నష్టం కలుగని రీతిలో సమర్థవంతమైన స్థితికి రావడమో జరిగింది.

సహకార చక్కెర ఫ్యాక్టరీలు :

రాష్ట్రంలో ఎనిమిది సహకార చక్కెర ఫ్యాక్టరీలు ఉన్నాయి. పశ్చిమ గోదావరి జిల్లా భీమడోలులో సహకార చక్కెర ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి కావస్తున్నది. ఈ ఏడాది ఉత్పత్తిని ప్రయోగాత్మకంగా ఆరంభించవచ్చునని ఆశించబడుతుంది. కడప, భీమసింగిలోని సహకార చక్కెర ఫ్యాక్టరీలకు యంత్రాల, పరికరాలకోసం ఆర్డర్లు ఇవ్వబడ్డాయి. 1975 చివరినాటికి ఈ రెండు ఫ్యాక్టరీలు ఉత్పత్తిని ప్రారంభించవచ్చు. రేణిగుంటలో కొత్త ఫ్యాక్టరీకోసం, తుని ఫ్యాక్టరీ విస్తరణ కోసం వాటా మూల ధనం వసూలు చేయబడుతున్నది. ప్లాంటు, యంత్ర సామగ్రికోసం త్వరలోనే ఆర్డరు ఇవ్వవచ్చునని ఆశించబడుతున్నది.

వీటికి తోడుగా గుంటూరు జిల్లా గురజాల, కృష్ణా జిల్లా హనుమాను జంక్షను, శ్రీకాకుళం జిల్లా మందస, విశాఖపట్నం జిల్లా కొత్తకోటలలో సహకార చక్కెర ఫ్యాక్టరీలను నెలకొల్పడంకోసం కేంద్ర ప్రభుత్వం ఆమోదపత్రాలను జారీ చేసింది. ఆ ఆమోదపత్రాలలో నిబంధించిన ఇతర షరతులను పాటించడానికి తగు చర్యలు తీసికోబడుతున్నాయి. రాష్ట్రంలో పబ్లిక్, సహకార రంగాలలో మరి 12 చక్కెర

ఫ్యాక్టరీలకోసం లై సెన్సులు మంజూరు చేసే ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం వద్ద ఉన్నాయి. సహకార చక్కెర ఫ్యాక్టరీలు నిరుడు 5.94 లక్షల టన్నుల చెరుకును ఆడించి 0.54 లక్షల టన్నుల చక్కెరను తయారు చేయగా ఈ ఏడాది సీజనులో 7.98 లక్షల టన్నుల చెరుకును ఆడించగా 0.73 లక్షల టన్నుల చక్కెర దిగుబడి అయింది గానుగాడు కాలంలో చెరుకు అందని నిజామాబాదు ఫ్యాక్టరీ, చిత్తూరు ఫ్యాక్టరీ తప్పించి మిగతా ఆరు ఫ్యాక్టరీలు ఈ సీజనులో లాభాలు గడించగలవని ఆశించబడుతున్నది.

1974 మార్చి చివరినాటికి ప్రభుత్వం సహకార చక్కెర ఫ్యాక్టరీల మీద రూ. 2.75 కోట్లు పెట్టుబడి పెట్టింది. 1973-74 లో ఐదు సహకార చక్కెర ఫ్యాక్టరీలకు వాటా మూలధనం క్రింద రూ. 41 లక్షలు వాటా మూలధన రుణం క్రింద రూ. 15 లక్షలు విడుదల చేయబడింది. కొత్తగా ఏర్పాటు అయ్యే సహకార చక్కెర ఫ్యాక్టరీల పనిని తొందరగా చేయడంకోసం ప్రణాళిక వెలుపల సహాయం చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం జాతీయ సహకారాభివృద్ధి సంస్థను కోరింది.

చేనేత పరిశ్రమలు :

రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా పథకాలు, ప్రత్యేక పథకాల ద్వారా సహాయం అందినప్పటికి విద్యుత్ కోతవల్ల స్పిన్నింగ్ మిల్లుల నుండి తగినంత నూలు అంద నందున 1973-74 లో చేనేత పరిశ్రమ సంక్షోభాన్ని ఎదుర్కొవలసి వచ్చింది. 1973-74 మూడవ పావుసాలులో మాత్రం పరిస్థితి మెరుగు అయింది. మన రాష్ట్రంలో నూలుకు వున్న గిరాకి, దాని ఉత్పత్తి కన్నా ఎక్కువగా వున్న కారణం చేత ప్రైవేటు, సహకార రంగాలలో, కొత్తగా స్పిన్నింగ్ మిల్లులను నెలకొల్పడానికి ప్రభుత్వం ప్రోత్సహించి సిఫారసు చేసిన 14 దరఖాస్తులలో సహకార రంగం క్రింద ఇదివరకే 4 లై సెన్సులు మంజూరు చేయబడ్డాయి. మిల్ లై సెన్సులు ఈ ఏడాది రాగలవని ఆశించబడుతున్నది. ప్రైవేటు రంగంలో కొన్ని స్పిన్నింగ్ మిల్లులను విస్తరించాలని కూడా ప్రభుత్వం సిఫారసు చేసింది. సహకార స్పిన్నింగ్ మిల్లుల నిర్వహణలో చెప్పకోదగిన అభివృద్ధి సాధించబడిందని వాటిలో కొన్ని మిల్లులు విస్తరణ చేయడానికి ఆధునికం చేయడానికి సంబంధించిన కార్యక్రమాన్ని చేపట్టాయి.

నేత పనివారల సహకార సంఘాలకు రిబేటు చెల్లించకపోవడం గురించి తరచుగా వచ్చిన విన్నపాలను దృష్టిలో ఉంచుకొని బకాయిలు అన్నింటినీ పరిష్కరించడానికి ప్రభుత్వం నిశ్చయించింది. ఈ ఏడాది ముగిసేలోగా ఈ నిశ్చయాన్ని అమలుపరచడానికి తగు చర్యలు తీసికొనబడుతున్నాయి. చేనేత రంగంలోని ఎంపిక చేసిన కొన్ని రంగాలు స్వయంపోషకత్వాన్ని సాధించడంలో, సమగ్ర సహాయాన్ని అందించగల ప్యాకేజీ పథకంవంటి కొన్ని కొత్త పథకాలను చేపట్టడానికి నిధుల కొరత మూలంగా వీలులేక పోయింది. వస్త్రాల ప్రాసెసింగు యూనిటు మూలంగా చేతిమగ్గాలు, మరమగ్గాలతో తయారైన వస్త్రాల వ్యాపారం ఇతోధికం అవుతుంది. కాబట్టి స్వయం ఉపాధి పథకం క్రింద వస్త్రాల ప్రాసెసింగు యూనిటును ఏర్పాటుచేసేపని చేపట్టబడింది. 1973-74 లో చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమాల్లో నెల్లూరులో జరీ తయారీ యూనిటు పనిప్రారంభించడం, రాష్ట్రంలోగల

ఇటువంటి యూనిట్లలో ఇది మొదటిది. యీ యూనిటు జరీ ఉత్పత్తి పనిని ప్రారంభించి రాష్ట్రంలోని చేనేత యూనిట్లకు దానిని సరఫరా చేస్తున్నది.

రాష్ట్ర మందలి చేనేత పరిశ్రమాభి వృద్ధికి అవసరమైన చర్యలు సూచించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం అధికార్లు, అనధికార్లతో ఒక చిన్న సంఘాన్ని ఏర్పాటు చేసింది. కేంద్ర ప్రభుత్వం నియమించిన సంతానం కమిటీ, కార్యపరిశీలక సంఘం సిఫారసులను ముఖ్యంగా దృష్టిలో వుంచుకుని పై సంఘం తగు సూచనలు చేయ వలసి వుంటుంది.

మరమగ్గాలు :

కేంద్ర ప్రభుత్వ మరమగ్గాల విచారణ సంఘం సిఫారసులు చేసిన మీదట మన రాష్ట్రానికి 12 వేల మరమగ్గాలు కేటాయించబడ్డాయి పీటిని సహకార రంగంలో గాని, ప్రైవేటు రంగంలో గాని నెలకొల్పవసి వుంటుంది ఈ పథకాన్ని పూర్తిగా సహకార రంగంలోనే అమలు పరచడానికి తగినన్ని ఏనరులు లేనందున ప్రైవేటు వ్యక్తులు మరమగ్గాలు ఎక్కువగా కోరుతున్నందున ప్రైవేటు రంగంలో లైసెన్సులు ఇవ్వడం ద్వారా మరమగ్గాలు సరఫరా చేయాలని పీలయినంతవరకు వాస్తవంగా మరమగ్గాలు అవసరమైన నేతపనివారికి గాని, విద్యావంతులైన నిరుద్యోగులకు కాని లైసెన్సులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది 12 వేల మరమగ్గాల కోసం దరఖాస్తులు వస్త్ర పరిశ్రమల కమీషనర్‌కు అందాయి.

పట్టు పరిశ్రమ :

పట్టు పరిశ్రమ శ్రామిక ప్రధానమైన పరిశ్రమ. ఇది బీదవర్గాలకు చెందిన ప్రజలకు ఉపాధి కల్పిస్తుంది. మన రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలు, చిత్తూరు. అనంతపురం జిల్లాలలోని కొన్ని ప్రదేశాలు పట్టు పరిశ్రమ, టస్సార్ పరిశ్రమ అభి వృద్ధికి మిక్కిలి అనుకూలమైనట్టివి. ఈ కార్యక్రమానికి రూ 2 లక్షలు మాత్రమే కేటాయించబడినప్పటికి బ్యాంకుల నుండి ఆర్థిక సహాయం పొందడం ద్వారా నిధులు సేకరించడానికి కృషి జరుగుతున్నది.

ఆంధ్ర ప్రదేశ్ ఖాదీ, గ్రామ పరిశ్రమల మండలి :

1959 లో ఏర్పాటయిన ఈ మండలి ఖాదీ గ్రామ పరిశ్రమల అభివృద్ధి కోసం ఆర్థిక సహాయం అందజేస్తున్నది. అఖిల భారత ఖాదీ గ్రామ పరిశ్రమల కమీషను 1973-74 లో మండలికి మొట్టమొదట రూ. 41.75 లక్షలు కేటాయించి నప్పటికీ కేంద్ర ప్రభుత్వం కమీషను బడ్జెటును చాలవరకు ఎగించిన కారణంగా ఈ కేటాయింపు దరిమలా రూ 10.7 లక్షలకు తగ్గించబడింది. 1974-75 బడ్జెటు కేటాయింపులు కమీషనుసు అందలేదు. ఈ విషయం గురించి 1974 జూలైలో కమీషనుతో చర్చించాలని మండలి ప్రతినిధులు సంబంధిస్తున్నారు. సబబైన కేటా యింపు చేయబడగలదని ఆశించడం జరుగుతున్నది. కమీషను నుండి సహాయం పొందడం ద్వారా రాష్ట్రంలో ఆవుపేడ గ్యాసు ప్లాంటు నెలకొల్పే పథకాన్ని మండలి అమలుపరచగలదని గూడ ఆశించబడుతున్నది.

సహకార జనప ఫ్యాక్టరీ :

ముఖ్యంగా శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలు జనపనారను పండిస్తున్నాయని ఆ పంటను ప్రాసెసింగు నిమిత్తం పశ్చిమ బెంగాలుకు పంపడం జరుగుతున్నదని గౌరవనీయ సభ్యులకు విదితమే. జనపనార ప్రాసెసింగు పనిని అది పండిన ప్రదేశాల్లోనే చేపట్టేందుకు వీలుగాను పెక్కుమంది స్థానిక ప్రజలు ముఖ్యంగా ఆదివాసులకు లాభదాయకమైన వృత్తి అవకాశాలు సమకూర్చడానికిని జనపనార ఫ్యాక్టరీ స్థాపన నిమిత్తం ప్రభుత్వం సాలూరుతో సహకార సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ సంఘం కేంద్ర ప్రభుత్వంనుండి లైసెన్సును సంపాదించింది. సంఘం వాటా మూలధనం క్రింద రాష్ట్ర ప్రభుత్వం రూ. 25.00 లక్షలు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ రూ. 15.00 లక్షలు విరాళంగా యిచ్చాయి. ఈ పథకానికి రూ. 4.25 కోట్లు వ్యయం కాగలదని ఆశించబడుతున్నది. రాష్ట్రంలో మొట్ట మొదటిది అయినటువంటి, బహుశ: దేశమందలి ఆదివాసీ ప్రాంతాల్లో ప్రథమమైనటువంటి ఈ పథకాన్ని వీలయినంత త్వరలో పూర్తిచేయటానికి చర్యలు తీసుకోవటం జరుగుతున్నది.

లఘుపారిశ్రామిక సహకార సంఘాలు :

మామూలుగా సాంప్రదాయకమైన వృత్తినైపుణ్యంగల చిన్న చిన్న జన సముదాయాలకు తోడ్పడే నిమిత్తం లఘు పారిశ్రామిక సంఘాలద్వారా కృషి చేయబడుతున్నది. బ్యాడ్మింటను రాకెట్లకు వాడే గట్ లయారుచేసే పనివారి కోసం తూర్పు గోదావరి జిల్లాలో సెక్నిషియన్ల సంఘం, గుడివాడలోని చర్మ కారులకోసం కశేబరాలను వినియోగించే సంఘం, కృష్ణా జిల్లాలో పడవల నిర్మాణ సంఘం—ఈ సంఘాల పథకాలు ఇటీవలే రూపొందించబడినాయి. విద్యావంతులైన అంధులు, తుంటివాళ్ల సహకార సంఘం ఒక దాన్ని హైదరాబాదులో ఏర్పాటు చేయాలని సంకల్పించబడింది.

పబ్లిక్ సంస్థా విషయాల రాష్ట్ర బ్యూరో :

పారిశ్రామిక కార్యకలాపాల్లో ప్రభుత్వం ఇతోధికంగా పాల్గొంటున్నందువల్లను ప్రభుత్వ యజమాన్యం క్రింది యూనిట్లు ప్రభుత్వం ఆర్థిక పెట్టుబడి పెట్టే యూనిట్ల సంఖ్య పెరుగుతున్నందువల్లను యూనిట్ల పని తీరుతెన్నులను సమీక్షించి ఈ యూనిట్లకు సంబంధించిన విషయాలపై ప్రభుత్వానికి తగు సలహాలు ఇవ్వడంకోసం ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం ఏర్పడింది. పబ్లికు సంస్థల విషయంలో రాష్ట్ర శాసనమండలి సభ్యులతో ఏర్పాటయిన సంఘం కొంతకాలంక్రితం తమ నివేదికలో ఇటువంటి సిఫారసునే చేసింది. అందుచేత ప్రభుత్వ పరిశ్రమల శాఖ యజమాన్యం క్రింది యూనిట్ల పని తీరుతెన్నులను సమీక్షించి తగు సలహాలు ఇచ్చే నిమిత్తం పచివాలయమందలి పరిశ్రమల శాఖలో ఒక విభాగాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది. ఈ విభాగం ప్రభుత్వ పరిశ్రమల శాఖ కార్యదర్శి ప్రత్యక్ష నియంత్రణ క్రింద పని చేస్తుంది. ఇందులో ఆర్థిక నిపుణులు, సాంకేతిక నిపుణులు వుంటారు. ప్రభుత్వ యజమాన్యం క్రింది యూనిట్ల నిర్వహణను గురించి సన్నిహితంగా పరిశీలించి వాటి నిర్వహణను మెరుగుపరచే విషయంలో సలహాలు ఇస్తారు.

పారిశ్రామిక ట్రస్టు నిధి :

తెలంగాణా ప్రాంతమందలి పరిశ్రమలను ప్రోత్సహించే నిమిత్తం వెనుకటి హైదరాబాదు ప్రభుత్వం 'పారిశ్రామిక ట్రస్టు నిధి' ఒకటి ఏర్పాటు చేసిందనే సంగతి గౌరవనీయ సభ్యులకు తెలిసినదే. ఈ నిధిని రాష్ట్రంలోపల, రాష్ట్రం వెలుపలవుండే కంపెనీల ఈక్విటీ మూలధనంలో పెట్టుబడి పెట్టడానికి ఆయా కంపెనీలకు. పారిశ్రామిక పేత్తలకు రుణాలు ఇవ్వడానికి వినియోగించబడుతూ ఉండేవి. ఈ నిధి నిర్వహణ పనిని పైన తెలిపిన పబ్లికు సంస్థల విషయాలు రాష్ట్ర బ్యూరోకు అప్పగించడం ద్వారాను తెలంగాణా ప్రాంతమందలి పరిశ్రమలను ప్రోత్సహించే నిమిత్తం శాశ్వీయ ప్రణాళిక గరిష్ట పరిమితులకు మించి నిధినుండి ప్రతి సంవత్సరం పైకాలను విడుదల చేయటం ద్వారాను ట్రస్టు నిధి వినియోగాన్ని క్రమబద్ధం చేయాలని ప్రభుత్వం ఇప్పుడు నిర్ణయించింది. 1974-75 లో విడుదల చేయదలచిన పైకాల వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి :

వరుస సంఖ్య	కార్పొరేషన్/కంపెనీ పేరు	1974-75 లో పారిశ్రామిక పరిశోధన, అభివృద్ధి నిధి (పారిశ్రామిక నిధి) నిలువ నుండి విడుదల చేయవలసిన మొత్తం (రూ. లక్షలలో)	1974-75 లో తెలంగాణా ప్రాంతమందు అమలు పరచవలసిన పథకం పేరు
(1)	(2)	(3)	(4)
1.	ఆంధ్రప్రదేశ పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్, హైదరాబాదు.	50.00	స్టీలు బిల్లెట్లు ఖమ్మం.
2.	విజాం చక్కెర ఫ్యాక్టరీ, హైదరాబాదు.	10.00	మిర్యాలగూడ చక్కెర ఫ్యాక్టరీ.
3.	ఆంధ్రప్రదేశ పారిశ్రామిక సదుపాయాల సంస్థ హైదరాబాదు.	15.00	పటాన్ చెరువు. ఇ. సి. ఐ. ఎల్. యాన్సిలరీ ఎస్టేట్, ఖమ్మం, జహీరాబాదు, మహబూబ్‌నగర్, కూకట్‌పల్లి.

(1)	(2)	(3)	(4)
4.	ఆంధ్రప్రదేశ గనుల కార్పొరేషన్, హైదరాబాదు.	5.00	మైలారం కాపర్ మైన్స్, గ్రాఫైట్ క్రూ సి బుల్స్, ఖమ్మం.
5.	ఆంధ్రప్రదేశ చర్మ పరిశ్ర మాభివృద్ధి కార్పొరేషన్, హైదరాబాదు.	2.50	కరీంనగర్ ముడి సరుకులు - ఉత్పత్తి కేంద్రం.
6.	ఆంధ్రప్రదేశ లఘు పారి శ్రామికాభివృద్ధి కార్పొరేషన్, హైదరాబాదు.	2.50	పటాన్ - చెరువు కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాదులలో ఉమ్మడి రంగపు పరిశ్రమలు ప్రారంభించడం.
	మొత్తం	85.00 లక్షలు.	

తెలంగాణా ప్రాంతానికి సంబంధించినంతవరకు పారిశ్రామికాభివృద్ధి వనరుల కొరతను కొంతవరకైనా తగ్గించడానికి ఈ ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధిని శీఘ్రతరం చేయడానికి ఇది తోడ్పడగలదని ఆశించబడుతున్నది.

స్వయం ఉపాధి కార్యక్రమం :

విద్యావంతులైన నిరుద్యోగులకోసం స్వయం ఉపాధి కార్యక్రమాల క్రింద చిన్న పరిశ్రమలు, సర్వీసు యూనిట్లు, చిన్న వ్యాపార సంస్థలను ప్రోత్సహించే పనులు పరిశ్రమల శాఖకు అప్పగించబడింది. 1973-74లో ఈ కార్యక్రమం క్రింద 1911 మంది పారిశ్రామిక వేత్తలకు స్వయంఉపాధి కల్పించడంద్వారా 1911 యూనిట్లను నెలకొల్పడంజరిగింది. 7,625 మందికి ఇతర ఉపాధిఅవకాశాలు కల్పించబడ్డాయి. ఇందు నిమిత్తం రూ. 2.44 లక్షలు పెట్టుబడి పెట్టబడింది. 1972-73లో ఇదే కార్యక్రమంక్రింద 657 యూనిట్లు నెలకొల్పడమే కాకుండా 2,548 మందికి ఇతర ఉద్యోగావకాశాలు కల్పించబడ్డాయి. ఇందు నిమిత్తం రూ.146.00 లక్షలు పెట్టుబడి పెట్టడం జరిగింది. ఈ పథకంలో మరొక ముఖ్యమయిన విశేషం ఏమిటంటే షెడ్యూలు కూలాలు, షెడ్యూలు తెగలు, సమాజంలోని ఇతర బలహీన వర్గాలకు చెందిన విద్యావంతులయిన నిరుద్యోగుల కోసం ఇటీవల చౌకధర దుకాణాలు అనేకం ఏర్పాటు చేయబడ్డాయి.

ఆటోమోబైలు విడిభాగాల తయారీ, సిరామిక్ వస్తువులు మున్నగువాటి తయారీపని చేపట్టడంకోసం 1972-73 లో ఆయిదు టెక్నిషియన్ సహకార సంఘాలు నమోదుకాగా, 1973-74 లో 14 సంఘాలు నమోదు అయినాయి. సబ్సిడీ

ఉపాధిపథకాలక్రింద 1972-73 లో 269 మంది గ్రాడ్యుయేట్లు, డిప్లమా హోల్డర్లకు 1973-74 లో 620 మంది గ్రాడ్యుయేట్లు డిప్లొమా హోల్డర్లకు ఉపాధి వసతి కల్పించ బడింది. కమీషను ఏజెంట్ల పథకం క్రింద 266 మంది టెక్నికల్, డిప్లమా హోల్డర్లకు శిక్షణయిచ్చి వారికి ఉద్యోగ వసతి కల్పించడ జరుగుతుంది. ఈ శాఖ అమలుపరచిన 10 ఉపాధికల్పన పథకాల మూలంగా 1973-74 లో 11,095 మందికి ఉపాధి వసతి కల్పించి వుండవెచ్చునని అంచనా వేయబడింది మరో 2720 మందికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడం జరుగుతున్నది

ప్రోత్సాహకాలు :

పారిశ్రామిక యూనిట్లకు రాష్ట్రీప్రోత్సాహకాల పథకం క్రింద 48 యూనిట్లకు 73-74 లో రూ. 11 43 లక్షల మొత్తం చెల్లించబడింది స్థానిక పరిస్థితులను దృష్టిలోవుంచుకుని శాఖ వివిధ రాష్ట్రీపథకాలను సమీక్షిస్తున్నది వాటిని కట్టుదిట్టంగా అమలు పరచడం కోసం పొరుగు రాష్ట్రాలు వివిధ ప్రోత్సహకాలను సమకూరుస్తున్నాయి

రాష్ట్రంలోని 6 వెనుకబడిన జిల్లాలయందు క్రొత్త పారిశ్రామిక యూనిట్లలో పెట్టే పెట్టుబడిపై సబ్సిడీ ఇవ్వడానికి ఆరు వెనుకబడిన జిల్లాలను ప్రకటించుటకై ప్రతిపాదనలు పంపవలసిందిగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. 6 రెవిన్యూ జిల్లాలను పూర్తిగా సూచించేబదులు రాష్ట్రీమందలి 3 ప్రాంతాలలోగల వెక్కు అభివృద్ధి వికాస కేంద్రాలు ఈ పథకం క్రిందికి వచ్చేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయిలో 6 ప్రాంతాలను సూచి చింది. ఆ విధంగా రాష్ట్రీమందలి 14 వెనుకబడిన జిల్లాలకుగాను 12 జిల్లాలు కేంద్రప్రభుత్వం ఆమోదించిన పథకం క్రిందికి పూర్తిగా గాని కొంతవరకుగాని వచ్చాయి 1973-74 లో రాష్ట్రంలోని 90 యూనిట్లకు రూ. 70 లక్షలకు పైగా కేంద్ర సబ్సిడీ మంజూరు చేయబడింది

కేంద్ర సబ్సిడీ పథకాలలో మరికొన్ని ప్రాంతాలు చేర్చే నిమిత్తం శాసన సభ్యుల నుండి, స్థానిక సంస్థల నుండి విజ్ఞప్తులు అందుతూనే వున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయం గురించి కేంద్ర ప్రభుత్వానికి వ్రాసింది. ఏ రాష్ట్రంలోనైనా ఈ పథకం క్రింద మరికొన్ని ఇతర ప్రాంతాలు చేర్చే ప్రతిపాదనగాని ఈ విషయంలో నిర్దేశించిన విధానాలను మార్చే ప్రతిపాదనగాని ప్రస్తుతం వీదీలేదని కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. కేంద్రప్రభుత్వం పథకం క్రింద మరికొన్ని ప్రాంతాలను చేర్చే విషయాన్ని పరిశీలించినపుడు, ఇందు నిమిత్తం అందిన వివిధ విజ్ఞప్తులను దృష్టిలో వుంచుకుని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి తమ సిఫారాసులు పంపగలదు. ఈలోగా పారిశ్రామిక వేత్తలు ఈ పథకం ప్రయోజనాలను సంపూర్ణంగా ఉపయోగించుకుని ప్రకటిత ప్రాంతాల్లో పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు రాగలరని ఆశించడం జరుగుతున్నది. ఈ విషయంలో సాధ్యమైనంత సహాయం వారికి అందజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా వున్నది.

ప్రయివేటు రంగం :

కేంద్ర రంగంలోను, రాష్ట్ర ప్రభుత్వ రంగంలోను, ఉమ్మడి రంగంలోను వెక్కు ముఖ్యమైన పారిశ్రామిక యూనిట్లు ఇదివరకే నెలకొల్పబడ్డాయి. ప్రస్తుతం

నెలకొల్పబడుతున్నాయి. అయితే క్రొత్తగా నెలకొల్పే యూనిట్లకు పెట్టే పెట్టుబడులలో అధిభాగం తప్పనిసరిగా ఈ ప్రయివేటురంగంనుండి రావలసిన అవసరం ఎంతయినా వున్నది ఈ అంశాన్ని దృష్టిలో వుంచుకొని అనుమతి పత్రాలు లైసెన్సుల కోసం అందిన దరఖాస్తులను శీఘ్రంగా పరిశీలించి వాటిని కేంద్ర ప్రభుత్వానికి పంపే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. నేను ఇంతకు ముందే వివరించిన ప్రకారం చిన్న యూనిట్ల విషయంలో వివిధ శాఖలనుండి అనుమతి శీఘ్రంగా లభించేట్లు చూడడం కోసం జిల్లా స్థాయి సంఘం ఒకటి నియమించబడింది. పెద్ద తరహా పరిశ్రమలకు అనుమతి ఇవ్వడం కోసం రాష్ట్ర స్థాయిలో సంఘాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన పరిశీలనలో వున్నది. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలకు వనకూర్చే ప్రోత్సాహక పథకాన్ని కట్టుదిట్టంగా అమలు పరిచేందుకు వీలుగా దాన్ని సమీక్షించడం జరుగుతున్నది. అభివృద్ధి వికాస కేంద్రాలలో ఆంతర్ వ్యవస్థ సౌకర్యాలు మెరుగు పరచే నిమిత్తం పారిశ్రామిక సదుపాయాల సంస్థ పథకాలను రూపొందిస్తున్నది రాబోయే సంవత్సరాలలో రాష్ట్ర పారిశ్రామిక రంగంలో ప్రయివేటు పెట్టుబడులు ఇతోధికంగా ఆకర్షించేందుకు ఈ చర్యలన్నీ తోడ్పడ గలవని ఆశించబడుతున్నది.

1973-74 లో అనుమతి పత్రాలు లైసెన్సులు సాంకేతిక అభివృద్ధి విషయాల డైరక్టరేటు జనరలు ద్వారా రిజిస్ట్రేషను నిమిత్తం సిఫారసుచేసిన దరఖాస్తుల సంఖ్య 152. ఇందు నిమిత్తం రూ 426 కోట్ల పెట్టుపడి అవసరం కాగలదని అంచనా వేయబడింది. 31-3-1974 నాటికి కేంద్ర ప్రభుత్వం వద్ద 68 దరఖాస్తులు పెండింగులో వున్నాయి ఇందు నిమిత్తం రూ. 203 కోట్ల పెట్టుబడి అవసరం కాగలదని 19,800 మందికి ఉపాధి వసతి లభించగలదని అంచనా వేయబడింది 1973-74 లో రాష్ట్రంలోని పారిశ్రామిక వేత్తలకు రూ. 161 కోట్లు వ్యయం కాగల 16,800 మందికి ఉపాధి వసతి లభించగల 50 యూనిట్ల విషయంలో అనుమతి పత్రాలు లభించాయి. ఈ యూనిట్లు కేంద్ర రంగం, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషను, సహకార రంగానికి చెందినవి. ఈ యూనిట్లను శీఘ్రంగా నెలకొల్పేందుకు వీలుగా లైసెన్సులు పొందిన వారితో శాఖ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నది.

ఒక ప్రయివేటు ఎరువుల కర్మాగారాన్ని కాకినాడలో నెలకొల్పేందుకు లైసెన్సు ఇవ్వబడిన సంగతి గౌరవనీయ సభ్యులకు తెలిసినదే. ఈ ప్రాజెక్టు పని ప్రగతిని పరిశీలించేందుకు, ఈ విషయంలో వీలయినంతవరకు సమస్త సహాయాన్ని అందజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ కార్యదర్శుల స్థాయిలో ఒక ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటుచేసింది పెట్రోలియం ఉత్పత్తులకు తీవ్రమైన కొరత ఏర్పడినందువలనను ధరలు విపరీతంగా పెరిగినందువలనను ప్రస్తుత పరిస్థితులలో బొగ్గు ప్రధానమైన ఎరువుల ఫ్యాక్టరీలు స్వయం పోషకత్వంతో పనిచేయగలవు. కాబట్టి ముఖ్యంగా మన రాష్ట్రంలో బొగ్గు ప్రధానమైన ఎరువుల ఫ్యాక్టరీలు మరికొన్ని ఏర్పాటు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి నచ్చచెప్పేటందుకై కృషి జరుగుతున్నది. కాస్టిక్ సోడా ఆముదాల పారిశ్రామిక కూటమి, చిన్నచిన్న ఉక్కు కర్మాగారాలు మొదలైనవి ఏర్పాటు చేపేందుకు లైసెన్సులు జారీ చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా కోరడం జరిగింది.

వ్యవసాయ ప్రధానమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సమతుల్యమైన ఆర్థికాభివృద్ధిని సాధించేటట్లు చూడడంకోసం ఈ రాష్ట్రానికి శీఘ్రపారిశ్రామిక వికాస సౌకర్యాలు సమకూర్చవలసిన ప్రాధాన్యతను గురించి ప్రత్యేకంగా నొక్కిచెప్పవలసిన అవసరం లేదు. మరికొంత కాలంవరకు నిధుల కొరత సమస్య ఎదురవుతూనే వుండవచ్చును. అయినప్పటికినీ పైన నేను పేర్కొన్న వివిధ కార్యకలాపాలు. కృషిమూలంగా కొత్త పారిశ్రామిక పెట్టుబడులకు అనుకూలమయిన వాతావరణం ఏర్పడగలదని లాభదాయకమయిన ఉపాధి సౌకర్యాలు గణనీయంగా పెరగగలవని తర్కబద్ధంగా రాష్ట్రమంతటి అత్యధిక ప్రజానీకంయొక్క జీవన ప్రమాణాలు మెరుగుపడగలవని రాష్ట్ర ప్రభుత్వం విశ్వసిస్తున్నది. రాబోయే సంవత్సరాల్లో పారిశ్రామిక రంగంలో పారిశ్రామిక వికాసం, స్వయం సమృద్ధి, సాంఘిక న్యాయం-ఈ త్రివిధ లక్ష్యసాధనకోసం రాష్ట్ర ప్రభుత్వం సర్వవిధాలా కృషిచేయగలదు.

విదేశీ వర్తకం, ఎగుమతుల అభివృద్ధి :

వాణిజ్య, ఎగుమతి అభివృద్ధి శాఖకు రూ. 5,11,000 లు కేటాయించబడినాయి. వర్తక, పారిశ్రామిక రంగాల్లో ఎగుమతి సౌకర్యాలు పెంపొందింపజేయటానికి రాష్ట్ర స్థాయిలో ఎగుమతి దృక్పథాన్ని ప్రోత్సహించడానికి 1966 లో ఈశాఖ ఏర్పాటు చేయబడింది. అప్పటినుండి దిగుమతిదార్లు, ఎగుమతిదార్లతో సంబంధాలు ఏర్పరచుకోవడం, ఎగుమతి దిగుమతులకు సంబంధించిన వివిధ అంశాల విషయంలో పెక్కు సంస్థలను ప్రోత్సహించడంద్వారా రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన లక్ష్యాలను సాధించడంలో ఈ శాఖ ప్రముఖపాత్ర వహిస్తూ వచ్చింది. ఈ శాఖ చర్చాగోష్ఠులను, సదస్సులను ఏర్పాటు చేస్తున్నది. ఎగుమతి దిగుమతుల కార్యకలాపాలు నిర్వహించేవారి సమాచారం నిమిత్తం కరపత్రాలు ప్రచురిస్తున్నది. 1965-66 లో రూ. 45 కోట్ల విలువచేసే ఎగుమతి వ్యాపారం జరిగింది ఈ శాఖ కృషివల్ల అది 1971-72 లో రూ. 72 కోట్లకు పెరిగింది.

రాష్ట్రంనుండి జరిగే ఎగుమతులను ప్రోత్సహించడానికి పారిశ్రామిక అవసరాలకు, ముఖ్యంగా లఘుపారిశ్రామిక రంగానికి అవసరమైన వివిధ ముడిపదార్థాలను రాష్ట్రంలోకి దిగుమతి చేసుకోవడానికి ఆయా సమయాలందు నిర్ణయించి, ఎంపిక చేసే సరకుల విషయంలో దేశంలోపల వ్యాపార కార్యకలాపాలను చేపట్టడానికిగాను 1972లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాపార సంస్థ నెలకొల్పబడింది. ఈ సంస్థ ఏర్పాటయిన పిమ్మట, వాణిజ్య, ఎగుమతి అభివృద్ధి శాఖను కొనసాగించాల్సిన అవసరం లేదని భావించబడింది. అందుచేత యీ శాఖను రద్దుచేసి దాని కార్యకలాపాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాపార సంస్థకు అప్పగించాలనే ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయి. 1974. నవంబరు 14 నుండి డిశెంబరు 13 వరకు ఢిల్లీలో జరిగే భారత అంతర్జాతీయ వ్యాపార ప్రదర్శనలో రాష్ట్ర ప్రభుత్వం పాల్గొనాలని నిర్ణయించింది.

DEMAND No. XIIIL.

Major Head

(*i*) 328 Mines & Mineral.
(*ii*) 528 Capital outlay on Mining and Metallurgical an industries.
(*iii*) 728 Loan foi Mining and Metallurgical industries.

Demand for grant is—

Non Plan ..	.. Rs.	25,40,000
Plan	.. Rs.	1,36,78,000
Total..	Rs.	1,62,18,000

The details of the Grant are sa follows :

NON-PLAN

328 *Mines and Minerals*		Rs. 15,40,000
(*a*) Direction and Admiristration ..	Rs. 14,21,800	
(*b*) Survey and Mapping	Rs. 11,200	
(*c*) Mineral exploratior	Rs. 1,07,000	
728 *Loans for Mining and Metallurgical Industries.*		
(*a*) *Development of Mines:*		
(*i*) Loans to Andhra Pradesh Mining Corporation ..	.. Rs. 10,00,000	Rs. 10,00,000
Total..		Rs. 25,40,000

PLAN.

328 *Mines and Minerals:*		Rs. 10,53,000
(*a*) Direction & Administration	.. Rs. 2,05,000	
(*b*) Survey and Mapping		
(*c*) Mineral exploration ..	.. Rs. 6,55,000	
(*d*) Research	.. Rs, 1,40,000	
(*e*) Education & Training ..	.. Rs. 53,000	
528 *Capital Outlay on Mining & Metallurgical Industries.*		Rs. 1,26,25,000
(*a*) Investment in A.P. Mining Corporation Limited ..	.. Rs. 20,00,000	
(*b*) Singareni Collieries ..	.. Rs. 1,00,00,000	
(*c*) Tungabhadra Steel Project	.. Rs, 6,25,000	
Total ..		Rs. 1,36,78,000
Grand Total ..		Rs. 1,62,18,000

Andhra Pradesh occupies a place of distinction in the field of wealth and ranks high both in mineral potential and in mineral production. The value of the minerals produced has been estimated at about Rs. 20 crores a year. Among the important minerals contributing to the value of production are Coal, Limestone, Barytes, Asbestos, Mica, Manganese and Iron-ore.

The Department of Mines and Geology helps in proper assessment or mineral revenue in addition to assisting the discharge of regulatory functions connected with mineral development and promotional work such as investigation and evaluation of mineral prospects for their effective utilisation. Besides, the State Mines & Geology Department Co-ordinates all programmes of mineral investigations in the State taken up by Central and State Agencies. In carrying out these investigations the Department allocates priority on the basis of the suitability of the minerals and demand for setting up mineral based industries, and export potential.

Programme and achievements for 1973-74:

The Plan Budget of the Depertment for the year 1973-74 was Rs. 11 19 lakhs. Out of this provision, the following schemes were formulated during the year:

Schemes	Rs. in lakhs
1. Intensification of Mineral Survey ..	2.44
2. Coordination and Research Work ..	0.56
3. Special Project for Rayalaseema Development	1.08
4. Half-a-million Jobs Programme ..	6.19

Besides, the Government have also sanctioned a sum of Rs. 1.50 lakhs for the exploratory work for the Copper deposits at Mailaram in Khammam District. Under the Half-a-Million Jobs Programme, the Department has appointed seven stipendiary Assistant Geologists under the centrally sponsored schemes for importing necessary field training in Geological exploration methods and after training they were assigned specific mineral investigation work.

The progress of mineral investigations taken up by the Department during 1973-74 is indicated below:

1, *Bauxite Raktakonda in Visakhapatnam District*:

Detailed investigations were carried out during 1973-74 by the Department of Mines and Geology for Bauxite in Raktakonda in Visakhapatnam District. Out of 29 bore holes the Department has

comp' 1 25 bore holes on the top of Raktakonda upto February 1974 ach eving a total meterage of 758 meters. The exploratory drilling for Bauxite is in progress.

Geological Survey of India took up investigation for Bauxite in Galikonda in Visakhapatnam Distiict over an area of 0.61 Sq. Kms. A to'al of 85 bore holes with an aggregate of 2078.25 m. were drilled, 22 pi s with a total of 919.87 cu.m. of excavation were pit down and 3580 samp'es were collected.

The Honourable Members would be happy to know that the probable reserves of B uxite from Galikonda is expected to be 11.08 Million Tonnes at Galikonda area and 4 Million Tonnes at Raktakonda area besides another 4 Million Tonnes in the area to be prospected at Raktakonda.

2. *Flux Grade Lime Stone—Dachepalli (Guntur):*

D. lling for Flux Grade Lime Stone which was started in Dachapalli Reserve Forest areas has been completed. A total of 14 holes have been drilled involving a total meterage of 640 metres and the mineral was proved to a depth of 7 metres with a total reserves of 1.5 million tonnes.

Preliminary investigation for Lime Stone in Tandur, Ballampalli Reserve Forests, Graphyical investigation for Graphite in Visakhapatnam District, and investigation for Quartzites in Kurnool District to study its usefulness in Glass industry and refactories have been taken up.

Investigation carried over by other Agencies:

Ramgiri Gold deposits occur in Dharmavaram Taluk, Anantapur District. The Bharat Gold Mines Limited recommended exploratory work and has completed preparatory steps in this regard. It has been decided to take up first Chinna Bavi Mine in the Dost Burugu Infrastructural facilities like laying K. V. Power line from Kuntimaddi village to Chinn.i bhavi mine at an expenditure of Rs. 1.80 lakhs and laying of road from Tallimadugiya (Via) Chin-Bhavi and from Musti Kovila to Ramagiri Gold Mines at a cost of Rs. 5.00 lakhs have been sanctioned during 1973-74

During 1974-75, the Department of Mines and Geology proposes to carry out the following schemes :

1. *Regional prospecting and Surveys:*

Under this scheme it is proposed to evaluate the potentialities of steatit and fire clay in terms of their requirements for use in electronic and as refracory raw material in the context of Steel Plant requirements.

2. *Exploratory Mining for Asbestos :*

Under this scheme the Department proposes to take up exploratory mining investigations for Asbestos in Malkapuram area in Kurnool District. Under the Special Development Programme for Rayalaseema region during 1972-73, detailed mapping of a strike length of 5 Kilometers Asbestos—Dolorite Zone in combination with initial pitting and trench cutting to prove the existence of the fibre was completed. The Government of India have also been addressed for acquiring the services of an expert for proper techniques of exploration and evaluation of asbestos deposit under the United Nations Development Programme assistance Scheme and their reply in the matter is awaited.

The Department proposes to carry out the following assignments during 1974-75 :

1. Detailed explorations for bauxite (Continuation of drilling and exploratory mining).
2. Systematic prospecting for dolomite in Cuddapah, Kurnool, Anantapur and Karimnagar Districts.
3. Detailed explorations for dolomite at Karepalli, Khammam district (exploratory drilling in conclusion of work already carried out).
4. Prospecting for barytes by drilling in Mangampeta, Cuddapah District to supplement the drilling work already taken up by the Geological Survey of India.
5. Prospecting for fuller's earth in Hyderabad district (for fuller evaluation of the deposits in Kodangal and Tandur Taluks).
6. Investigations of Vanodiferous magnetites of Tiruvur area Krishna District.
7. Enquiries for reported occurences of Chromite near Enukonda in East Godavari District, and
8. Asbestos in West Godavari District.

Mineral Revenue :

The anticipated mineral revenue for 1974-75 is approximately Rs. 65,00,000.

ANDHRA PRADESH MINING CORPORATION LIMITED

The Andhra Pradesh Mining Corporation, which was set up by the State Government in 1961 with the main objects of exploration and exploitation of the mineral deposits in the state, to set up beneficiation and processing plants for minerals, to collaborate with the private sector in setting up of mineral based industries in the state and to encourage systematic exploitation of minerals on scientific basis has operated the following mines during the Year 1973-74.

1. Asbestos ..Ramanuthalapalli, Cuddapah District.
2. Asbestos ..Brahmanapalli, Cuddapah District.
3. Asbestos ..Velidandla, Cuddapah District.
4. Ball Clay ..Dwarakatirumala, West Godavari District.
5. Fire Clay ..Punyakshetram, East Godavari District.
6. Clay ..Bommuru, East Godavari District.
7. Quartz ..Elkatta, Shadnagar, Mahbubnagar District.
8. Iron Ore ..Siddapuram, Ananthapur District.
9. Lime stone ..Ramathirtham, Kurnool District.

The activities of the Corporation so far had an emphasis on exploitation of minerals, which have an export orientation and import substitute value. The production of asbestos and ball clay resulted in considerable foreign exchange earning to the country. The Corporatoin is supplying the various grades of silica sand and felspar from its mine land crushing unit at Elkatta, Mahbubnagar District for glass making industry in the country.

New Mines :

The Corporation commissioned Indian Bureau of Mines for preparation of feasibility report for exploitation of copper deposits in Khammam District during the year. The Corporation also has a proposal for exploitation of barytes for use in the manufacture of barium chemicals and paints from the Mangampet area Cuddapah District which is reserved for exploitation by public sector agency. The Corporation also proposes to supply the flux grade limestone and dolomite for the Visakhapatnam Steel Plant from the deposits available near Jaggayyapeta of Krishna District. The Corporation proposes to take up mining of bauxite in Rakthakonda and Galikonda areas in Visakhapatnam District

Joint Ventures :

The Corporation has entered into a joint venture for graphite mining and refining based on the graphite deposits at Kavadigundla, Khammam District. The Corporation concluded an agreement for joint venture for mining rock phosphate based on the deposits available at Kasipatnam near Visakhapatnam District. The Corporation is also exploring the possibilities of exploiting Manganese ore in Srikakulam and Visakhapatnam District and Barytese in Cuddapah District through joint venture.

Funds :

The provision made for the Andhra Pradesh Mining Corporation for the 5th Five-Year Plan is Rs. 200 lakhs. For 1974-75 the Corporation envisaged a plan for Rs. 61 lakhs for taking up the expansion programmes. Due to paucity of funds, a provision of Rs.20 lakhs is made for the Corporation for 1974-75. The Corporation requires more funds for exploitation of the valuable minerals in the state and to earn foreign exchange value for the country. The Corporation has also set up an Exploitation Cell for proper study and advising the exploitation of mineral bearing areas in the State.

Singareni Collieries Company Ltd:

The Singareni Collieries Company which was incurring heavy losses up to the end of 1971, has made steady progress thereafter both in terms of production and despatches as well as financial results. The problem of accumulation of ground stocks has been effectively solved, although production has increased from 37 lakhs tonnes in 1969 to 53.12 lakhs in 1973-74. The Company has an expansion programme during 5th Plan to raise its annual production to 12 million tonnes by 1978-79 involving an investment of about Rs. 60 crores. Recently an agreement was signed between the Company, the State Government, the Central Government and the Coal Mines Authority on the financial assistance to be provided by the Central Government for implementing this programme. The Company has also received a Letter of Intent for setting up a Low Temperature Carbonisation Plant involving an investment of about

Rs. 7 crores. The Company has entered into an agreement with the Engineering Projects (India) Limited, for implementing the scheme through a separate subsidising company.

Tungabhadra Steel Products Limited.

Tungahadia Steel Products Limited is a registered company sponsored by the Government of India, Government of Karnataka and the Government of Andhra Pradesh. The original paid up capital of the company was Rs. 101 lakhs. Out of Rs. 101 lakhs, the Government of India invested Rs. 51 lakhs and the Government of Karnataka and the Government of Andhra Pradesh invested Rs. 25 lakhs each. In August 1971, an additional amount of Rs. 90 lakhs was required by Tungabhadra Steel Products Limited for its expansion. This expenditure of Rs. 90 lakhs would be met by additional investment of Rs. 45 lakhs in the equity share capital i.e. in the ratio of 2:1 between the Government of India and the respective State Govarnments, and the remaining amount of Rs. 45 lakhs by way of loans. On this basis, the additional investment of Rs. 45 lakhs was to be borne as follows:

	Rs. in lakhs.
1. Government of India	22.50
2. Karnataka Government	11.25
3. Andhra Pradesh Government	11.25
Total ..	45.00

In addition to subscribed capital of Rs. 25 this Government, an amount of Rs. 11.25 lakhs was sanctioned towards further investment by this State Government in Tungabhadra Steel production Limited by way of equity share capital to be made available in two years. Of this, amount of Rs. 5 lakhs was provided in the Budget for 1973-74 and released to the company, The balance amount of Rs. 6.25 lakhs has to provided in the current year's budget.

డిమాండు నెం. XLIII

పెద్ద పద్దు :

(i) 328 గనులు, ఖనిజములు

(ii) 528 గనులు, లోహ పరిశ్రమలపై పెట్టుబడి వినియోగం

(iii) 728 గనులు, లోహ పరిశ్రమలకు ఋణాలు

గ్రాంటు కొరకు డిమాండు :

ప్రణాళికేతరం	...	రూ. 25,40,000
ప్రణాళిక	...	రూ. 1,36,78,000
	మొత్తం	రూ. 1,62,18,000

గ్రాంటు వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :

ప్రణాళికేతరం :

328 గనులు, ఖనిజములు ... రూ. 15,40,000

(ఎ)	నిర్దేశ నిర్వహణలు	రూ. 14,21,800
(బి)	సర్వే, మ్యాపింగు	రూ. 11,200
(సి)	ఖనిజాన్వేషణ	రూ. 1,07,900

728 గనులు, లోహపరిశ్రమలకు ఋణాలు :

(ఎ) గనుల అభివృద్ధి :

(i) ఆంధ్ర ప్రదేశ్ గనుల వ్యవహారాల సంస్థకు ఋణాలు రూ. 10,00,000 రూ. 10,00,000

మొత్తం రూ. 25,40,000

ప్రణాళిక :

328. గనులు, ఖనిజములు ... రూ. 10,53,000

(ఎ)	నిర్దేశ నిర్వహణలు	రూ. 20,05,000
(బి)	సర్వే, మ్యాపింగు	రూ. ...
(సి)	ఖనిజాన్వేషణ	రూ. 6,55,000
(డి)	పరిశోధన	రూ. 1,40,000
(ఇ)	విద్య, శిక్షణ	రూ. 53,000

528. గనులు, ఖనిజ పరిశ్రమలపై పెట్టుబడి వినియోగం ... రూ. 1,26,25,000

(ఎ) ఆంధ్ర ప్రదేశ్ గనుల వ్యవహారాల సంస్థలో పెట్టుబడి ... రూ. 20,00,000

(బి) సింగరేణి కాలరీసు ... రూ. 1,00,00,000

(సి) తుంగభద్రస్టీలుప్రాజెక్టు రూ. 6,25,000

మొత్తం రూ. 1,36,78,000

వెరసి మొత్తం రూ. 1,62,18,000

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఖనిజ సంపద విషయంలో ప్రముఖ స్థానం వహిస్తున్నది. ఖనిజ లభ్యత విషయంలోను, ఖనిజోత్పత్తిలోను గూడా ఉన్నత స్థానం ఆక్రమిస్తున్నది. ఏటా ఉత్పత్తి అవుతున్న ఖనిజాల విలువ సుమారు రూ. 20 కోట్లుగా అంచనా వేయబడింది. ఈ ఉత్పత్తిలో ప్రధానంగా ఉన్న ఖనిజాలు—బొగ్గు, సున్నపురాయి, ముగ్గురాయి, ఆస్బెస్టాసు, అభ్రకం, మాంగనీసు, ముడి ఇనుము.

ఖనిజావాయాన్ని సక్రమంగా నిర్ధారణ చేయడంలోను, ఖనిజాభివృద్ధి కృషికి సంబంధించి ఉత్తమ వినియోగానికిగాను ఖనిజావకాశాల పరిశోధన, మదింపువంటి క్రమబద్ధీకరణ విధుల నిర్వహణలోను గనుల భూగర్భశాఖ తోడ్పడుతుంది. అంతే కాక రాష్ట్రంలో ఖనిజాల పరిశోధనకు సంబంధించి కేంద్ర రాష్ట్ర సంస్థలు చేపట్టిన కార్యక్రమాలన్నిటి ఈ శాఖ సమన్వయ పరుస్తుంది. ఈ పరిశోధనలను కొనసాగించడంలో ఖనిజాల అనుకూల్యతనుబట్టి, ఖనిజ ప్రధానమైన పరిశ్రమల స్థాపనావశ్యకతనుబట్టి, ఎగుమతి అవకాశాలనుబట్టి ఈ శాఖ ప్రాధాన్యతా క్రమాన్ని నిర్ణయిస్తుంది.

1973_74 సంవత్సరానికి కార్యక్రమం, సాధించిన విజయాలు :

1973_74 సంవత్సరానికి ఈ శాఖ యొక్క ప్రణాళికా బడ్జెటు 11.19 లక్షల రూపాయలు. ఈ కేటాయింపు నుండి సంవత్సరంలో ఈ క్రింది పథకాలు రూపొందించబడ్డాయి :

పథకాలు		రూ. లక్షలలో
1. ఖనిజాల సర్వేలు తీవ్రతరం చేయటం	...	2.44
2. సమన్వయీకరణ పరిశోధన కృషి	...	0.56
3. రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక ప్రాజెక్టు	...	1.88
4. 5 లక్షల ఉద్యోగాల కార్యక్రమం	....	6.19

దీనికి తోడు ఖమ్మం జిల్లా మైలారంలో రాగి నిధుల అన్వేషణ పనికోసం ప్రభుత్వం 150 లక్షల రూపాయలను మంజూరుచేసింది. 5 లక్షల ఉద్యోగాల కార్యక్రమం క్రింద ఈశాఖ ఏడుగురు స్టయిపెండియరీ అసిస్టెంటు జియాలజిస్టులను నియమించింది. భూగర్భ అన్వేషణ పద్ధతులలో అవసరమైన క్షేత్ర శిక్షణ గరపటం కోసం కేంద్ర ప్రతిపాదిత పథకాల క్రింద నియమితులైన ఈ జియాలజిస్టులకు శిక్షణ పూర్తి అయిన పిదప నిర్దిష్ట ఖనిజ పరిశోధన పని అప్పగించబడింది.

1973-74 లో శాఖ చేపట్టిన ఖనిజ పరిశోధనల ప్రగతి ఈ దిగువ సూచించ బడినది:

విశాఖపట్టణం జిల్లా రక్తకొండలో బాక్సైటు :— 1973-74 లో విశాఖ పట్నం జిల్లా రక్తకొండలో బాక్సైటు నిధులకోసం గనులు, భూగర్భశాఖ. వివరమైన పరిశోధనలు కొనసాగించింది. రక్తకొండ పై భాగాన మొత్తం 29 రంధ్రాలకుగాను శాఖ 1974 ఫిబ్రవరి నాటికి 25 రంధ్రాలను పూర్తిచేసింది. బాక్సైటు కోసం అన్వేషణాత్మక డ్రిల్లింగు పని జరుగుతున్నది.

జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారు విశాఖపట్నం జిల్లా గాలికొండలో బాక్సైటు కోసం 0 61 చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో పరిశోధనలు ప్రారంభించారు. 2,078.25 మీటర్ల మేర మొత్తం 85 రంధ్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. 919.87 ఘనపు మీటర్ల పరిమాణం గల 22 కందకాలు త్రవ్వబడ్డాయి. 3,580 మచ్చలు సేకరించబడ్డాయి.

గాలికొండ ప్రాంతంలో 11.08 మిలియనులటన్నులు, రక్తకొండప్రాంతంలో 4 మిలియనుల టన్నులు, రక్తకొండ వద్ద అన్వేషించనున్ని ప్రాంతంలో మరో 4 మిలియను టన్నుల బాక్సైటు నిధులు లభ్యంకాగలవని అంచనా వేయబడింది. గౌరవ సభ్యులకు ఇది ముదావహమైన విషయం కాగలదు.

2. ఫ్లక్సు గ్రేడు సున్నపురాయి-దాచేపల్లి (గుంటూరు) :—దాచేపల్లి రిజర్వు అటవీ ప్రాంతాలలో ఫ్లక్సు గ్రేడు సున్నపురాయి కోసం ప్రారంభించిన త్రవ్వకం పూర్తయింది. మొత్తం 640 మీటర్ల మేర 14 రంధ్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. 7 మీటర్ల దూరమున ఖనిజము ఉన్నట్లు కనుగొనబడింది. మొత్తం 1.5 మిలియను టన్నుల నిదులు ఉన్నట్లు అంచనా వేయబడింది.

తాండూరు, బెల్లంపల్లి రిజర్వు అడవులలో సున్నపురాయి కోసం ప్రాథమిక పరిశోధన, విశాఖపట్నం జిల్లాలో గ్రాఫైటు కోసం భూభౌతిక పరిశోధన, కర్నూలు జిల్లాలో స్ఫటికపు రాయి గాజు పరిశ్రమలోను, రిఫ్రాక్టరీలలోను ఎంతవరకు తోడ్పడ గలదో తెలుసుకొనడానికి పరిశోధనలు చేపట్టబడినవి.

ఇతర సంస్థలు నిర్వహించిన పరిశోధనలు :

అనంతపురం జిల్లా ధర్మవరం తాలూకాలో రాంగిరి బంగారు నిదులు ఉన్నాయి భారత్ గోల్డు మైన్సు లిమిటెడు అన్వేషణ పనిని తిరిగి ప్రారంభించింది. ఈ

విషయంలో ప్రాకంచ చర్యలను పూర్తి చేసింది. మొదట దోస్తు బూరుగులో చిన్న వాటి గాని పెట్టాలని నిర్ణయించబడింది. రూ 1.80 లక్షల ఖర్చుతో కుంటిమడ్డి గ్రామం నుండి చిన్నవాగు వరకు కె. వి. పవరు లైను వేయడం, రూ. 5 లక్షల ఖర్చుతో తళ్ళి మడుగు నుండి చిన్నవాగు మీదుగా, ముస్టికోవిలనుండి రాంగిరి బంగారు గనుల పెరకు రోడ్డు వేయడం, ఈ రెండు పనులు 1973-74 లో మంజూరు చేయబడ్డాయి.

గనులు, భూగర్భశాఖ 1974-75 లో ఈ క్రింది ఏథకాలను నిర్వహించ సంకల్పించింది:

(1) ప్రాంతీయ అన్వేషణ, సర్వే:

ఈ పథకం క్రింద ఎలక్ట్రానిక్సు అవసరాలకు, ఉక్కు కర్మాగార అవసరాలకు గాను స్టియటైటు హైడ్రోక్లే వనరులను అంచనా వేయాలని ప్రతిపాదించింది.

(2) ఆస్బెస్టాసుకై అన్వేషణాత్మక త్రవ్వకం :

ఈ పథకం క్రింద ఏర్నూలు జిల్లా మల్కాపురం ప్రాంతంలో ఆస్బెస్టాసుకై అన్వేషణాత్మక త్రవ్వకి పరిశోధనలు చేపట్టాలని శాఖ సంకల్పించింది. 1972-73లో రాయలసీమ ప్రాంతానికి ప్రత్యేకాభివృద్ధి కార్యక్రమం క్రింద 6 కిలోమీటర్ల పొడవున ఆస్బెస్టాసు-డోలమైటు మండలాన్ని సవివరంగా మ్యాపింగు చేయటము జరిగింది. దీనితో పాటే ఈ ఖనిజపు ఉనికి నిరూపణ కోసం ప్రాథమిక గోతులు కందకాలు త్రవ్వకం కూడా పూర్తి చేయబడింది. ఆస్బెస్టాసు నిదుల అన్వేషణ మదింపుకు సంబంధించి సముచితమైన విధానాలను అనుసరించే నిమిత్తం ఐక్యరాజ్య సతిమి అభివృద్ధి కార్యక్రమ సహాయ పథకం క్రింద ఒక నిపుణుని సేవలను సంపాదించేందుకు భారత ప్రభుత్వానికి వ్రాయటం జరిగింది. ఈ విషయంలో వారి సమాధానం రావలసి ఉంది.

1974-75 లో శాఖ ఈక్రింది కార్యక్రమాలను నిర్వహించాలని సంకల్పించింది.

1. బాక్సైటు కోసం సవివరమైన అన్వేషణలు
డ్రిల్లింగు అన్వేషణాత్మక త్రవ్వకాలను కొనసాగింపు)

2. కడప, అనంతపురం, కర్నూలు, కరీంనగరు జిల్లాలలో డోలమైటు కోసం క్రమబద్ధమైన అన్వేషణ.

3. ఖమ్మం జిల్లా కారేపల్లి వద్ద డోలమైటు కోసం సవివరమైన అన్వేషణలు (ఇదివరకే జరిపిన పనిని పూర్తి చేయడానికి గాను అన్వేషణాత్మక డ్రిల్లింగు)

4. జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియావారు ఇదివరకే చేపట్టిన డ్రిల్లింగు పనికి తోడుగా కడప జిల్లా మంగంపేటలో డ్రిల్లింగు జరపడం ద్వారా బ్యాక్సైటు కోసం అన్వేషణ.

5. హైదరాబాదు జిల్లాలో పుల్లర్సు మట్టికోసం అన్వేషణ (కొడంగల్, తాండూరు తాలూకాలలో నిధుల మదింపు నిమిత్తం).

6. కృష్ణా జిల్లా తిరువూరు ప్రాంతంలో వెనొడిఫెర్రసు మాగ్నసైట్ల పరిశోధనలు.

7. తూర్పు గోదావరి జిల్లాలో ఎనుకొండ సమీపాన క్రోమైటు లభ్యతను గురించి విచారణలు.

8. పశ్చిమ గోదావరి జిల్లాలో ఆస్బెస్టాసు.

ఖనిజ ఆదాయము:

1974-75 సంవత్సరానికి సుమారు రూ. 65,00,000 ఖనిజాదాయం లభించగలదని భావించబడుచున్నది.

ఆంధ్ర ప్రదేశ్ గనుల వ్యవహారాల సంస్థ:

1961 లో రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడిన ఈ సంస్థ యొక్క ప్రధాన లక్ష్యాలు—రాష్ట్రంలో ఖనిజ నిధులను గురించి అన్వేషణ జరపడం, వాటిని వినియోగించటం, ఖనిజ వినియోగ, ప్రొసెసింగు ప్లాంట్లను నెలకొల్పడం, ఖనిజ ప్రధానమైన పరిశ్రమలను నెలకొల్పడంలో ప్రైవేటు రంగంతో సహకరించడం, శాస్త్రీయ ప్రాతిపదికపై క్రమబద్ధంగా ఖనిజ వినియోగాన్ని ప్రోత్సహించడం. ఈ సంస్థ 1973-74 లో ఈ క్రింది గనులను నిర్వహించింది:

1.	ఆస్బెస్టాసు	....	రామనూతలపల్లి
2.	ఆస్బెస్టాసు	....	బ్రాహ్మణపల్లి
3.	ఆస్బెస్టాసు	....	వెలిదండ్ల
4.	బాల్‌క్లే	....	ద్వారకా తిరుమల, పశ్చిమ గోదావరి జిల్లా.
5.	ఫైర్‌క్లే	....	పుణ్యక్షేత్రం, తూర్పు గోదావరి జిల్లా.
6.	[illegible]	....	బొమ్మూరు, తూర్పు గోదావరి జిల్లా.
7.	స్పటికపురాయి	....	ఎల్‌కట్టా షాద్‌నగరు, మహబూబ్‌నగర్ జిల్లా.
8.	ముడి ఇసుము	....	సిద్ధాపురం, అనంతపురం జిల్లా.
9.	సున్నపురాయి	....	రామతీర్థం, కర్నూలు జిల్లా.

ఇంత వరకు ఈ సంస్థ కార్యకలాపాలలో ఎగుమతి ప్రధానమైన ఖనిజాలు, దిగుమతి ప్రత్యామ్నాయ విలువగల వినియోగానికి ప్రాధాన్యము ఇవ్వబడుతూ వచ్చింది. ఆస్బెస్టాసు, బాల్‌క్లే ఉత్పత్తి మూలంగా మన దేశానికి విదేశీ మారక ద్రవ్యం గణనీయంగా లభించింది. ఈ సంస్థ మహబూబునగరు జిల్లా ఎల్‌కత్తలోని తన గనుల నుండి వివిధ గ్రేడులకు చెందిన సిలికా ఇసుకను, స్పటికాన్ని దేశంలోగల గాజు తయారీ పరిశ్రమలకు సరఫరా చేస్తున్నది.

క్రొత్త గనులు :

ఈ సంస్థ ఖమ్మం జిల్లాలో రాగి విధుల వినియోగావకాశాలను గురించి నివేదికను తయారుచేసే బాధ్యతను ఇండియను బ్యూరో ఆఫ్ మైన్సుకు అప్పగించింది. కడప

జిల్లాలోని మంగంపేట ప్రాంతం పబ్లికు రంగంలోని సంస్థ వినియోగానికి ప్రత్యేకించ బడింది. ఈ ప్రాంతంనుండి బేరియం రసాయనాలు, రంగుల తయారీలో వాడకం నిమిత్తం బ్యారైట్సును వినియోగించే ప్రతిపాదన గూడా ఉన్నది. ఈ సంస్థ కృష్ణా జిల్లా జగ్గయ్యపేట సమీపంలో లభ్యమయ్యే నిధులనుండి ప్లక్సు గ్రేడు సున్నపురాయిని డోలమైటును, విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి సరఫరా చేయాలని కూడా, ఉద్దేశిస్తున్నది. విశాఖపట్నం జిల్లా రక్తకొండ, గాలికొండ ప్రాంతాలలో బాక్సైట్ గనుల త్రవ్వకం జరపాలని కూడా సంస్థ భావిస్తున్నది.

ఉమ్మడి కార్యకలాపాలు :

ఖమ్మం జిల్లా కవాడిగుండ్ల వద్దగల గ్రాఫైటు నిధుల ఆధారంగా గ్రాఫైటు మైనింగు, రిఫైనింగు నిమిత్తం ఈ సంస్థ ఒక ఉమ్మడి పథకాన్ని కుదుర్చుకొన్నది. విశాఖపట్నం జిల్లా కాశీపట్నం సమీపంలో లభ్యంకాగల నిధుల ప్రాతిపదికపై రాక్ ఫాస్పేటు త్రవ్వకం నిమిత్తం సంస్థ ఒక ఒప్పందాన్ని కుదుర్చుకొన్నది. ఉమ్మడి పథకాల ద్వారా శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో ముడి మాంగనీసును కడప జిల్లాలో బ్యారైట్సును వినియోగించుకొనే అవకాశాలను గురించి కూడా సంస్థ పరిశీలిస్తున్నది.

నిధులు :

అయిదవ పంచవర్ష ప్రణాళికలో ఆంధ్ర ప్రదేశ్ గనుల వ్యవహారాల సంస్థకు చేసిన కేటాయింపు రూ. 200 లక్షలు. 1974-75 సంవత్సరానికి ఈ సంస్థ విస్తరణ కార్యక్రమాలను చేపట్టేందుకు రూ. 61 లక్షలు వెచ్చించాలని అనుకున్నది, కాని నిధుల కొరతవల్ల 1974-75 సంవత్సరానికి 20 లక్షలు మాత్రమే సంస్థకే కేటాయించబడింది. రాష్ట్రంలో విలువైన ఖనిజాలను వెలికితీసి దేశానికి విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించాలంటే సంస్థకు ఇంకా ఎక్కువ నిధులు కావలసి ఉంటుంది. రాష్ట్రంలో ఖనిజాలు లభించే ప్రాంతాలను సక్రమంగా పరిశీలించి వాటి అన్వేషణ గురించి సలహాలివ్వటానికిగాను సంస్థ ఒక అన్వేషణ విభాగాన్ని కూడా ఏర్పాటు చేసింది.

సింగరేణి కాలరీసు కంపెనీ లిమిటెడు :

1971 ఆఖరు వరకు సింగరేణి బొగ్గు గనుల కంపెనీ అధిక నష్టాలకు గురి అవుతూ వచ్చింది. అయితే ఆ తరువాత సంవత్సరం నుండి ఉత్పత్తి రవాణా ఆర్థిక ఫలితాల విషయంలో క్రమాభివృద్ధిని సాధిస్తూవచ్చింది. 1969లో 37 లక్షల టన్నులుగా ఉన్న ఉత్పత్తి 1973-74లో 53.11 లక్షల టన్నులకు పెరిగింది. అయినప్పటికి నిల్వలు పేరుకుపోయే సమస్య సమర్థవంతంగా పరిష్కరించబడింది. 1978-79 నాటికి తన వార్షిక ఉత్పత్తిని 12 మిలియను టన్నులకు పెంచడానికి. వీలుగా కంపెనీ అయిదవ ప్రణాళికలో ఒక విస్తరణ కార్యక్రమాన్ని తలపెట్టింది. దీనికి సుమారు 60 కోట్ల రూపాయల పెట్టుబడి అవసరమవుతుంది. ఈ కార్యక్రమాన్ని అమలుపరచడానికి కేంద్ర ప్రభుత్వం, ఇచ్చే ఆర్థిక సహాయం గురించి కంపెనీ రాష్ట్రప్రభుత్వం, బొగ్గుగనుల సంస్థల మధ్య

ఇటీవలె ఒక ఒప్పందము జరిగింది. సుమారు 7 కోట్ల రూపాయల పెట్టుబడితో ఒక లోహెంపరేచరు కార్బొనైజేషను ప్లాంటును నెలకొల్పేందుకు అనుమతి పత్రము కూడా కంపెనీకి లభించింది. ఒక ప్రత్యేక ఉపకంపెనీ ద్వారా ఈ పథకాన్ని అమలు జరిపేందుకు ఇంజనీరింగు ప్రొడక్ట్సు (ఇండియా) లిమిటెడుతో కంపెనీ ఒక ఒప్పందాన్ని కుదుర్చుకొన్నది.

తుంగభద్ర స్టీలు ప్రొడక్ట్సు లిమిటెడు :

తుంగభద్ర స్టీలు ప్రొడక్ట్సు లిమిటెడు ఒక రిజిష్టర్డు కంపెనీ. భారత ప్రభుత్వమూ కర్నాటక, ఆంధ్రప్రదేశ ప్రభుత్వాలచే ఇది ప్రతిపాదించబడింది. మొదట ఈ కంపెనీ యొక్క చెల్లించిన మూలధనము రూ. 101 లక్షలు. ఈ 101 లక్షల మొత్తములో భారత ప్రభుత్వం 51 లక్షలు పెట్టుబడి పెట్టింది. మిగతా 50 లక్షల మొత్తాన్ని కర్నాటక, ఆంధ్ర ప్రదేశ ప్రభుత్వాలు చెరి 25 లక్షల రూపాయల చొప్పున పెట్టుబడి పెట్టాయి. 1971 ఆగస్టులో ఈ కంపెనీ విస్తరణకు గాను మరొక రూ. 90 లక్షల మొత్తం కావలసి వచ్చి ది ఈ రూ. 90 లక్షల వ్యయంలో సగభాగము అదనపు షేట్టుబడి ద్వారా భరించబడుతుంది అంటే 45 లక్షల మొత్తాన్ని ఈక్విటీ వాటా మూలధనం రూపంలో భారత ప్రభుత్వము ఆ యా రాష్ట్రప్రభుత్వాలు 2:1 నిష్పత్తిలో సమకూరుస్తాయి. మిగిలిన 45 లక్షల రూపాయల మొత్తం ఋణాల రూపంలో అందజేయబడుతుంది ఈ ప్రాతిపదికపై రూ. 45 లక్షల అదనపు పెట్టుబడి ఈ క్రింద తెలిపిన విధంగా భరించబడుతుంది :

		రూ. లక్షలలో
1.	భారత ప్రభుత్వం ...	22.50
2.	కర్నాటక ప్రభుత్వం ...	11.25
3	ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ..	11 25
	మొత్తము ..	45.00

మన రాష్ట్ర ప్రభుత్వము తొలుత చెల్లించిన 25 లక్షల మూలధనానికి తోడు ఈక్విటీ వాటా మూలధనం రూపంలో అదనపు పెట్టుబడి నిమిత్తం రూ. 11 25 లక్షల మొత్తాన్ని మంజూరు చేసింది. ఈ మొత్తం రెండేండ్లలో లభ్యం చేయబడుతుంది. దీనిక్రింద 1973-74 బడ్జెటులో రూ. 5 లక్షల మొత్తము కేటాయించబడి కంపెనీకి విడుదల చేయబడింది. మిగిలిన రూ. 6.25 లక్షల మొత్తాన్ని ప్రస్తుత సంవత్సరపు బడ్జెటులో సమకూర్చవలసి ఉన్నది.